

ఆంధ్రసచిత్రవారపత్రిక
(ప్రారంభం)
16-8-74


SV
శ్రీవాణీ ఆర్ట్ కంబైన్స్
గౌరి
కథ-నిర్మాత
ఎన్.వి.సుబ్బరాజు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
పి.చంద్రశేఖరరెడ్డి B A
మాటలు
త్రిపురనేని మహారథి
సంగీతం
సత్యం
కెమెరా
వి.వి.ఆర్.చౌదరి
కళ
చలం
ఎడిటింగ్ నాయని మహేశ్వరరావు.
అన్నపూర్ణా ఫిలింస్
సిడెడ్-మైసూర్
నటేశ్ ఫిలిమ్ ఎక్స్చేంజ్
ANNAPURNA
RamaRao Arts



వాణిశ్రీ నటన అద్భుతంగా
వుందని అన్ని పత్రికలు
మొదటిసారిగా ఏకగ్రీవంగా
ప్రశంసించిన చిత్రం!
కృష్ణంరాజు
సమర్పించు
గోపీకృష్ణా మూవీస్
కృష్ణవేణి
ఈస్ట్మన్ కలర్
దర్శకత్వం వి. మధుసూదనరావు
నిర్మాత చలసాని గోపి
లక్ష్మీ ఫిలిమ్స్ రిలీజ్



ఆంధ్రసచిత్ర వారపత్రిక


వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 16–8–'74
శ్రీ ఆనందనామ సం. శ్రావణమాస బ త్రయోదశి
సంపుటము : 67 సంచిక 51

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3.

సంవత్సర చందా – రు. 31–20 పై.
ఆరుమాసాల చందా – రు. 15–60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు

విషయానుక్రమణిక

పాఠకులకు, రచయితలకు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు —సం.


ప్రొద్దున్న ఉండే
తాజాతనపు
అనుభవము
రోజంతా
ఉంటుంది
చన్నీళ్ల స్నానమిచ్చే తాజాదనము గంటల కొలదీ-పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ ఆ అనుభవమును రోజంతా యిస్తుంది. దానిని మీ ఒళ్లంతా జల్లుకోండి. మీరు తాజాగా, శుభ్రముగా మరియు చల్లగా ఉంటారు. దాని తేలికైన సువాసన మిమ్మల్ని పట్టి ఉంచే, అది చెమ్మను పీల్చి మిమ్మల్ని పొడిగా, సౌఖ్యముగా ఉంచుతుంది, ముఖ్యంగా మండు ఎండా కాలములో. చెమట వాసన, చర్మము జిగపట్టుట ఉండదు. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ ఎంత మెత్తగా ఉంటుందంటే దానిని మీ ముఖము మీద కూడ రాసుకోవచ్చును.
పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్
టాల్క్
Pond's
Dreamflower talc
TRADE MARKS ... MADE IN INDIA
Dreamflower talc

అ.భా.తో. మహాసభ

డా॥ సి. నారాయణరెడ్డి

దండకారణ్యంలో దయ్యాల మర్రికింద
అమావాస్యనాడు అర్ధరాత్రి వేళ
అఖిల భారత తోడేళ్ల మహాసభ.

అధ్యక్షుని గోల—
"ప్రియ సోదరులారా చూస్తున్నారా
తోడేటి జాతికి పట్టిన దుస్థితి.
జనం పెరిగి పోతున్నారు
మనం తరిగి పోతున్నాము.
ఊరూరికి నూరుగురం ఉండేవాళ్లం నాడు
ఒక్కరో ఇద్దరమో బిక్కుమంటున్నాం
నేడు

కోటి నుంచి లక్షకు
లక్ష నుంచి వెయ్యికి
వెయ్యి నుంచి నూటికి
ఇలా ఇలా నానాటికి
దిగజారింది మన సంఖ్య
దిక్కేదీ మనకింక.

తలవంచుకు పోయే గొర్రెలు
కలేజా పెంచుకుని మేస్తున్నాయి.
గుర్రుమంటే బెదిరే మనుషులు
కర్రలు లేకుండా నడుస్తున్నారు.
ఎంతటి దుస్థితి వచ్చింది
మన జాతి సగం చచ్చింది."

* * *

సభ నిండా విషాద సంగీతం
స్తంభించి పోయింది దండకారణ్యం.
చొచ్చోలు చొంగలు
ఉసూరులు నిట్టూర్పులు
అమ్మోలు అయ్యోలు
అంతటా మూగ రొదలు.

* * *

ఆవరించుకున్న నిశ్శబ్దతకు
అమాంతంగా విఘాతం.
వృక శేఖరుల మహా సభలో
ఒక మనిషి ప్రవేశం.

హుంకరింతలు ఫీంకరింతలు
గద్దింపులు గాండ్రింపులు
"గూఢచారి గూఢచారి
నరపురుగు నరపురుగు
కొరకండి నమలండి."
"ఆగండి సోదరులారా ఆగండి!
నరుణ్ని కాదు నేను వృకవరుణ్ని
గూఢచారిని కాదు మీ సహచారిని.
ఇదుగో తీసేస్తున్నాను వేషం
చూడండి నా అసలు రూపం."

* * *

సభనిండా హర్ష ధ్వానాలు
ఆకులు రాలినై పక్షు లెగిరినై
కొమ్మలు విరిగినై చెట్లు ఒరిగినై
గుహా సమూహాలు నోళ్లు విప్పి



శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు పరిపాలనా దక్షులు: పదవిలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా కూడా అందరి మన్ననలు పొందిన ప్రజా నాయకులు. వారు జూలై 27 మధ్యాహ్నం అకాలమృత్యువాతపడటం మిక్కిలి శోచనీయం. వారి ఆప్తు లందరికీ ఆంధ్రసచిత్ర వార పత్రిక సానుభూతి తెలియజేస్తున్నది.

ఫాలాక్షుని డైరీ

వర్షపు నీళ్లలో కరెంటు తీగలు!

బొంబాయికి చెందిన కామతిపుర అనేచోట నీళ్లల్లో కాలేసిన ఓ తొమ్మిదోళ్ల కుర్రాడు కెవ్వన ఓ గావుకేకవేసి క్రిందపడిచనిపోయాడట. మొన్నటి వర్షాలవల్ల తెగిపోయిన కరెంటు తీగలు ఆ నీళ్లల్లో వున్నాయట. వర్షాలవల్ల బొంబాయిలో 53 మంది చనిపోయినట్లు అధికార పూర్వకంగా తేలిందట. అనధికారంగా దీనికో అయిదురెట్లు వుండదూ! మే బీ...

కస్టమ్స్ శాఖ ఘనత!

జూన్‌మాసంలో తమిళనాడు ప్రభుత్వపు కస్టమ్స్‌శాఖ 14,96,030 రూపాయల విలువగల విదేశీ వస్తువులను పట్టుకుందట. వీటిలో 4148 గ్రాముల బంగారం, 1,64,163 విలువచేసే నల్లమందు, 78,398 విలువచేసే చేతిగడియారాలు కూడా వున్నాయట.

హాస్టల్లో బల్లిపడిన ఆహారం!


మద్రాసుకు చెందిన కొట్టుపురం కార్పొరేషన్ స్కూలు హాస్టలులో మొన్న 8 వ తేదీన పిల్లలకని వండిన అన్నంలో చచ్చిన బల్లి పడుందట. బల్లి శవాన్నిచూడగానే కొంతమంది పిల్లలు వాంతులు చేసుకున్నారట. మిగతావారిని అన్నంతినవద్దని అక్కడి అధికారులు హెచ్చరించి, ఆ అన్నం తిన్న నలభై అయిదుమంది పిల్లలను మద్రాసు రాయపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారట. అంతా విషమ స్థితిని దాటినట్టు ఆసుపత్రి అన్నాదట.

హింస హింసిస్తుంది!

ఓ నెల్రకితం కొల్హాపూరుకు చెందిన "సోనాజి" అనే గ్రామంలో ఒకాయనకు కోపంవచ్చి ఓ హరిజన యువకుణ్ని, యువతిని చితకతన్నాడట. అక్కడి హరిజనులంతా పోగై అతన్నిపట్టి పోలీసులకు వప్పగించారట. దాంతో హిందువుల కందరికి ఒళ్ళు మండి, వారంతా ఒకటై ఆరాత్రి హరిజనుల పాకల మీద పడి ధ్వంసం చేశారట. అంతేగాక, హరిజనులకు పనులు, కూలిపనులు ఇవ్వరాదని, వారికి ఆ పూళ్లో పచ్చి మంచినీరు కూడా దొరక్కుండా చేసి, వారి కార్లుల‌మీద కూడా వారికి రేషను పుట్టకుండా కట్టుకట్టారట. ఇది జరిగి వారం అయిందట ఈ వారంరోజులుగా హరిజనులు అక్కడ ఏకాకులై పోయారట.

బూతుల కన్నా ముద్దే చౌక!

కొల్హాపూరులో పట్టపగలు నట్టనడి వీధుల్లో పదవ తేదీన మిస్టర్ డి. పాటిల్ అనే యువకుడు, సుమన్ అనిలమ్మాయి ఒకరినొకరుగట్టిగా కవుగలించు





మంత్రులు -



కహ కహ నవ్విన్నై.
అధ్యక్ష వృకుని ఆలింగనంలో
ఆగంతుకుని పక్క యెముకలు
హాయిగా విరిగిన్నై.
ఆగంతకుడు వగరుస్తూ అన్నాడిలా
నోళ్లే చెవులుగా సభాసదులు వింటుండగా—
“మనసంఖ్య తగ్గిపోతున్నదని
మన జాతే మాసిపోతుందని
కంగారుపడకండి సోదరులారా
అంగలార్చకండి వృకేశ్వరులారా!
మనసంఖ్య తామర తుంపర.
మన జాతిది దిన దినాభివృద్ధి.
అంతటా మన వాళ్లున్నారు
అపూర్వ కీర్తి పిండేస్తున్నారు.
నగరపాలక సంఘాల్లో
నానా గ్రామ సమితుల్లో
వైద్య సదనాల్లో విద్యా నిలయాల్లో
గుళ్లలో ధర్మ లోగిళ్లలో
చట్టాల కర్మాగారాల్లో
సమస్త కార్యాలయాల్లో
పెద్ద పెద్ద గద్దెలమీద
పీట వేసుకు కూచున్నారు
ప్రభుత్వాలు ఒరిగిపోతున్నా
భద్రంగా కొలువున్నారు.
ఉన్నారే కాదు ఉంటారు
కొన్నాళ్లు కాదు పది కాలాలు.
అయితే చిన్న సవరణ
మనలా ఉండరు మనవాళ్లు.
మాట వేరు మన్నన వేరు
నడత వేరు నాణ్యం వేరు
దుస్తులు వేరు ముస్తాబు వేరు.
తెల్ల టోపీ మల్లు ధోతీ
సిల్కు లాల్చీ టెర్లిన్ ప్యాంటు.
ఎప్పుడూ ఇంగ్లీషే— అప్పుడప్పుడు హిందీ
మరీ విధిలేకపోతే మాండలిక భాష.
అబ్బో ఏమి ప్రాభవం! ఏమి ప్రాపకం!
సగర్వంగా చెబుతున్నాను వినండి
సకల భారత జనాభాలో
సగానికి పైగా మనవాళ్లదే.”

* * *

సభలో కోలాహలం
సంరంభ తాండవం.
కరతాళ... ... ... కాదు కాదు
పదతాళ ధ్వనులు.
“వృక జాతి వర్ధిల్లాలి — వర్ధిల్లాలి.
తోడేళ్ల యూనియన్ జిందాబాద్
జిందాబాద్”
ఈ సారి చెవుల్లే కాదు
పర్వతాలే అదిరిపోయిన్నై.
శిఖరాలు నడిమికి తెగిపోయి
దూది పింజల్లా పైకి తేలిపోయి
ఆకాశం మరుభూమిలో
ఆవురంటూ సాగిపోయిన్నై.

కుని, తనవితీరా ముద్దులు పెట్టుకున్నారట. ఇది పబ్లికు రోడ్డుమీద బాగుండనందువల్ల కానిస్టేబులు వీరిని అరెస్టుచేస్తే, మేజిస్ట్రేటు ఇద్దరికి చెరో పదిహేను రూపాయలూ జరిమానా విధించాడట. నడి రోడ్డుమీద పోతున్న ఓ కాలేజి అమ్మాయిని కూడా బడి బూతులు, అసభ్య ప్రలాపనచేసిన నేరానికి ఓ స్కూలు కుర్రాడికి మేజస్ట్రేటుగారు 65 రూపాయల అపరాధం వేశారట— అనగా పబ్లిక్ రోడ్డు ముద్దు పదిహేను రూపాయల ఖర్చు— అశ్లీల ప్రేలాపన 65 రూపాయల ఖర్చునా—!

పిల్లల దొంగలు

భద్రాచలానికి చెందిన మీర్తల రామారెడ్డి అనే అతను, హైదరాబాదుకు చెందిన రాములు అనే అతను కలసి కోయంబత్తూరులో పిల్లలను ఎత్తుకు పోతూ పట్టుబడిపోయారట. పసిపిల్లలకు సినిమా ఆశచూపి ఏరుపట్టుకుపోతున్నారట. వీరేగాక ఉత్తర ప్రదేశ్‌కు చెందిన గులాబ్‌సింగు ఠాకుర్ అనే అతను కూడా యీ నేరంలోనే పట్టుపడ్డాడట. వీరు ఫ్లూటుకానీ, ఫిడేలుకానీ వాయించి పిల్లలను ఆకర్షించి, ఆనక వారిని మభ్యపెట్టి ఎత్తుకుపోతున్నారట.

కల్తీ పంచదార!

పంచదారలో ఇసుపరజను, చెరువుల్లోని ఇసుక కలుపుతున్నారని, యీ పంచదార బస్తాలమీద ఐ. యస్సైస్. మార్కులు కూడా వుంటున్నాయని అధికారులు కనుగొన్నారట. మద్రాసుకు చెందిన పాడిలో బ్రిటానియా బిస్కట్ ఫ్యాక్టరీవారు తాము వుపయోగించే పంచదారలోంచి అయస్కాంతాలు ద్వారా ఇనుప రజనును తీసి వేస్తున్నామని చెప్పారట. ఈ విషయాలు కన్స్యూమర్ కవున్సిల్ ఆవ్ ఇండియా తెలియజేసింది.

గ్లూకోజువల్ల చావులు!

గయ జిల్లాకు చెందిన “నవదాహి” అనే వూళ్లో గ్లూకోజువల్ల అరుగురు పిల్లలు చనిపోయారట. బజార్లో అమ్ముతున్న గ్లూకోజులో దొంగరకం గ్లూకోజు వుందని, దానివల్లె యీ చావులు సంభవించాయని ఓ ఆసుపత్రి సివిల్ సర్జన్ అన్నారట. నగరంలో వున్న షాపులన్నిటి మీదాపడి గ్లూకోజును స్వాధీనం చేసుకుందట పోలీసు.





మగతనం పెంచే జ్యూస్!

బోయిస్ బాలండీ అని వో జాతి చెట్టునుంచి తీసిన ఒకరకం రసంవంటిది పురుషులను సెక్సు విషయంలో చాలా శక్తివంతమైన వారినిగా తయారు చేస్తుందని వెస్టిండీస్ విశ్వవిద్యాలయంలో తిరువేంద్రం రిసర్చి టీము కనుగొన్నదట. కానీ ఆ జ్యూస్ (రసం) చాలా శక్తివంతమైనదనీ, డాక్టర్ సలహా లేకుండా కనుక వో పిసరంతైనా ఎక్కువ తీసుకుంటే మొదలుకే మోసం వస్తుందనీ కూడా వారన్నారట. కొండనాలికకోసం మందేస్తే వున్న నాలుక వూడి పోయినట్టున్నమాట!

మాటలు

శంకర్+సాగర్





పెద్దకథ ప్రారంభం!

అనుకున్న ప్రకారం చిదంబరం చెట్టియారు సాయంత్రం ఐదు గంటలకల్లా తయారు గా డ్రాయింగు రూమ్‌లో కూర్చున్నారు. కొద్ది సేపట్లోనే సాంబశివన్ వచ్చారు. "వచ్చేసారా, మనం యింక బయలు దేరుదామా?'' అన్నారు చెట్టియారు.

"పదండి అన్నారు సాంబశివన్. ఇద్దరూ, చెట్టియారు కార్లో బయలుదేరారు. కారు వెళ్తుండగా సాంబశివన్ దారి చెప్తున్నారు.



ఒక అరగంటలో కారు సాంబశివన్ యింటి ముందు ఆగింది.

ఇద్దరూ కారుదిగి లోపలికి వెళ్ళి విశాల మైన హాలులో కుర్చీల్లో చేరబడ్డారు. సాంబ శివన్ కూతురు మరకతం, "ఉంపుడు భార్య" గోమతీ వచ్చి వారికెదురుగా తివాసీ మీద కూర్చున్నారు. కొంత పిచ్చాపాటీ అయినాకా గోమతి పాడగా మరకతం నాట్యంచేసి అభినయించింది.

పిల్లనీ, నాట్యాన్నీ చూసి చెట్టియారు అభినందించారు. "ఇల్లాంటి అపురూప సౌందర్యం కోసమే, అప్పా! నేను వెతుకు తున్నది' అన్నారు. "మంచి రోజు చూసి మనింట్లో దిగబెట్టండి'' అని చెప్పి చెట్టి యారు వెళ్లడానికి లేచారు. కూతురిచేత గోమతి చెట్టియారుకి పాదాభివందనం చేయించింది.

"రేపులేదు ఎల్లుండి తదియాలక్ష్మీవారం అమ్మాయిచేత గృహప్రవేశం చేయిస్తా''నని చెట్టియారు వద్ద సెలవు తీసుకున్నారు సాంబశివన్.

* * *

మరకతం చెట్టియారు యింటికి వచ్చేసరికి పదిహేనో యేడు. మరకతం తండ్రి సాంబ శివన్ బ్రాహ్మణుడు. తల్లి దేవదాసి. గొప్ప పండితురాలు. నాట్యము, సంగీతము బాగా అభ్యసించిందామె. చిదంబరంచెట్టి మరకతా నికి అడయారు బీచి వొద్దున చక్కటి మేడ కట్టించి అందులో సమస్త సౌకర్యాలు అమ ర్చారు. నెలలో కొన్ని రోజులు అడయారులో వుంటే మిగతా అన్ని రోజులు భార్యాబిడ్డలతో గడిపే వారు. రోజూ వచ్చి మరకతాన్ని చూసి వెళ్లేవారు. సాయంకాలాలు మంచి ప్రోగ్రాం వుంటే పాటకచ్చేరీకో సినిమాకో తీసుకువెళ్లే వారు.

మరకతం చక్కనిది. శ్రావ్యమైన కంఠం కలది. గాత్రానికీ నాట్యానికి యిద్దరు గురువుల్ని యేర్పాటు చేశారు. తల్లి నేర్పిన విద్యకి వీరిరువురు మెరుగులు దిద్దుతున్నారు. నెలనెలా అమ్మాయిచేత ప్రదర్శన లిప్పించు కొని, అభివృద్ధి పరికించి సంతోషపడేవారు చెట్టియారు. ప్రదర్శనలకి చెట్టియారు భార్యా, మరకతం తల్లీ తండ్రి, మరి నలుగు రైదుగురు ముఖ్య స్నేహితులు వస్తూండే వారు. చెట్టియారు స్నేహితుల్లో హైకోర్టు జడ్జీ కల్యాణ సుందరం, నీలకంఠం, ముత్తు స్వామి, షణ్ముగం, త్యాగరాజన్ లాంటి ప్రముఖులు ముఖ్యులు. కల్యాణసుందరంగార్కి సంగీతంలో ఎంత రసికత వుందో తెలియదు గాని, అడయారులో వీరింటి పొరుగునే వుంటు న్నారు. అందువల్ల స్నేహం యేర్పడింది. మరకతం పాడుతుంటే మెచ్చుకోలుగా తల వూపేవారు. నీలకంఠం, ముత్తుస్వామి, షణ్ ముగం పెద్దరత్నాల వ్యాపారస్తులు. త్యాగ రాజన్, షణ్ముగం వద్ద గుమస్తా. పాటంటే చెవి కోసుకుంటాడు. వీరంతా కళాపోషకులు. మరకతాన్ని ప్రోత్సహించేందుకు, ధైర్యం కల్పించేదుకు అప్పుడప్పుడు వీరిళ్లల్లో గూడా కచ్చేరీలు, నాట్యప్రదర్శనలు యేర్పాటు చేసి పాతిక ముప్పైమంది పెద్దల్ని ఆహ్వా నించేవారు. పట్టుచీరెలు నగలు, బహుమతు లిస్తూండేవారు.

* * *

పదిహేనేళ్ల మరకతం పాతికేళ్లదయింది. నాలుగేళ్లుగా పెద్దసభల్లో ప్రదర్శనలిస్తోంది. మంచి పేరు, కీర్తి తెచ్చుకుంది. డబ్బు కొల్లలుగా వస్తోంది. జనం విరగబడు తున్నారు. ఎంతోమంది టికెట్లు దొరక్క వెళ్లిపోయేవారు. ఇంకెంతో మంది హాలు చుట్టూ ప్రదక్షిణలు చేసేవారు. సంగీతము లోనూ, నాట్యములోనూ సరి సమానమైన ప్రతిభ సంపాదించినా, వయసులో నున్నది. శరీర సౌష్టవము, అంగ అమరికా చక్కగా నాట్యానికి సరిపోయినట్లు అమరుటవల్ల దానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చి ప్రదర్శన లిస్తోంది.

కాని మరకతం యేదో దిగులుగా వుంటోంది. పేరు ప్రఖ్యాతు లున్నాయి. డబ్బుకి కొదువలేదు. అలనా పాలనమూసే చెట్టియారున్నారు. ఇన్నీవుండి జీవితంలో యేదో పెద్ద వెల్తి. సిగ్గుపడుతూ చెట్టి యారుకి చెప్పకుంది. తన తరువాత తన అని చెప్పకునేందుకు తనకెవరూ లేరు. ఒక బిడ్డవుంటే బాగుండునని చెట్టియారు గుండెల్లో మొహం దాచుకుంది.

చెట్టియారు లాలనగా బోధించారు. "నీకు పిల్లలు పుట్టితే నీ కళారాధనకి ఆటంకం యేర్పడుతుంది. నీకు నటరాజుని ఆశీర్వచనము, సరస్వతీ కటాక్షము కల్గాయి. ఆ తల్లిని నిరాదరణ చెయ్యకు. నీలో నేను ఆ తల్లినే జూచి కృతార్థుడ నవుతున్నాను.

నీకు నీ విద్య నేర్పుకోవాలనుంటే నా పిల్లల్లో వొకర్ని తెచ్చుకో. నా పిల్లలు నీవారు కాదూ? లక్ష్మి సరిగ్గా లక్ష్మీదేవిలా కళకళ లాడుతూ వుంటుంది. తంగం చురుకైనది. ఎవరు కావాలో వాళ్లని నీతో యిక్కడ అట్టే పెట్టుకో. పెంచుకో'' అన్నారు.

*　　*　　*

చెట్టియారు మాటలు మరకతానికి వూరట కలిగించలేదు. నిరాశా నిస్పృలతో మరో రెండేళ్ళు కూడా గడిచిపోయాయి. మరకతం ప్రదర్శన లిస్తూనేవుంది. చెట్టియారు తన్మయతతో తబ్బిబ్బౌతూనేవున్నారు. మరకతం కంట తడి పెడితే చూడలేక నచ్చ జెపుతారు. ''మరకతా, అన్ని కళల్లోకి సంగీతము, నాట్యము ఎక్కువైనవని నేను భావిస్తాను. అలాగని యితర కళలను చులకన చేయడంగాదు. నా అదృష్టంకొద్దీ పై రెండు కళలు నీ కబ్బాయి. ఆ చిత్తరువు చూడు! ఆ నది అల్లాపారుతూనే వుంది. అందులో చైతన్యంలేదు. ఆ నదిలో వరద రాదు. ఆ చెట్లు అంతకన్నా పూయవు. కాయవు. ఆ శిల్పమూ అంతే. ఎప్పుడూ యేదో తన విషాద గాధ చెప్తున్నట్లే అనిపిస్తుంది. దానికి శాప విమోచనం కలుగుతుందా? అనిపిస్తుంది. నీ విద్యనీ, నీ నాట్యాన్నీ యే చిత్రకారుడూ యే కోణంలోనూ బిగింపలేడు. నీతో సమానముగా ఆ కుంచె పరుగిడలేదు. నువ్వు నాకు మనసులో ప్రేక్షకుల మనస్సుల్లోనూ మాత్రమే బంధింప బడతావు. రసజ్ఞుల హృదయాల్లో అది బంధమని పించుకోదులే. చిత్రకారుడు వొక అందమైన పరిసరాన్ని, వొక సన్నివేశాన్ని క్షణిక బిందు ప్రాయ చైతన్య శక్తిని ముద్రితం చేయగలడు. ఒక భావానికి రూపకల్పనా చేయగలడు.

కాని సంగీతము నాట్యము? ఇవి సజీవమైనవి. సంపూర్ణ చైతన్య వంతమైనవి. అసమాన భావ సంపదతో కూడు కున్నవి. ఈరోజు ఒక అపురూపమైన స్వర ప్రస్తారన చేసి లేక వొక అపురూపమైన సంగతి వేస్తే రేపు అంతకంటే చక్కని 'గమకరవము' వినిపించగలవు. అల్లాగే నాట్యములో కొత్త భావములు క్రొత్త ప్రేరణలు చూపుతూ మెరుగులు దిద్దుతూనే వుండాలి. ''ఇది ముగిసింది, దీనికి చక్కని చట్రము కట్టించాలి'' అనుకునే చిత్రం కాదిది. దీనికి ముగింపులేదు, నిత్య అన్వేషణే దీన్ని రంజింప చేయుటకు మూలము. ఆ సాధన లోనే నీ వుండాలి. పిల్లలు పిల్లలంటూ సంసార తాపత్రయంలో పడిపోకు మరకతా!'

ఇటువంటి మాటల్లోని సత్యము సుగ్రహించినా వూరట పొందలేక పోతోంది మరకతం. మనసు స్వాధీన పర్చుకోలేక పోతోంది.

*　　*　　*

ఒక రోజున షణ్ముగం యింట్లో మరకతం పాటకచ్చేరీ యేర్పాటు చేసారు. రాత్రి తొమ్మిదిన్నరకి కచ్చేరీ ప్రారంభమైంది. మొదలైన అరగంటకే చెట్టియారుకి ఫోను పిలుపు వచ్చింది. చెట్టియార్ సతీమణికి నొప్పులు వస్తున్నాయి. ఆసుపత్రికి తీసుకు వెళ్లాలి. చెట్టియారు కంగారు పడ్డారు. ప్రక్కనే వున్న కల్యాణసుందరంతో కచ్చేరి అయాక మరకతాన్ని యింట్లో దింపమని పన్నెండు గంటలలోగా పురుడు వచ్చేస్తే తను వస్తానని, లేకపోతే రాలేనని చెప్పి వెళ్లిపోయారు.

ఒంటిగంటకి కచ్చేరీ పూర్తయింది. చెట్టియారు రాలేదు. మరకతాన్ని తన కారులో తీసుకొని కల్యాణసుందరం బయలుదేరారు.

త్రోవలో మాటలు కలుపుతూ ''చెట్టియారు ఎందుకు వెళ్లిపోయారో విన్నావుగదూ? ఆయన భార్య కింకా పురుడు వచ్చి



మాతృవాంఛ

నట్లు లేదు. నీకు ఆయన భార్య గురించి ఈర్ష్యగా వుండదా?" అని అడిగారు.

"మాకు మొదట్నుంచీ యిల్లాగే అలవాటయిపోతుంది. నాకు ఈర్ష్యగా వుండదు. చెట్టియారుకి నామీద చాలా అనురాగంవుంది నా కేంలోటూ రానియ్యరు. నెల నెలా నన్ను గురించే మూడు నాలుగు వేలు ఖర్చు చేస్తూ వుంటారు."

"చెట్టి భార్య కెన్నో కాన్పో?"

"నాల్గవది. ఇంతకుముందు ముగ్గురు కూతుళ్లు."

"పాపం ఈమారేనా కొడుకు పుడతాడో లేదో. నీకు పిల్లలెందుకులేరు మరకతం?"

మరకతం హృదయం గుబ గుబ లాడింది. నోరు జారింది.

"ఆ విషయంలోనే నేను చెట్టియారు ఘర్షణ పడుతూ ఉంటాము."

యే స్త్రీ అయినా, పిల్లలు కావాలనుకోడం సహజమే గదా? ఆయన కిష్టంలేదు. పిల్లలు కళారాధన చేసేవారికి బంధం అంటారు. శరీరము స్థూలమయినా నాట్యానికి బాగుండదు కూడానూ.

"అదంతా నాన్ సెన్సు. నీకు మరో నాలుగేళ్లు పోతే వయసుతో బాటు శరీరము పెరగదని గ్యారంటీ యేమిటి? నీకు చక్కని గాత్రం ఉంది. పాటకే ప్రాధాన్యమిచ్చి కచ్చేరీలు చేయొచ్చు. గాత్రానికి శరీరంతో లంకె లేదు గదా. ఈవేళ నువ్వు ఎంత హాయిగా పాడా వనుకున్నావు?"

"నేనూ అల్లాగే వాదించాను. ఈ బ్రతుక్కింతేనని సమాధానపడి వూరుకున్నాను. మా లో చాలా మంది పెళ్లిళ్లు చేసుకొని హాయిగా ఉన్నారు. నా తలిదండ్రులు ఎందుకో నాకు వివాహం చెయ్యలేదు. డబ్బుంది సుఖపడతా ననుకునుంటారు."

కల్యాణ సుందరానికి మంచి అవకాశమే చిక్కింది.

"మరకతం నా తో వచ్చే స్తావా? నా భార్యకి మూడేళ్ళకి కాన్పువచ్చి పురుడు కష్టమై చనిపోయింది! పిల్లవాడికి మూడేళ్లు. మా అమ్మ హైదరాబాద్‌లో వాణ్ణి పెంచుతున్నది. మా కక్కడ సొంత మేడ వుంది. నన్ను మళ్లీ పెళ్లి చేసుకోమని పుత్తరాల మీద పుత్తరాలు రాస్తోంది."

మరకతం వెంటనే యే సమాధానము

యివ్వలేదు. కల్యాణ సుందరం బీచిలో కారాపి, జవాబుకోసం ప్రయత్నించాడు. మరకతం అప్పుడే తనదైపోయినట్లు చూసి ప్రాధేయ పూర్వకంగా ''నన్ను చేసుకోవడానికి అభ్యంత రమా?'' అని లాలించాడు.

ఆ వాతావరణమొ, అతని తియ్యటి మాటల్లోని మత్తో, వశీకరణమో, మరకతా నికి దూరంగా జరిగి కూర్చుందామని తోచ లేదు. ''నా జీవితం ఎల్లాంటిదో తెలిసిన మీకే వివాహమాడటానికి అభ్యంతర ముండాలి'' అంది. పచ్చని శరీరఛ్ఛాయతో చంద్రబింబంలా అందంగా వుండే కళ్యాణ సుందరంలో కళంక ముంటుందని, న్యాయాధి కారి మాటల్లో అసత్యముందేమోనని మరక తం శంకించలేదు.

''నాకే అభ్యంతరము లేదు మరకతం. మా అమ్మ నిన్ను చూస్తే చాలా సంతోషి స్తుంది. నేనెల్లాగైనా పెళ్ళి చేసుకుంటే చాలని చూస్తోంది.''

''అదే నిజమైతే నే నదృష్ట వంతురాల్నే. వివాహం నూరేళ్ళపంట. నాకు మంచి రోజులు వచ్చాయనుకుంటాను.''

''మనం తొందరలో యిక్కణ్ణుంచి వెళ్లి పోదాం. బాగా ఆలోచించు. నీ మనసు మార్చుకోకు సుమా మాతృమూర్తిగా నీ జన్మ సార్ధకం చేసుకో'' అని కారు స్టార్టుచేసి మరకతాన్ని వాళ్ల యింట్లో దిగబెట్టి వెళ్లి పోయారు కల్యాణ సుందరంగారు.

*　　*　　*

చెట్టియారుకి కొడుకు పుట్టాడు. పుత్రోత్సవం చాలా ఘనంగా జరిగింది. పెద్ద విందు. విందు తరువాత మరకతం నాట్యం యేర్పాటు చేసారు. మరకతం చాలా పుత్సా హంగా వుంది. పిల్లవాణ్ణి ఎత్తుకొని ముద్దులు కురిపించింది. బంగారు మురుగులు వజ్రాల పతకం బహుమతి తెచ్చి అలంక రించింది.

ఆ రాత్రి నాట్యప్రదర్శన యిదివరకెన్నడూ లేనంతగా రక్తి కట్టింది. చూసిన వారం దరూ ముగ్ధులైనారు.

ఆహాకారాలతో హాలు ప్రతిధ్వనించింది. పూలజల్లులా మరకతం స్టేజిపైకి వచ్చి సభావందనం చేసింది. మెరుపు తీగలా అలరిప్పు కావించింది. క్షేత్రయ్య పదాలు అభినయించింది. మరకతం మానసా యింత ఎప్పుడెదిగింది ? చేస్తున్నది మరకతమా లేక ఆ నాట్య భారతా ? ''భావతాళ రాగాధిక పరితోషిత హృదయే'' అన్నట్లుగా భాసిం చింది. బాలకృష్ణుని మురిపెములు క్రీడలు, వేణుగానములో పరవశము, ప్రియునితో నొకటిగా లీనమగుతూ రెండుగా విడివడుతూ సైయాటలు భావరసో పేతముగా అభిన యిస్తుంటే ప్రేక్షకులు అచేతనులై అల నాడు యశోద విశ్వరూప సందర్శనమును గాంచినప్పటి తన్మయత్వము, నొందినారు. చెట్టియారు సరేసరి. త్రోవపొడుగుతా కారులో మరకతాన్ని తెగ పొగుడుతూ అడయారు యింటికి వచ్చారు. తన్మయాధిక్యతతో మరకతాన్ని అల్లుకు పోయారు. మరకతం

''బలవంతపు డిపాజిట్లద్వారా రాజకీయ పక్షాలకి ''నల్లడబ్బు'' విరాళాలు అధికం కాకుండా ఒక ఆర్డినెన్సు జారీ కానున్నదన్న వదంతి నిజంకాదని అధికార వర్గాలవారు అంటున్నారు. ఇది తిరోగమన పద్ధతి అని వారు చెబుతున్నారు. ధనవంతులయిన పారి శ్రామికవేత్తల డబ్బుని బీదరాజకీయ వాదులకి పంచకుండా ఈ ఆర్డినెన్సు అడ్డుపడుతుందని వారి వ్యాఖ్య.''

స్టేట్స్‌మన్ (కలకత్తా) పత్రికలో
''ఎస్. ఎల్.''



మాతృమూర్తి

చలించిపోయింది. అపరాధం చేసిన దానిలా వణికిపోయింది. చెట్టియార్ని వారించుతూ, అతని గుండెల మీద వాలిపోయింది. తను కల్యాణ సుందరాన్ని పెళ్లి చేసుకో దల్చుకున్న విషయం ఎత్తలేక వాయిదా వేసుకుంది.

*   *   *

కల్యాణ సుందరం అదృష్టమాని ఛీఫ్ జిస్టిస్‌గా హైదరాబాద్ హైకోర్టుకి వెళ్ల మని ఆర్డర్సు వచ్చాయి. సైనెలలో చేరాలి. మూడు వారాలు వ్యవధివుంది. చెట్టియారు లేని సమయంచూసి మరకతంతో చెప్పాడు. "మనం మళ్లీ ఈవారం నాటికి వెళ్లిపోదాం. పదిరోజులు ఎప్పైనా తిరిగి హైదరాబాద్ చేరుకుందాం. వెళ్లే రోజునే రిజిస్ట్రారాఫీసులో పెళ్లిసంతకాలు అయిపోతాయి" అని చెప్పారు కల్యాణ సుందరం.

మరకతం మనసు ఆశతో, మధురాతి మధురమైన వూహాలతో నిండిపోయింది. కాని చెట్టియారుతో ఎల్లా చెప్పాలి? ఆయన్ని విడిచి వెళ్లడమన్నా బాధగానే వుంది. ఆయన ఎడల ప్రేమ లేదా తనకి? ఆమాట మనసు ఒప్పుకోడంలేదు. కాని కల్యాణ సుందరాన్ని చూస్తే పొంగే హృదయ స్పందన ఈయనతో పొందలేక పోతోంది. కల్యాణ సుందరం పిలుపు గోపాలకృష్ణుడు వేస్తున్న పిలుపులా వినిపిస్తోంది. ఆతన్ని కలుసుకో డానికి తల్లడిల్లిపోతోంది. ఆ రాత్రి చెట్టియారుకి చెప్పింది. తను కల్యాణ సుందరాన్ని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటా మని చెప్పింది.

చెట్టియారు ఖిన్నుడైనారు. గంభీరమైన ఆయన వదనం ఎర్రబడింది. కన్నీరు రాల కుండానే ఆవిరైపోయింది. యిద్దరూ ఆరాత్రి నిరాహారులై బాధపడ్డారు. రసికుడైన చెట్టియారు యోగి పుంగవునిలా యే వుద్రేకము లేకుండా, కర్తవ్యమెరిగి మరకతాన్ని హృదయానికి చేర్చుకొని ఆశీర్వదించారు. ఇహానికి భార్య, పరానికి మరకతం అని విశ్వసించిన చెట్టియారు వొక నిట్టూర్పు విడిచి "మరకతా నీ కోర్కెని నేను అరికట్ట ప్రయత్నించను. నీవు వెళ్లేది జీవిత పరీక్ష పత్రంలోని ప్రశ్నలకు జవాబు వాయుటకే గాని సుఖంగా బ్రతకడానికి మాత్రం కాదనిపిస్తోంది. నా ఆశీర్వచనం నీకెప్పుడూ వుంటుంది. వెళ్లిరా. పరీక్షలో నెగ్గు" అన్నారు.

మరి నాలుగు రోజుల తరువాత మరకతం చెట్టియార్ మనసు, ఇల్లు శూన్యంచేసి వెళ్లిపోయింది. శూన్యమా? ఒక్క మనిషి ఎంత మేర ఆవరించు కున్నదేం?

*   *   *

కల్యాణ సుందరం మరకతం రిజిస్ట్రారాఫీసులో పెళ్లి చేసుకున్నారు. కొత్త పదవిలో చేరేముందు ఢిల్లీ, ఆగ్రా, లక్నో, శ్రీనగరు రెండు వారాల్లో చుట్టబెట్టారు. ముందుగా స్నేహితులకి తంతి నిచ్చి వారి యిళ్లల్లో దిగి వారి కార్లలోనే వూరంతా చూసారు. మరకతాని కిదంతా ఎబ్బెట్టుగా వుంది. తను, చెట్టియారు పెద్ద పెద్ద హోటళ్లలో దిగటం, టాక్సీలకి వందలు ఖర్చు చెయ్యడం తలచుకుంది. లక్నోలో బెనారస్ చీర కొనుక్కో మన్నాడు కల్యాణసుందరం. తను బాగుందని ఐదువందలది ఎంచుకుంది. కాని కల్యాణ సుందరం మూడు వందలది వొకటి తీసాడు. తను రోజూ కట్టుకునే చీరెలు ఆ ధరలోవే. పెళ్లయాక మొదట కొనుక్కుంటున్నది కాస్త యింకా మంచిదైతే బాగుండు ననుకుంది మనసులో. అయినా కల్యాణ సుందరం చెట్టియారు లాగ ధనికుడు, వ్యాపారస్తుడు కాడు. తను అందుకు సిద్ధపడే వచ్చింది. ఆ పరధిలో తృప్తిగా వుండగలదు.


—వాళ్ల హనీమూన్ పది రోజుల్లోనూ అడుగుతునే వున్నాడు కల్యాణ సుందరం. "చెట్టియారు జ్ఞాపకం వస్తున్నాడా? నాతో బాగుందా? నీకు సంతోషంగా వుందా మరకతం?" అనేవాడు. ఒక్కసారి మాత్రం నవ్వుతూనే సమాధాన మిచ్చింది.

"ఈ కొద్ది రోజుల్లోనే చెట్టియార్ని మర్చిపోయానని ఎల్లా చెప్పను? మీతో నాకు సంతోషంగానే వుంది. మీతో సంతోషం పంచుకోవాలనే వచ్చాను. అది పావన గంగా నదీస్నానం అయితే యిది కావేరి. రెండూ పవిత్రమైనవే. రెండు పవిత్ర హృదయాల లోతు చూడగలగిన నేను అదృష్టవంతురాల్ని. చెట్టియారు నాకు అన్యాయం చెయ్యలేదు. నేనే ఆయనకి అన్యాయం చేసాను. ఆయన నన్ను మర్చిపోయారో లేక భాధపడుతున్నారో పాపం" అంది. ఈ జవాబు కల్యాణసుందరానికి రుచించలేదు "అతన్ని మర్చిపోయాను, మీ సన్నిధిలో" అని అని వుంటే బాగుండేది. కాని యేమీ అనలేక వూరుకున్నాడు.

*   *   *

హైదరాబాద్ చేరాక కల్యాణసుందరం కొడుకు బలరాం మరకతానికి చాలా మాలిమి అయాడు. వాడితో సరదాగా కాలక్షేపం అవుతోంది. ఇల్లుకూడా విశాలంగా రెండు హాల్సు, ఎనిమిది గదుల్తో చాలా బాగుంది. చుట్టూ తోటవుంది. అత్తగారు కోడలి చక్కదనానికి అబ్బుర పడింది. "యింత చక్కనిదాన్ని ఎక్కడా చూడలేదురా" అంది కొడుకుతో. యింత దిష్టికూడా తీసింది.

(ఇంకా ఉంది)



కనువిప్పు

కోటరాధాకృష్ణమూర్తి

గడియారం ఆరు కొట్టింది. చదువుతున్న పుస్తకాన్ని విసుగ్గా షెల్ఫులోకి నెట్టి కిటికీ గుండా రోడ్డువైపు చూసింది సుజాత. రోడ్డు మీద జనం హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు. రొద చేసుకుంటూ లారీలు బస్సులూ వెళ్తున్నాయి. సాయంత్రం ఆరింటికి తప్పకుండా ఇంటికొస్తానన్న తన భర్త డాక్టరు వేణు ఇంకారాలేదు. కనీసం వచ్చే సూచనలన్నా లేవు. గాఢంగా నిట్టూర్చి వంటింట్లోకి వెళ్లి ఓ గ్లాసు మంచినీళ్లు గొంతులో పోసుకొని సోఫాలో చతికిలబడింది సుజాత. షెల్ఫులోంచి మరో పుస్తకాన్ని బయటకి లాగి పేజీలు తిప్పింది. మనస్సు పుస్తకం మీద లగ్నంకావడంలేదు. పుస్తకాన్ని షెల్ఫులోకి నెట్టి గడియారంకేసి రెప్పార్పకుండా చూసింది. టిక్కు టిక్కు శబ్దంతో గడియారం తన విద్యుక్త ధర్మాన్ని తాను నెరవేరుస్తోంది. గోడమీద ఒక బల్లి ఇంకో బల్లికేసి చూస్తూ విచిత్రంగా చప్పుడు చేస్తున్నది.

గడియారం మరో అరగంట కొట్టింది వెక్కిరింపుగా. ఏదో ఆలోచిస్తూ కళ్లు మూసుకొన్నది సూజాత. బల్లమీద టెలిఫోన్ మోగింది.

''హలో''


'సుజా !' నర్సింగ్ హోము నుండి వేణు కంఠం ఆప్యాయంగా పలకరించింది ఫోన్లో.

''ఏమండీ ! సాయంత్రం ఆ రి ం టి కే వస్తానన్నారు. ఇంతసేపు మీ కోసం ఎదురు చూస్తున్నాను. మీరింకా బయల్దేరలేదా ఏమిటి ?''

క్షణకాలం విరామం.

''సారీ సుజా ! వెరీసారీ. సీ రి య స్ కేసొకటి అటెండవుతున్నాను. ఇంటికొచ్చాక వివరంగా చెప్తాను. నిన్ను నిరుత్సాహపరిచాను. ఎక్స్క్యూజ్ మీ.'' అవతలవైపు ఫోను పెట్టిన చప్పుడు.

అనుకున్నంతా అయింది. ఫోనును విసుగ్గా క్రెడిల్ మీద పెట్టి ఉస్సురంటూ మంచం



మీద మేను వాల్చింది సుజాత. గడియారం టిక్కు టిక్కు శబ్దం విసుగు పుట్టిస్తున్నది. కళ్లు మూసుకొని మళ్లీ ఆలోచనలో పడ్డది సుజాత. అవును గడియారానికీ, తన భర్తకూ అట్టే భేదం లేదు. వేణు ఎప్పుడూ రోగులూ, రోగాలూ, మందుల గొడవే. ఇంటి విషయం పట్టించుకోడు. కాకపోతే ఏమిటి ? "బాబీ" సినిమా చూడాలని వారం రోజుల నుండీ తను ముచ్చట పడుతూంది. ఇదిగో అదిగో అంటూ ఏవేవో మాయ మాటలు చెప్తూ నెట్టుకొస్తున్నాడు వేణు. నర్సింగ్ హోముకు వెళ్లటానికి డ్రెస్ చేసుకుంటున్నప్పుడు భర్తను నిలదీసి అడిగింది.

"సరే సుజా ! సాయంత్రం ఆరింటికి తప్పకుండా వస్తాను. బాబూ నువ్వూ రెడీగా ఉండండి" అంటూ ప్రామిస్ చేసి వెళ్లిపోయాడు వేణు. వేణుకిష్టమని నీలంరంగు షిఫాను కట్టుకొని, తలనిండా మల్లెపూలు పెట్టుకొని ముస్తాబై ఎంతో ఉత్సాహంగా ఎదురు చూసింది కానీ ఏం లాభం ? తన ఉత్సాహమంతా పాడైంది. కట్టుకున్న షిఫాను చీర, తల్లో పెట్టుకొన్న మల్లెపూలూ రెండూ ఏకమై తనను వెక్కిరిస్తున్నాయి. వేణుమీద కొంచెం కోపం వచ్చింది సుజాతకు. ఏం మనిషి ? అనుకొన్నది మనసులో.

ఉయ్యాల్లో బాబు నిద్రలేచి గుక్కపట్టి ఏడుస్తున్నాడు. వెండిగిన్నెలో అన్నం కలుపుకొని బాబును భుజంమీది కెత్తుకొని డాబా మీదకు వెళ్ళింది సుజాత. ఆకాశంలో చంద్రుడు మబ్బు గుత్రాలమీద స్వారి చేస్తున్నాడు. వెన్నెల్లో చందమామను చూపిస్తూ బాబుకు గోరుముద్దలు తినిపిస్తూ డాబామీద అటూ ఇటూ పచార్లు చేయడం ప్రారంభించింది సుజాత.

"అమ్మా ! నాన్న" అంటూ మారాం మొదలు పెట్టాడు బాబు.

"నాన్నగారొస్తారు బాబూ పడుకోమ్మా. పడుకో" అంటూ బాబును బుజ్జగించింది సుజాత వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ.

ఇంటి గేటుదగ్గర కారాగిన చప్పుడు. డాబామెట్లుదిగి తలుపు తీసింది, సుజాత. వేణు హడావిడిగా ఇంట్లోకొచ్చాడు. వచ్చీ రావడంతోటే సుజాత భుజాలు పట్టుకొని ఊపుతూ "సారీ సుజా" అన్నాడు వేణు. సుజాత సమాధానం చెప్పలేదు. సుజాత మౌనాన్ని వేణు గమనించి కారణం ఊహించుకొని తనలో నవ్వుకున్నాడు.

నిద్రపోతున్న బాబును మంచం మీద పడుకోబెట్టి వంటగదిలోకి వెళ్ళింది సుజాత. టర్కీటవలు వొంటికి చుట్టుకొని స్నానాల గదిలోకి వెళ్లాడు వేణు. షవరు శబ్దానికి సన్నని ఈలపాట తోడైంది. సన్నగా నవ్వుకొని వంటగిన్నెలు ముందుపెట్టుకొని భర్త కోసం నిరీక్షిస్తూ కూర్చున్నది సుజాత. ఐదు నిముషాల్లో స్నానం పూర్తిచేసి వచ్చి కంచం ముందు కూర్చున్నాడు వేణు. కంచంలో అన్నమూ కూరలూ వడ్డించింది, సుజాత మౌనంగా.

రెండు నిముషాలు ఇద్దరి మధ్యా మాటల్లేవు.

"సుజా ! కోపమా ?" అన్నాడు వేణు జాలిగా.

"కోపమెందుకూ సినిమా చూడకపోతే ప్రాణాలు పోవులెండి"

"ఐయామ్ రియల్లీ సారీ. రేపు తప్పకుండా వెళ్దాం" అన్నాడు వేణు పులుసులో సొరకాయముక్క నములుతూ.

"ఏమండీ ! మిమ్మల్నొకటి అడగాలని వుంది"

"ఓ ! తప్పకుండా" భార్య ముఖంలోకి చూశాడు వేణు.

"మీరు ముందా సారీ పదాన్ని వొదిలి పెట్టాలి"

"వెరీ వెరీ సారీ"

"అదుగో మళ్ళీ"

ఇద్దరూ నవ్వుకున్నారు. భోజనాలయ్యాక తమలపాకులకు ఈనెలు తీస్తున్నప్పుడు చెప్పాడు వేణు. నర్సింగ్ హోంనుంచి ఇంటికి బయలుదేరినప్పుడు, అప్పలవాళ్ళ బాధ పడలేక నిద్రమాత్రలు మింగిన వ్యక్తి నెవర్నో మోసుకొచ్చారట. అతగాడి ప్రాణం కాపాడే సరికి తనకు తలప్రాణం తోక కొచ్చిందట. వేణు మాటలు వింటూ "ఊఁ" కొడుతూ కూర్చున్నది సుజాత. నర్సింగ్ హోముకు వెళ్లి పేషెంటును చూసి చిటికెలో వస్తానంటూ వెళ్లిపోయాడు వేణు. వెళ్తూన్న భర్తను చూసి గాఢంగా నిట్టూర్పు వొదిలింది సుజాత.

నాలుగురోజులు గడిచాయి.

"ఏమండీ ! గుంటూరు నుంచి ఉత్తర మొచ్చింది. బుధవారము నాడు గృహప్రవేశ

వేరార్యూ ! మైడియర్ !

ఏడాదైంది నీ పూసెత్తలేదు
మైడియర్ ! స్వరాజ్యమా !
నా ప్రియతమ స్వతంత్రమా !
ఎక్కడున్నావ్ ? వేరార్యూ ?
ఇవాళ వెతకాలనిపించింది నిన్ను
అమాయక 'జనా' లెన్నుకున్న
నిరంకుశత్వపు దాస్యంలోనా ?
కల్తీ రాజకీయాల విషపు
కోరల అంచుల చివరా ?
వేరార్యూ? ఎక్కడున్నావ్ ? !
నీ పుట్టినరోజు పండక్కి
కొత్త జెండా కొనలేను కానీ
పాత జెండా ఉతికారేశాను
ఓపికున్నా లేకపోయినా ఇంటి
పై కప్పెక్కి ఎగరేశాను
ఎక్కడున్నా ఓసారి వచ్చి పలకరించిపో!
మళ్లీ ఏడాద్దాకా నీ పూసెత్తను.

— వీ రా జీ.


ముట. తప్పకుండా మనల్ని రమ్మని మీ షడ్డకుడు గారు మరీ మరీ జాబు వ్రాశారు. పాపం ! శాంతమ్మా పిల్లల్ని చూసి చాలా రోజులైంది. మనం వెళ్లకపోతే వాళ్లు బాధ పడతారు. ఏమంటారు ?" అన్నది సుజాత రాత్రి నర్సింగ్ హోము నుంచి తిరిగొచ్చిన భర్తను చూసి.

ఉత్తరం చదివి వొక్క నిట్టూర్పు విడిచి సోఫాలో చతికిలబడ్డాడు వేణు.

"ఏమండీ ! అలా వున్నారేం ? వొంట్లో బాగాలేదా ఏమిటి ?"

"కాదు సుజా, నా వృత్తి ధర్మ నిర్వహణలో నీ ముద్దు ముచ్చట్లు తీర్చలేకపోతున్నాను. ఐయామ్ వెరీసారీ. కనకయ్యగారికి సడన్‌గా హార్ట్ ఎటాక్ వచ్చింది — చాలా ప్రమాదకరమైన కేసు. రేపు ప్రొద్దున వేలూరు తీసుకెళ్లాలను కుంటున్నాను. గుంటూరు రావడానికి నాకు వీలుండదు. పోనీ నువ్వెళ్లి రాకూడదూ ? అన్నాడు వేణు బాధతో.

సుజాత ముఖం ముడుచుకొంది. తన



చెల్లెలూ, పిల్లలతో నాలుగురోజులు సరదాగా గుంటూరులో గడుపుదామని తను ఎంతో ఆశపడింది. తన ఉత్సాహమంతా పాడుచేశాడు వేణు. బాధలో సుజాత మనసు వికలమైంది ఆకాశంలో అందని చందమామను అలాగే చూస్తూ కిటికీదగ్గర నిలబడిందామె.

"సుజా! కోపమా?" అన్నాడు వేణు సుజాత చెంపల్ని చేత్తో తాకుతూ.

సుజాత కళ్లలో నీళ్లు నిండాయి.

చేతిని మెల్లగా విదిలించుకొని పడగ్గదిలోకి వెళ్లిపోయిందామె.

మడత కుర్చీలో కూర్చొని సిగరెట్టు పీలుస్తూ ఆలోచనలలో మునిగిపోయాడు వేణు.

తెల్లారికట్ల కనకయ్య గారితో కారులో వేలూరు వెళ్లిపోయాడు వేణు.

పగలంతా ఏదో నవల చదువుతూ, బాబును ఆడిస్తూ పొద్దుపుచ్చింది సుజాత.

సాయంత్రం బాబుకు పాలుపట్టి ఉయ్యాలలో పడుకోబెట్టి ఊచడం మొదలుపెట్టింది సుజాత హఠాత్తుగా నోట చొంగ కారుస్తూ కాళ్లూ చేతులూ గిల గిల కొట్టుకున్నాడు బాబు.

బాబూ! నా తండ్రీ అంటూ బిడ్డను భుజంమీద కెత్తుకొని ఫోను దగ్గరకు పరిగెత్తింది సుజాత ఫోను పనిచేయడంలేదు. ఏంచేయడానికి తోచడంలేదు వరండాలో కూర్చుని కునికిపాట్లు పడుతున్న పని మనిషిని కేకేసి రిక్షాను పిలవమంది. రెండు నిముషాల్లో

కనువిప్పు

రిక్షా వచ్చింది. బాబును భుజంమీద పడుకోబెట్టి గాంధీనగర్‌లో ప్రాక్టీసు చేస్తున్న డాక్టరు వెంకట్రామయ్యగారి దగ్గరకు వెళ్ళింది సుజాత. వెంకట్రామయ్యగారు కుటుంబంతో సహా అప్పుడే ఎక్కడికో బయల్దేర బోతున్నారు

"బాబాయ్ నాబిడ్డప్రాణాలు కాపాడండి" అంటూ బాబును వెంకట్రామయ్యగారికి అందించింది. ప్రయాణం మానుకొని వెంకట్రామయ్యగారు డిస్పెన్సరీ తలుపు తెరిచారు. బాబును పరీక్షచేసి "ఇది చంటిబిడ్డ చేష్టమ్మా. సామాన్యంగా చిన్నపిల్లలకు వస్తుంది. నీవు అధైర్యపడకు" అంటూ ట్రీట్‌మెంట్ ప్రారంభించారు

"బాబాయ్! బాబు నాన్నగారు వేలూరు వెళ్ళారు. ట్రంక్‌కాల్ చేస్తాను" అన్నది సుజాత వొణుకుతున్న కంఠంతో.

"కంగారు పడకమ్మా నీబిడ్డ కొచ్చిన ప్రమాదమేమీ లేదు వేణు అసలే మేధకుడు. వొట్టి కంగారు మనిషి నింపాదిగా విషయం తెలపొచ్చు" అన్నారు వెంకట్రామయ్యగారు చిరునవ్వు నవ్వుతూ

"బాబాయ్! మీరెక్కడికో ప్రయాణమవుతున్నారు" అంటూ అర్ధోక్తిలో ఆగిపోయింది సుజాత.

"ఫర్వాలేదమ్మా! నా వృత్తి ధర్మం నేను నిర్వర్తించాను. నీబిడ్డ ప్రాణంకంటే బంధువులింట్లో పెళ్ళినాకు ముఖ్యం కాదు."

సజల నయనాలతో ఆవృద్ధ మూర్తి వంక చూసింది సుజాత. తనబిడ్డ ప్రాణదాతకు మనస్సులోనే జోహార్లర్పించింది సుజాత

రాత్రి పదిగంటలకు స్పృహ వచ్చింది బాబుకు. కళ్ళు తెరిచి చూసి తల్లిని గుర్తుపట్టి "అమ్మా" అంటూ చేతులు చాపాడు.

"నా తండ్రే! నా నాయనే!" అంటూ బాబును గాఢంగా హృదయానికి హత్తుకొని బుగ్గలమీద ముద్దుల వర్షం కురిపించింది సుజాత.

"ఇంకేం ఫర్వాలేదమ్మా గండం గడిచింది" అన్నారు బాబు వీపునిమురుతూ వెంకట్రామయ్యగారు. అశ్రుపూరిత నయనాలతో ఆయన పాదాలకు నమస్కరించి కారులో ఇంటికి బయల్దేరింది కారులో ఇంటికి తిరిగి వస్తున్నపుడు ఏదో అవ్యక్తానందంలో సుజాత హృదయం నిండిపోయింది. ఇన్నాళ్ళు నుంచీ మనస్సు నావరించుకొన్న సందేహ మేఘాలు ఏదో మహాప్రభంజనం తాకిడికి పటాపంచలయినట్లు అనిపించింది. కారుశబ్దంలో పాటు "సుజా" అన్న తీయని పిలుపు చెవులకు సోకి శరీరం పులకించింది. అవును. ఇంటి విషయం పట్టించుకోవడం లేదనీ, తన సరదాలూ ముచ్చట్లూ తీర్చడం లేదనీ ఎన్నోసార్లు భర్తమీద చిరుకోపం ప్రదర్శించింది తను. కానీ సంఘశ్రేయస్సుతో సరిపోల్చి చూసినప్పుడు మన స్వార్థం విలువ ఏపాటి? "బాబూ! నాబిడ్డను కాపాడండి" అంటూ హాస్పిటల్‌కు వచ్చే ఎంతమంది కన్నీళ్లు తుడిచి పసిబిడ్డలకు ప్రాణదానం చేసాడో వేణు అంతదూర మెందుకు వెంకట్రామయ్యగారు పెళ్లి ప్రయాణం కూడా మానుకొని తన బిడ్డకు ప్రాణదానం చేశారు కదా. ఆయన స్వార్థం ప్రదర్శించి ఉంటే బాబు ప్రాణాలు దక్కి ఉండేవా? విద్యుక్త ధర్మ నిర్వహణలో ఉన్న సూక్ష్మమంతే. ఛీ! ఛీ! ఇకముందెన్నడూ వేణుకు ఎలాంటి ఆటంకమూ కలుగజెయ్యకూడదు ఎంత పొరబాటుగా వేణు నర్థంచేసుకొంది తను. ఎంత పొరపాటెంత పొరపాటు.

కారు ఇల్లు చేరుకొంది. వెంకట్రామయ్యగారి డ్రైవరుకు థాంక్సు చెప్పి ఇంటి తలుపు తీసి స్విచ్ నొక్కింది సుజాత. చీకట్లను చిన్నాభిన్నం చేసుకుంటూ ప్రకాశవంతంగా దీపం వెలిగింది.


లోకేశ్వరీ ఆర్ట్ పిక్చర్స్
ఆడంబరాలు
అనుబంధాలు
నిర్మాత: A.K.V. ప్రసాద్. దర్శకత్వం: C.వి.రావు B.A.(Litt)
సంగీతం: చక్రవర్తి
veekay

(గత సంచిక తరువాయి)

మర్నాడు డాక్టరు వచ్చి చూసాడు. భానుకు కాస్త టెంపరేచర్ వచ్చింది. రాత్రి నుండి ఒకటే కన్నీళ్ళు కార్చడం వల్ల, కళ్ళు బాగా వాచిపోయాయి. డాక్టర్ వెళ్ళిపోయాకా కూడా అలాగే ఏడుస్తున్న భాను, తండ్రి రాకను చూసి, "తల నెప్పి ఎక్కువగా వుంది నాన్నా!" అంది కన్నీళ్ళు దాచే ప్రయత్నంలో.

"భానూ! నువ్వు నా కూతురివి. నీ యీ కన్నీళ్ళకు అర్థం నేను చెప్పగలను. నేను స్వార్థపరుణ్ణి భానూ! మీరు నా కూతుళ్ళుగా మిగిలిపోవా లనుకోవటం... తండ్రిగా నాకా స్వార్థం వుండడం... న్యాయం కదూ!"

"కాని... నీ యీ స్వార్థం, మేము నీ కూతుళ్ళుగా మిగిలినా, నిన్ను మా నాన్నగా మిగల్చకుండా చేస్తుందేమో! ఆ... క్షణం వస్తే నువ్వు భరించలేవు నాన్నా! ఓదార్చేందుకు మే మెవ్వరం వుండ మేమో!" లోలోపలే గొణుక్కుంది భాను.

17

"రాధా! ఈ పత్రిక చూస్తూ వుండు. నేను మనకేదైనా టిఫిన్‌చేసి తీసుకువస్తాను" అంటూ సుజాత వెళ్ళిపోవడంతో, సోఫాలో వెనక్కివాలి, పత్రిక తిరగేస్తూ కూర్చున్న రాధ పత్రిక పేజీలపై సురేష్ పేరు అందంగా రాసివుండడం చూసి, దాని కిందే వంకరటింకర వ్రాతతో ఎంతో నిర్లక్ష్యాన్ని సూచిస్తున్నట్టుగా వున్న వ్రాతను చూస్తూ, "అందమైన వ్రాత బహుశా సురేష్‌దై ఉంటుంది. మరో చేతి వ్రాత బహుశా ప్రభాకర్‌ది కాబోలు" అనుకుంటున్న రాధ సురేష్ రాకను గమనించలేదు.

"మనిషిలాగే, పేరు, వ్రాత అందంగా వున్నాయ్!" స్వగతంగా అనబోయి ప్రకాశంగా అనేసింది రాధ!

"ఓహ్! మీరు పొరపాటు పడుతున్నారు రాధాదేవిగారూ! మీ అంచనా తప్పు!" అన్న సురేష్ మాటలకు ఉలిక్కిపడుతూ కళ్ళెత్తి చూసిన రాధ చటుక్కున లేచి నిలబడింది.

"కూర్చోండి! ఫర్వాలేదు." అంటూ సూటిగా తన కళ్ళలోకే చూస్తున్న సురేష్ మాటలకు తడబాటుగా, కలవరంగా సుజాతకోసం చూసింది.

"ఆ అందమైన వ్రాత చంద్రమోహన్ రాసాడు. ఆ క్రింది వ్రాత ... నాది." అంటూ నవ్వి "మీ చేతి వ్రాత బావుంది. ఓసారి సుజా మీ నోట్స్..."

"నా నోట్స్ అన్నీ భాను రాసిపెడ్తుంది" అంది. ఇక వ్రాత గురించి మెచ్చుకుంటాడేమోనని నిజం చెప్పేస్తూ.

"అయితే మీ చేతి వ్రాత బావుండదన్నమాట! పోనిలెండి. మీరు నేను ఒక జట్టు" అన్న సురేష్ మాటలకు ఉలిక్కిపడుతూ, తల వాల్చేసుకుంది రాధ.

"ఇంట్లో ఎవరులేరు రాధా! రాకూడదూ!" అంటూ సుజాత బ్రతిమాలగా వచ్చి నిజంగానే యింట్లో ఎవరూ లేకపోవడంతో తేలిగ్గా ఊపిరి పీల్చుకున్న రాధ, సురేష్ రాకవల్ల యిబ్బందిగా ఫీలవుతూ కూర్చుంది.

సుజాత టిఫెన్ తేగానే గబగబా తినేసి వెళ్తానంటూ లేచింది.

"అంత తొందరేమిటీ?" అంటూ బలవంతంగా కూర్చోబెట్టి సాయంత్రం ఐదు కాగానే, రాధ 'రాను' అని అంటున్నా, రవీంద్ర భారతిలో నాటకం అంటూ లాక్కెళ్ళింది సుజాత. సురేష్ వెంట రావడంతో, రాధకు ఓ ప్రక్క విసుగ్గా వున్నా, మరోప్రక్క, విడమర్చి చెప్పలేని భావాల సుడిలో కొట్టుకుంటూ పరధ్యానంగా కూర్చుంది.

నాటకం అయిపోగానే, ముందుగా సుజాతను



డ్రాప్‌చేసి, రాధను కాలేజి దగ్గర దిగబెట్టాడు సురేష్.

"ఎంతో యిబ్బందిగా ఫీలవుతూనే, ఇంతసేపు మాతో గడిపిన మీ సహనాన్ని మెచ్చుకోవాలి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నా. యిన్నాళ్ళకు కొన్ని గంటలు మీ సన్నిధిలో గడపగలిగాను. థ్యాంక్స్!" అన్నాడు, ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ ఆరాధనగా. ఉలిక్కిపడుతూ చూసిన రాధ కళ్ళల్లోకి చూసాడు సురేష్. రాధ మృదువుగా చేయి విడిపించుకొని, గబగబా అడుగులేస్తూ వెళ్ళిపోయింది.

మరో నెలరోజుల వరకు సుజాత ఎన్నిసార్లు ఫోన్‌చేసినా రాధ తప్పించుకుంది. ఆరోజు ఆదివారం- రాధ బజారుకెళ్ళి సామానులు కొనాలంటూ భానుకు చెప్పింది. ఊరినుండి వచ్చిన తరువాత భాను చాలా మారిపోయింది. ఎంతో అల్లరిగా హుషారుగా వుండే భాను, కాలేజి, హాస్టల్ గది తప్ప మరో గొడవ పట్టించుకోవడంలేదు. బజారు కెళ్దామన్నా, "నేను రాను" అంటూ, తప్పించుకునేది. అనుక్షణం, మనసులో 'పాప చచ్చిపోయిందన్న' దిగులుతోపాటు, కారణం తనే అన్న బాధ వేదించసాగింది భానును.

"రావే భానూ! ఒక్కదాన్ని వెళ్ళాలి. ఈమధ్య నువ్వు బద్ధకస్తురాలివైపోయావ్!" అంటూ రాధ ఎన్ని మాటలు అన్నా భాను కదల్లేదు. చివరికి రాధ ఒక్కత్తే బయలుదేరింది.

సుల్తాన్ బజారులోని గాజుల దుకాణాలను చూస్తూనే రాధ అనుకోకుండా ఓ దుకాణంలోకి వెళ్ళింది.

"ఇంకా అయిపోలేదు రాధా! గాజులు బేరం చేయడం?" ఎవరిదో పరిచితమైన గొంతు, వినపడ్డంతో తలెత్తి చూసిన రాధ, సురేష్‌ను చూస్తూనే కంగారుపడిపోయింది. రాధ కంగారు చూసి, అక్కడున్నవాళ్ళు రాధను సురేష్‌ను మార్చి మార్చి చూడ్డంతో, చేతికి వేయించుకోవాలనుకున్న గాజులు, వేయించుకోకుండానే బయటికి వచ్చేసింది రాధ.

కారు డోరు తెరిచి పట్టుకోవడంతో, బిక్క చచ్చిపోతూ, కార్లో కూర్చుంది రాధ.

"నీ కోసం హాస్టల్‌కు బయలుదేరాను. తీరా నువ్వు దార్లోనే కనిపించావ్! అరగంట దాటినా నీ సెలక్షన్ పూర్తి కాలేదు." అన్నాడు ఓరగా రాధ వంక చూస్తూ. రాధ మొహంలో అర్థం కాని భయం స్పష్టంగా కన్పిస్తోంది.

"ఏక వచనంతో పిలుస్తున్నానని, అర్థం కాని భయంతో బిగుసుకుపోకు రాధా! నిన్నింకా మన్నించి పిలుస్తూ, నువ్వు ఎవరో అన్నట్టుగా దూరంగా వుండలేను. నాలుగు వారాలుగా ప్రతి వారం నీ కోసం ఎదురు చూసాను. ఎందుకో తెలుసా! సుజా చెబుతానన్న నా మనసులోని మాట, నేనే నీతో స్వయంగా చెప్పాలని... నువ్వు రాలేదు. నీలో ఆ భయం ఏమిటో ఎందుకు అర్థం కాలేదు నాకు. నీ భయం నన్నేమీ చెప్ప నీయకపోయినా నన్ను మాత్రం ఆపలేకపోతోంది..." సురేష్ చెప్పడం ఆపాడు. అంతవరకు అయోమయంలో పడి వింటున్న రాధ, తాను వింటున్న దేమిటో నన్న అర్థం కాని స్థితిలో పడి సురేష్ వంక చూసింది.

సురేష్ చటుక్కున రాధ చేతిని గుండెలకు ఆనించుకుంటూ, "ఈ విషయంలో నీ మౌనం, మూగితనం నేను భరించలేను. ఈ ఒక్క విషయం, పెదవి విప్పి గుండె లోతుల్లోంచి చెప్పు రాధా! ఆ తరువాత నీ మౌనాన్ని నేను భరించగలను. ఆ ఓర్పు ఓపిక నాకున్నాయ్! నీ భయం, పిరికితనం ఒక్క క్షణంపాటు మరిచిపోయి చెప్పు రాధా!" అంటున్న సురేష్ ఐదు నిమిషాలు ఆశగా జవాబు కోసం ఎదురు చూసాడు. రాధ జవాబు చెప్పలేదు. తన చేతిని లాక్కునే ప్రయత్నం చేయలేదు. బొమ్మలా చలనం కోల్పోయి కూర్చుండిపోయింది.

"రాధా! సరిగ్గా రేపు యిదే సమయానికి, నీ కోసం యిక్కడ వేచి వుంటాను. నువ్వు నోటితో చెప్పలేని నీ యిష్టాన్ని... నీ రాకతో నేనే అర్థం చేసుకుంటాను." అంటూ హాస్టల్ దగ్గర కారాపి, దిగిన రాధ చేయి వొదలకుండా, "నిన్ను బాధ పెడుతున్నానా? విసిగిస్తున్నానా రాధా?" అన్నాడు.

నీళ్ళు నిండిన కళ్ళతో అతని వంక ఓసారి చూసి, కళ్ళు వాల్చేసుకుంది రాధ.

"వస్తావు కదూ రాధా!" అన్న అతని మాటలకు రాధ బదులివ్వలేదు. విగ్రహంలా నిలబడిపోయింది.

ఆ మర్నాడు సాయంత్రం నాలుగు దాటుతోంది. కాలేజీ హాస్టల్ ముందు రోడ్డు కటు

జరిగిన కథ 6: జగన్నాధరావు చెల్లెలు అన్నపూర్ణ. పిల్లల బాధ్యత అన్నపూర్ణ కప్పగించి కన్నుమూస్తుంది జగన్నాధరావు భార్య మహాలక్ష్మమ్మ. భాను తన ముగ్గురక్కలవలె కాక నిర్భయంగా మాటాడుతుంది తండ్రితో. క్రొత్తగా ఆ వూరు వచ్చిన పురుషోత్తమరావు మాస్టారు జగన్నాధరావు ఇంట్లో ఉంటూ వారి పిల్లలకు ట్యూషను చెప్తూంటాడు. బానుకు మాస్టారంటే చాలా ఇష్టం. స్కూలు వార్షికోత్సవం నాటకంలో భాను పాల్గొనటానికి అతి కష్టంమీద అంగీకరిస్తాడు రావు. వేడి పాల గిన్నె అందుకోటంలో అన్నపూర్ణతో పరిచయమౌతుంది పురుషోత్తమరావుకు. రావు గారి ఆవు కుమ్మగా గాయపడిన మాష్టారును చూడటానికి వెళ్ళిన అన్నపూర్ణ అతను ఒంటరివాడని తెలుసుకొని మనసిస్తుంది. రావుగారు చెల్లెలికి వేరేసంబంధం చూస్తుంటాడు. తన దృఢ నిశ్చయాన్ని అన్నగారికి చెప్పి పురుషోత్తమరావుతో వెళ్ళిపోతుంది అన్నపూర్ణ. రాఘవను ప్రేమించిన సత్యకు విశ్వనాధంతో వివాహం బలవంతంగా చేస్తాడు రావు. పెళ్లినాడు దుఃఖిస్తున్న రుక్కుకు - ఆ పెళ్లి యిష్టంలేదని అనుకుంటుంది భాను. రాధతోపాటు భాను కూడా కాలేజీలో చేరుతుంది. భర్త నిరాదరణకు గురౌతుంది సత్య. అన్నపూర్ణకు పాప పుట్టి మరణించిందని తెలుసుకొన్న భాను బాధ పడుతుంది.

ప్రక్క కారాపి, కారు కానుకొని నిలబడి ఆత్రుతగా ఎదురుచూస్తున్న సురేష్, తడబడే అడుగులతో వస్తున్న రాధను చూస్తూనే ఆనందంతో పొంగిపోయాడు. దగ్గరగా వచ్చిన రాధ, క్షణంసేపు అతని కళ్లలోకి చూసి తల వాల్చేసుకుంది. కారు తలుపు తీసి, కూర్చోమన్నట్టుగా చూసాడు సురేష్. రాధ మౌనంగా కార్లో కూర్చుంది. ఎందుకో ఒక్క క్షణం ఆమె కాళ్ళు వణికాయి.

కారు ముందుకు పరుగు తీసింది. చాలాసేపు మౌనంగా వున్న సురేష్, ఓరగా ప్రక్కనే కూర్చున్న రాధను చూసాడు. రాధ తల వాల్చుకొని, ఏమిటో ఆలోచిస్తున్నట్టుగా కన్పించింది. హఠాత్తుగా ఆమె మెడమీదుగా భుజాలచుట్టూ సురేష్ ఎడమచేయి పెనవేసుకోవడంతో ఉలిక్కిపడ్డది. సురేష్ ఆమెను దగ్గరగా లాక్కొని, "రాధా! నిన్న నీ కళ్లలో నిలిచిన నీళ్లను చూసి, నువ్వు ఇవాళ రావేమోనని భయపడ్డాను. కాని...నీమీద ఏమూలో నమ్మకం ... విశ్వాసం, నువ్వొస్తావనే ఆశకు ప్రాణం పోసాయి" అన్నాడు రాధ వంక చూస్తూ. రాధ బుగ్గలమీద కన్నీటిని చూసి, చేయి లాక్కోబోయాడు. కాని అతని చేతిని బిగించి పట్టుకుంటూ, అతని భుజంమీద తలానించి, "నాకెందుకో ... భయంగావుంది సురేష్...నాకు ... నాకు" అని అతనిని హత్తుకుపోయిన రాధను మరింతగా చేయితో చుట్టేస్తూ, "ఇంత అమాయకత్వమేమిటి రాధా" అన్నాడు.

"రాధా! ఈ భయం, పిరికితనంతో నాకెన్నడూ దూరంగా వెళ్లిపోకు రాధా! నీకోసం నేనున్నాను. నాకోసం నువ్వీ భయాన్ని తరిమెయ్ రాధా! భయంతో బ్రతకడం చాలా కష్టం. ఆ భయంతో... నువ్వు నాకు దూరంగా వుండడం నేను భరించలేను." అంటున్న సురేష్ కళ్లలోకి చూసిన రాధ మొహంలోని అమాయకత్వాన్ని చూస్తూ "ఈ అమాయకత్వం నీకో ఆభరణంగా వుంది రాధా" అన్నాడు. రాధ చూపు మరల్చుకుంది.

సురేష్ కారాపాడు. దాదాపు ఊరవతలకు వచ్చేసారు. కారు దిగిన సురేష్ చేయందియడంతో కిందికి దిగింది. వణుకుతూ, చిన్నగా కంపిస్తున్న ఆమె చేతిని బిగ్గరగా పట్టుకొని నడిపిస్తూ దూరంగా తీసికెళ్లాడు. దూరంగా గోల్కొండా కొండలు...ఆ కొండల నడుమ ఎత్తుగా గోల్కొండా కోట శిధిలాలు కన్పిస్తున్నాయి. సాయంత్రపు నీరెండలో చల్లని పిల్లగాలి వీస్తుంటే, రాధ ప్రక్కన నడుస్తుంటే సురేష్ కెంతో హాయిగావుంది.

"ఇప్పుడు భయంగావుందా రాధా! ఈ నా పరిష్వంగం నీకే అంకితం రాధా!" అంటూ రాధను తన పరిష్వంగంలో ఇముడ్చుకున్న సురేష్ మాటలకు, రాధ ఆ క్షణంలో రాక్షసిలా వెంటాడుతున్న భయాన్ని మర్చిపోయింది.

18

వేసవి సెలవు లిచ్చారు. సత్య పురిటికి వచ్చింది. రుక్కును తీసుకొని ముగ్గురు కలిసి రమ్మంటూ, రావు ఉత్తరం రాసాడు. రాధ ప్రయాణానికి అన్నీ సర్దుతూ వుంటే, "నేను నీతో రావడంలేదు అక్కయ్యా!" అంది భాను.

"మరి ?" అంది అర్థం కానట్టు చూస్తూ.

"నేను అత్తయ్య దగ్గరికి వెళ్ళిపోతున్నాను." అంది ఓ కవరు అందిస్తూ. అది భాను, ఎన్నో నెలలుగా ప్రయత్నిస్తూ, పురుషోత్తమరావు, పని చేస్తున్న స్కూల్ అడ్రసు. ఆ ఉత్తరంలో రెండు నెలల క్రితమే, పురుషోత్తమరావు మరో ఊరికి ట్రాన్స్ఫర్ అయిపోయాడని, ఆ కొత్త ఊరు అడ్రస్‌తోపాటు, వివరాలు రాసి వున్నాయ్.

"ఏడు నెలలుగా ప్రయత్నిస్తుంటే యిన్నాళ్ళకు తెలిసింది అక్కయ్యా! నేనిక యిలా వుండలేను. ఒక్కసారి అత్తయ్యను చూసి... పాప చచ్చిపోవడానికి..." భాను గొంతుల్లోంచి మాట పెగల్లేదు. రెండు చేతులతో మొహాన్ని కప్పుకొని, మౌనంగా ఏడుస్తున్న భానును ఓదార్చుతూ, "నేనూ వస్తాను భాను. పద" అంది.

"ముందు నేను వెళ్తాను అక్కయ్యా! నాన్నగారు రుక్కు దగ్గరికి వెళ్ళి ముగ్గుర్ని కలిసి రమ్మని రాసాడు. బహుశా రుక్కుకి కూడా రాసే వుంటాడు మనం వస్తున్నట్టు. నువ్వెళ్ళు. మీ రిద్దరు యింటికి వెళ్ళండి" అంది.

"నాన్న అడిగితే..." అంది భయంగా.

"చెప్పెయ్!" అంది భాను. భాను మొహంలో ఏలాంటి భయం కన్పించలేదు.

భాను ఉదయం వెళ్ళిపోయింది ఆ సాయంత్రం రాధ బయలుదేరింది. స్టేషన్‌కు వచ్చాడు సురేష్.

"రాధా! నువ్వు వెళ్ళగానే మీ నాన్నగారితో మన విషయం చెప్పు. ఉత్తరం రాయి. జూన్‌లో మనం అమెరికా వెళ్ళాలి. గుర్తుంది కదూ! మీ నాన్న కాదంటే... నా కోసం నువ్వు... అన్ని వొదులుకొని వచ్చేస్తావు కదూ!" అన్నాడు.

సురేష్ తండ్రిని గుర్తు చేయడంతో రాధ కనురెప్పలు ఆందోళనతో అర్థం కాని భయంతో క్షణంసేపు కొట్టుకున్నాయి.

"ఏయ్! మళ్ళీ మొదటి భయమేనా!" అన్నాడు భుజం మీద చేయి వేస్తూ.

"సురేష్..." అంది వణికే కంఠంతో. ఎందుకో మళ్ళీ సురేష్‌ను ఎప్పుడు తానిక చూడలేనన్న భావం మెదలడంతో అతని చేతిలో మొహం దాచుకొని ఏడ్చింది రాధ.

"ఒహ్... రాధా!" అంటూ ఓదార్చి ధైర్యం చెప్పాడు సురేష్. రైలు కదిలింది. సురేష్‌ను అంత కంతకు దూరం చేస్తూ రైలు పరుగు తీసింది.

కాని రాధ గుండెనిండా, శరీరంలోని ప్రతి అణువులో నిండిన భయం, పిరికితనం క్షణకాలం మరుగుపడ్డా, సురేష్ వెళ్లిపోయాకా విజృంభించాయి. రుక్మిణి జీవితం అర్థంచేసుకున్న తరువాత, రుక్మిణి స్థితి అవగాహన కావడంతో రాధ నిలువునా కంపించిపోయింది.

సత్య పెళ్లిలో విశ్వనాధం స్నేహితుడు మురళి రుక్మిణికి అతి సన్నిహితంగా వచ్చాడు. రెండుసార్లు సత్య యింటికి వెళ్లిన రుక్మిణి, మురళితోపాటు అతని తల్లి ఆదరణ, ఆప్యాయత, అభిమానాన్ని పొందింది. 'మహాలక్ష్మి'లా వుందనుకుంటూ మురిసిపోయిన మురళి తల్లి మాటలకు, "ఈ మహాలక్ష్మి మన యింటికే వస్తుందమ్మా" అంటూ మురళి అన్నప్పుడు, అతని చేతిలో చేయివేసి ప్రమాణం చేసింది రుక్మిణి.

కాని, మురళి వాళ్లది చాలా బీద కుటుంబం. పెళ్లి కెదిగిన ఇద్దరాడపిల్లల పెళ్లి చేసే బాధ్యత అన్నయ్యగా మురళిమీదే వుంది. అతను చేసే టైపిస్టు ఉద్యోగం సంపాదించే జీతమే ఆ యింటికి ఆధారం.

రుక్మిణి అవేం ఆలోచించలేదు. పట్టించుకోలేదు మురళికోసం తానేం చేయాలన్నా, చేయడానికి సిద్ధపడింది.

కాని ... రావుకు ఆ విషయాలు బాగా అవసరమని తిరిగి వచ్చాకా కాని గుర్తించలేదు రుక్మిణి. తిరిగి వచ్చేసాక కాని, తనేం చేయలేనన్న నిజం అర్థం కావడంతోపాటు, ఆ వూళ్లో జరిగిన కొన్ని సంఘటనలు మరింత రుక్మిణి తల వాల్చేలా చేసాయి.

హెడ్మాస్టరుగారమ్మాయి తండ్రిని కాదని, ఎవరో కుర్రాడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఊరంతా ఏకంగా మారి ఆ అమ్మాయి అలా చేసినందుకు హెడ్మాస్టరును కాకుల్లా పొడిచారు. హెడ్మాస్టరు ఉరేసుకు చచ్చిపోయాడు.

మునసబుగారమ్మాయి పెళ్లి కాకముందే తల్లి కావడంతో, కన్నకూతురన్న మమకారంతో, ఆ అమ్మాయినేమీ అనలేని మునసబును అసమర్థుడిగా చేసి, నిందించిన ఆ ఊళ్లో నుండి మునసబు, కూతురును తీసుకొని వెళ్లిపోయాడు. కాని ... ఆ తరువాత తెలిసింది. మునసబు కూతురు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంటే, పసిబిడ్డతో తిరిగి

వచ్చిన మునసబుపై ఎవ్వరూ జాలి చూపలేదు.

పోస్ట్‌మాస్టరుగా రమ్మాయి ప్రేమించి పెళ్ళి చేసుకున్న భర్తతోపాటు అతని దారిద్ర్యాన్ని భరించలేక, మరొకరితో లేచిపోవడం చూసిన రావు, "ఛీ" అంటూ అసహ్యించుకుంటూ, "నా కూతుళ్ళు" అంటూ గర్వపడ్డ క్షణాలు చూసి, రుక్మిణి తన మనసులోని కోరికను, మాటను ... లోపలే సమాధి కట్టేసింది.

మురళిని ప్రేమించి, ఒకనాడు అతని చేతిలో చేయి వేసిన రుక్మిణి అతని చేయిని అందుకోవడానికి ఒక్క అడుగు ముందుకు వేయలేక, తండ్రి నిర్ణయించిన గోపాలాన్ని పెళ్లి చేసుకుంది. మనసు ఒకరికి అర్పించి, మనువు మరొకరితో చేసుకొని, ఎవ్వరికి ఏమీ కాకుండా జీవితాన్ని నరకం చేసుకుంది రుక్మిణి.

గోపాలం మంచివాడే. చదువు, అందం, సంస్కారం ఉన్నవాడే. రుక్మిణిపై అమితంగా అభిమానం పెంచుకున్నాడు. "ఆమె తన భార్య! తన జీవిత భాగస్వామి" అనుకున్న అతనికి నిరాశే మిగిలింది. లోకం దృష్టిలో రుక్మిణి గోపాలం భార్య. కాని ఏనాడు అతనికి భార్య కాలేకపోయింది. రోజులు గడుస్తున్నా, రుక్మిణిలో మార్పు రాలేదు. ఆమెలో రోజు రోజుకు తన జీవితంపట్ల నిర్లిప్తతతోపాటు, గోపాలంమీద అంతులేని కసి, ద్వేషం పెరిగిపోసాగాయి. భర్తకు చేరువకాలేదు సరికదా ప్రతిక్షణం సూటిపోటి మాటలతో అతణ్ని వేధించుకుతినేది.


"మురళి వొట్టి తాగుబోతయ్యాడు రుక్కూ! ఆడపిల్లలను చూస్తేచాలు పిచ్చివాడిలా మారిపోయి వాళ్లను దుయ్యబడతాడు. అతని మాటలు వింటుంటే నిజంగా జాలేస్తుంది. "రేయ్ విశ్వా! ఈ ఆడవాళ్ళ 'ఆడుకునే ఆటబొమ్మలం మనం. విసిరేస్తే పగిలిపోయే దురదృష్టవంతులం. ఒకరిని ప్రేమించి మరొకరిని పెళ్ళాడి ... ఒహ్ బ్రతుకంతా నాటకంగా మార్చుకుంటూ, ప్రతిక్షణం నటించడం అలవాటైపోయింది! నీకో నిజం చెప్పనా! ఆడవాళ్ళు నటించకుండా ఒక్కక్షణం బ్రతుకలేరు." అంటూ వెర్రిగా మాట్లాడుతూ వుంటాడు. అతని మాటలు వింటూ, మీ బావగారు ... ఏమిటోగా అయిపోతారు. అతనెందుకలా అయిపోయాడో పాపం!" అన్న సత్య మాటలకు రుక్మిణి నిలువునా కంపించిపోయింది. నేరస్తురాలిలా తల వాల్చుకుంది. ఆ విషయం తెలిసినప్పటినుండి, రుక్మిణికి, మురళి అలా కావడానికి కారణం తనేకాక, తండ్రి, గోపాలం కూడా నన్న నమ్మకం పెరిగి, తండ్రి నేమీ అనలేక, పెంచుకున్న కసి, ద్వేషాన్ని గోపాలంపై చూపించడం మొదలుపెట్టింది.

ఎంత సంస్కారం వున్నా గోపాలం ఓర్పు, సహనం రుక్మిణిముందు ఓడిపోయాయి. అతనెంతో మంచివాడైనప్పటికి మార్పు అవసరంగా మారింది. అంతే, యింట్లో తీరని అవసరాలు అతను కొనుక్కోవడం ప్రారంభించాడు. ఇంటికి రావడం తగ్గించాడు. తను వివాహితుడనన్న ఒక్క విషయం తప్ప, తనకో భార్య వుందన్న విషయాన్ని మర్చిపోయాడతను. రుక్మిణి చేతులు కాలిపోయాయి. జీవితంలో ఆశలు అనేవి లేకుండా తనెవ్వరికి ఏమీ కాకుండా మిగిలిపోయింది ఒంటరిగా.

"రుక్మిణీ!" బట్టలు సూట్‌కేసులో సర్దుకుంటున్న రుక్మిణి, గోపాలం పిలుపుకు తలెత్తి చూసింది.

"నీతో మాట్లాడాలి!" అంటున్న భర్తవంక విసుగ్గా చూసింది రుక్మిణి.

"నిన్ను పెళ్లి చేసుకోవడంలో నేను చేసిన తప్పేమిటో, నాకు యింతవరకు ఎంత ఆలోచించినా తెలీడంలేదు. పెళ్లయిన నాటినుండి నిన్ను నేను



ప్రశ్నావళి —కె. రామలక్ష్మి

డి. జి. ఎస్. రామఘర్

సినిమాల్లో చూసేవి, కథల్లో చదివేవి కొన్ని సంఘటనలు వాస్తవానికి దూరంగా వున్నాయని తోసిపారేస్తాం. కాని కొన్ని సమయాల్లో అవే నిజ జీవితంలో ఎదురయ్యేసరికి ఎలాంటి భావన కల్గుతుంది ?

★ సరిగ్గా సినిమాల్లోలా జరిగిందోయ్, అంటూ చెప్పే స్నేహితు లున్న నాకు — యిదేం కొత్తగా లేదు !

ఎ. ఏ. ఆర్. కలకత్తా

మనిషి మనిషిలా సమాజంలో మెలగాలంటే ?

★ ముందు తను — మనిషిలా ప్రవర్తించాలి. పబ్లిక్ ముఖం వేరు — ప్రయివేటు ముఖం వేరు — అనే ద్వంద్వ తత్వాలకి స్వస్తి చెప్పాలి.

ఆడదానికి అన్ని విధములైన అధికారం ఎందుకు ?

★ మీ మగవారి కెందుకో — అందుకే...

వి. వి. ఆర్. విజయవాడ

మీరు చాలా చమత్కారంగా మాట్లాడుతారని వినికిడి? నిజమేనా?

★ మావారిని అడిగి చూడండి "అడపా తడపా ఆవిడగారిని ఆవహించే మౌనమే ఆమె సంభాషణా చాతుర్యంలో కలికితురాయి" అంటారు !!

ఎన్. ఎస్. వి ఆర్. ఆముదాలవలస

మన ప్రభుత్వంవారు కో—ఎద్యుకేషన్ పెట్టడంలో వారి ఉద్దేశ్యం ఏమిటి ? ఏదైనా ప్రయోజనం వుంటుందా ?

★ జూలో జంతువుల్లా ఒకళ్ల నొకళ్లు చూస్తూ కూర్చోకుండా వుండాలంటే — అబ్బాయిలూ అమ్మాయిలూ కలిసి చదువుకోవడం—ఒక్కటే దారి. సెక్సు సెగ్రిగేషన్ చాలా ఆటవిక దృక్పథం — ఒకరి మీద ఒకరికి గౌరవం పెరగాలంటే, ఒకరి కొకరు మనిషిని మనిషి చూసుకున్నట్టు చూసుకోవాలంటే కలిసిమెలసి వుండడం — అవసరం.

ఎస్. ఎస్. ఎమ్మిగనూరు

ఒక స్నేహితుడు 'నువ్వు లక్షాధికారి వైనట్టు కలొచ్చింది' అన్నాడు. ఇంకో స్నేహితుడు 'ఒరే నువ్వు చచ్చి పోయినట్టు కలొచ్చింది' అన్నాడు. మరి నే నేమౌతానండీ !

★ ఈసరికి అటో యిటో తేలిపోయి — వుండాలే !!

సి. హెచ్. ఆర్. సికింద్రాబాదు

మీరెన్నయినా చెప్పండి రామలక్ష్మి గారు, రోజు కొక్కసారయినా నా భార్యను తన్నకపోతే నా మనసు బాగుండదు.

★ మీరు రోగగ్రస్తుల్లా తోస్తున్నారు. మానసిక శాస్త్రజ్ఞుని నెవరినేనా తక్షణం సంప్రదించండి !

వి. ఎస్. ఆర్. మంగళహాడ్

తప్పులుచేసి, పశ్చాత్తాపపడిన మనిషిని ఈ సమాజం మారనివ్వకుండా తప్పులు చెయ్యడానికే ప్రోత్సహిస్తుంది ఎందుకు ?

★ మీరు మరీ సినిమా సిట్యుయేషన్ చెప్తున్నారు సార్. లాభ సాటిగా వుండే తప్పులే ఒప్పులని సరి పెట్టుకుంటుంది — మానవ తత్వం. దానికి సమాజాన్ని అడ్డువేస్తారెందుకు మీరు ?

ఇ. ఎస్. ఆర్. సూళ్ళూరుపేట

మగవాడి తత్వాన్ని, ఆడదాని మనసుని తెలుసుకోవడం అసాధ్యం...

★ మగవాడి తత్వానికి స్వార్థం ప్రాతిపదిక. ఆడదాని మనస్సుకి హృదయం ప్రాతిపదిక. అందుకే — ఆ తేడా !

జి. వి. ఆర్. హోసూరు

సంఘంలో మనిషికి వున్న విలువ ఏమిటి ?

★ సంఘంలో మనిషి తనకేం విలువ యిచ్చుకుంటే — అంతా అదే విలువ నిర్ణయిస్తారు.

జి. వి. ఆర్. హైద్రాబాదు

ఏమండీ మగవాళ్లను లొంగతీసుకోవడం ఎలా ?

★ ఇదివరలో పరిమళా సోమేశ్వర్ రాసింది సార్—చదవలేదా ? ... త్రూ సెక్సు అండ్ ఫుడ్—దగ్గిరదారి...సుఖానికి, సుష్టయిన భోజనానికీ లొంగని మగవాడు వుండడు !

అర్థం చేసుకోలేకపోయాను. ఈ యింట్లో నువ్వు అడుగు పెట్టిన నాటినుండి ఇద్దరం కలిసి వుంటున్నా, మానసికంగా ఒకరినొకరం అర్థం చేసుకోలేకపోయాం. నా నీడే కాదు, నాతో గడపా లన్న ప్రతి క్షణం నువ్వు బాధపడ్డం గమనించాను నేను. నీ బాధకు నే నెంతవరకు బాధ్యుణ్ణో నాకు తెలీదు."

"నాలోని సహనం చచ్చిపోయింది రుక్మిణీ ! అందుకే భర్తగా నువ్వు నన్ను గౌరవించకపోయినా అసహ్యించుకుంటూ, ద్వేషించడం నేను భరించ లేను."

"ఇదంతా మీరు నా కెందుకు చెబుతున్నారిప్పుడు ?" అంది రుక్మిణి.

"ఎందుకంటె — నువ్వు వెళ్ళిపోతున్నావు కాబట్టి." అతని మాటలకు రుక్మిణి ఆందోళనగా తలెత్తింది.

"నేను మళ్ళీ వస్తాను !" అంది భయంగా చూస్తూ. గోపాలం చిన్నగా నవ్వాడు.

"నీ మనసులో ఏముందో నాకు తెలీదు రుక్మిణీ! కాని... నీ మనసును చంపుకొని, ఈ జీవితంతో రాజీ పడకు రుక్మిణీ ? బ్రతుకంతా నిన్ను నువ్వు వంచించుకుంటూ, నన్ను వంచించాలని చూడకు ! నాకు తెలుసు. నీకు ఇష్టం లేకున్నా, మీ నాన్న కోసం, నువ్వీ యింటికి తిరిగి వస్తావు. యిలాంటి వంచన బ్రతుకు బ్రతుకుతావ్... కాని... నేను మనిషిని. నాలో కోరికలు, ఆశలు వున్నాయ్. నన్ను బలహీనుణ్ణి చేసే క్షణాలు వున్నాయ్. అలాంటి వాటికి అతీతంగా నే నుండలేను. అందుకే..." అంటూ ఆగిపోయాడు. రుక్మిణి భయంగా చూసింది.

అన్నపూర్ణ

"అందుకే ఈసారి నువ్వు ఈ యింటికి యిల్లాలిగానే కాదు, నాకు భార్యగా, నా జీవితాన్ని పంచుకునే తోడుగా తిరిగి రావాలి. అలా నీ కిష్టం లేకపోతే — ఈ యింటి తలుపులు నీ గురించి శాశ్వతంగా మూసుకుంటాయ్ ! నువ్వు వచ్చినా...నీ కోసం ఈ యింట్లో ఎవరు వుండరు. కోర్టు ద్వారా..."

"లేదు... నేను తిరిగి వస్తాను. ఇది నా యిల్లు... నే నీ యింటి కోడలని..." అంది రుక్మిణి.

"ఈ యింటి కోడలిగా హక్కుతోపాటు బాధ్యతలు, నిర్వర్తించాలి రుక్మిణీ ! నీ అభిప్రాయం తెలుపుతూ ముందుగా ఉత్తరం రాయి." అంటూ గదిలో నుండి వెళ్ళిపోయాడు గోపాలం.

"రాధా! నేను రాను. నాకేదో భయంగా వుంది. మీ బావగారి ధోరణి చూస్తుంటే — బహుశా ఈ ఇంటినుంచి నేను అడుగు బయట పెడితే మళ్లీ తిరిగివచ్చే అవకాశం వుండదేమో ! ఈ యింటికి శాశ్వతంగా దూరం అయిపోతాను." అంది.

రుక్మిణి చెప్పిన విషయం విన్న రాధ ఒంటరిగానే బయలుదేరింది.

19

"అత్తయ్యను కలుసుకున్నావా ? ఎలావుంది ? మాష్టారు బావున్నారా ?" రాధ ప్రశ్నకు నీళ్ళ నిండిన కళ్లతో జవాబు చెప్పింది భాను.

"అత్తయ్య, మాష్టారు ఊళ్లో లేరు అక్కయ్యా ! ఈమధ్య మాస్టారు ఆరోగ్యం అంతగా బావుండడంలేదుట. స్కూల్‌కు సెలవు లివ్వగానే అలా ఊళ్లు తిరగడానికి వెళ్లారట. కాస్త గాలి మార్పుతోపాటు ... మాస్టారు ఆరోగ్యం బావు పడాలని..."

"పోనీలె భానూ ! స్కూల్స్ తెరిచాకా వెళ్దాం" అంది రాధ.

"మీ స్నేహితురాలి పెళ్లి బాగా జరిగిందా తల్లీ !" తండ్రి ప్రశ్నకు, రాధ తండ్రితో తను వెంట రానందులకు అలా అని చెప్పిందనుకుంటూ, "ఊఁ" అంది భాను.

"బావగారు బావున్నారా అక్కయ్యా !" అంది భాను, నిండుగా కన్పిస్తున్న సత్యను చూస్తూ.


"ఊఁ..." అంది.

"బావగారి స్నేహితుడు బావున్నాడా ?" భాను ప్రశ్నకు కలవరపాటును కప్పిపుచ్చుకుంటూ, "నా దురదృష్టం ఏమిటోకాని భానూ ! నువ్వు వచ్చిన ఆ రెండురోజులు ఆ స్నేహితుడు మీ బావగారినలా రాకుండా చేసాడు. ఆ తరువాత ఆయన ఐదింటికే యింటికి వచ్చారు. పాపం, భోజనానికి ఎంత యిబ్బందిపడుతున్నారో ఏమిటో ?" అంది.

సత్య చెబుతున్న ఆ పచ్చి అబద్ధాన్ని వింటూ, "తనను తాను మరపించి కేవలం తానొక్కటి గుర్తుండేలా చేసే శక్తి ఒక్క వ్యసనానికి వున్నప్పుడు, ఆకలి ఎలా వేస్తుంది ? భోజనానికి కలిగే యిబ్బంది ఏమిటి ?" అనుకుంది భాను, విశ్వనాధాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ.

ఆ రోజు ఉదయాన్నే విశ్వనాథం వచ్చాడు. సాయంత్రమే తిరిగి వెళ్ళిపోవా లంటున్న విశ్వనాథం ఎందుకు వచ్చాడో అర్థం కాలేదు. రావు మాత్రం, "సత్య వచ్చి పది రోజులు కావొస్తుంది కదూ !" అంటూ, సత్య అదృష్టాన్ని చూసి పొంగిపోతూ, గోపాలాన్ని వొదిలి రాలేనంటూ రుక్మిణి రాధతో కబురు పంపించడం గుర్తుకు తెచ్చుకొని "వాళ్ళ

(29వ పేజీ చూడండి)


విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.
అచ్చమైన
మేలిరకం పొగాకుల
పరిమళము కమ్మదనం
అనుభవించండి.
CHARMINAR
THE VAZIR SULTAN
TOBACCO CO. LTD.
HYDERABAD
55*
పైసలకు
10
వి.ఎస్.టి తయారీ
భారత దేశపు అత్యధికంగా అమ్ముడుబోయే సిగరెట్!



"కొత్త కాపురం"లో...



దేవుడు చేసిన పెళ్ళిలో...

రాము - సోము

యస్. పి. ఫిలిమ్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న చిత్రానికి ఈ పేరు యిడినట్టు కథకుడు బి. వి. ప్రసాద్ చెప్పారు. ఈ చిత్రానికి దర్శకుడు కూడా ఆయనే.

రాముగా రంగనాథ్, సోముగా గిరిబాబు నటిస్తున్న ఈ చిత్రం షూటింగు మదరాసులోని ఒక పెద్ద భవంతిలో ఆరంభమైంది. డాక్టర్. బి.ఎన్. రెడ్డి స్విచ్ ఆన్‌చెయ్యి, పి. పుల్లయ్య క్లాప్ కొట్టారు. ఈ చిత్రానికి గోపీ మాటలను, పూర్ణ చంద్రరావు సంగీతాన్ని, కుదరవల్లి కళను, పి.ఎన్. ప్రకాష్ ఛాయను, వే లా యు ధ ం కూర్పును చేపట్టారు.


స్టుడియో ప్రమేయం లేకుండా తయారవుతున్న ఈ చిత్రాన్ని వై. సుబ్బారావు, కె. వి. పి. చవుదరి నిర్మిస్తున్నారు.

"నీడలేని ఆడది" చిత్రం ద్వారా పరిశ్రమలో, ప్రజలలో పలుకుబడిని సంపాదించిన ప్రభకు ఇందులో లభించిన పాత్ర కూడా ప్రజలకు దగ్గరయ్యేదిగా వున్నది. సహాయ పాత్రలను రేలంగి, కె. వి. చలం, రమాప్రభ, సుకుమారి పోషిస్తున్నారు.

రెండు మాసాలలో "రాము—సోము" చిత్రాన్ని పూర్తిచేసి ప్రజలముందు వుంచడానికి నిర్మాతలు ప్లాను చేశారు.

డాక్టర్ శ్రీదేవిగా కృష్ణ!

రంగనాయకమ్మ రచించిన "బలిపీఠం" నవల



మమత

చెరుకుమిల్లి భాస్కరరావు

మెట్లమీద చప్పుడైతే తలెత్తి చూసింది కనకదుర్గ. ఎవ్వరూ కనపడలేదు. ముప్ఫై ఎనిమిది మెట్లూ ఎక్కి మూడో అంతస్తు వరకూ వచ్చిన వ్యక్తి లోపలికు రాకుండా వుంటారా? అందులోనూ చురచురలాడే ఎండ. వచ్చిన వ్యక్తి ఎవరో లోపలికి ఎలాగూ వస్తారని తిరిగి రొట్టెల పీటను ముందుకు లాక్కుంది. కలిపిన పిండిని వుండలుచేసి అప్పుడే పక్కన పెట్టింది. ఇంతట్లో చప్పుడైంది, మెట్లదగ్గర. కాని ఎంతసేపటికీ ఎవ్వరూ లోపలికి రాకపోవడం ఆమెకు ఆశ్చర్యాన్నే కలిగించింది.

కుర్రాడు రెండు చేతులతోనూ పుల్లల్ని జరుపుతూ పేము కుర్చీని అల్లుకుపోతున్నాడు. పట్టుమంటే పదేళ్ళుకూడా లేవు. కాని, చక్కని పనితనం. చిన్నకుర్రాడు. చూడముచ్చటగా వున్నాడు. అందమైన ముఖం. కాని, ఆ ముఖంలోనే ఒక విధమైన దైన్యం, నైరాశ్యం. అభమూ, శుభమూ ఎరుగని ఆ పసివాడి ముఖంలో భావాల్ని చదువుతూనే కనకదుర్గ రొట్టెలు చేయసాగింది.

"అమ్మగారూ!"

"ఏం బాబూ!" చేతిలోని రొట్టెను పెనం మీద వేస్తూ అడిగింది కనకదుర్గ.

"మంచినీళ్ళు తాగివస్తానండి. తాగేసి వచ్చి మళ్ళీ అల్లేస్తానండి. ఇప్పుడే వచ్చేస్తానండి."

బతిమాలుకుంటున్నట్టుంది, ఆ కుర్రాడి స్వరం. జయపురంలో తాతగారింట్లో వుండి చదువుకుంటున్న తన కొడుకు కళ్ళముందు మెదిలాడు ఒక్కసారి. వాడికీ సుమారు పదేళ్ళుంటాయి. ఎలావున్నాడో ఏమో! కనకదుర్గ కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి. చీరకొంగుతో ఒక్కసారి కళ్ళను ఒత్తుకుంది.

"లేదండమ్మగారూ! వెళ్ళనండి. పని పూర్తి చేసిన తర్వాతనే ఏకంగా వెళ్ళిపోతాన్లెండి."

బడిపంతులు ముందు హోం వర్కు చేయని కుర్రాడు సంజాయిషీ చెప్పుకుంటున్నట్టుగా అనిపించింది. ఆమె దండిస్తుందని ఆ కుర్రాడు భయపడుతున్నట్టు గ్రహించింది.

"మంచినీళ్ళు కావాలా?"

"అక్కర్లేదండి. దాహం వేయటం లేదండి."

"మరి, ఇప్పుడేకదరా, వెళ్ళి తాగివస్తానన్నావు?"

"అప్పుడైతే వేసిందండి. ఇప్పుడు పోయిందండి."

ఆ కుర్రాడిలోని అమాయకత్వం ఆమెలోని మనిషిని కదిలించింది. చేతిలో అట్లకాడతో చటుక్కున లేచింది, కనకదుర్గ.

"లేదండమ్మగారూ! వెళ్ళనండి. నన్నేం చేయకండి."

ఆ కుర్రాడిలో భయంతోపాటు పెల్లుబుకుతున్న ఏడుపుకు కారణం కనకదుర్గ ఊహకందలేదు. చటుక్కున చేతిలోని అట్లకాడ కింద పారేసింది. గబగబా గది మూలకు వెళ్ళి, నీళ్ళకూజా, స్టీలు గ్లాసు తీసుకువచ్చింది. కాని, స్టీలు గ్లాసుతో ఆ కుర్రాడికి నీళ్ళివ్వడానికి ఆమెలోని అహం అడ్డువచ్చింది. బయట గూట్లో వున్న ప్లాస్టిక్ గ్లాసు తెచ్చి కడిగి, నీళ్ళుపోసి ఆ కుర్రాడికి అందించింది. నీళ్ళు చల్లగా వున్నాయేమో, వాడు వరసగా నాలుగు గ్లాసులు తాగేశాడు.

పాపం, చిన్న వయసు. గంటన్నరనుంచి ఎండలో కూర్చుని కుర్చీ అల్లుతున్నాడు. కాని, తనకు ఆ విషయమే అంతవరకూ స్ఫురించలేదు. తన పొరపాటుకు ఎంతగానో నొచ్చుకుంది కనకదుర్గ. వాడు అల్లుతున్న కుర్చీని తెచ్చి, తన గదిలో నీడలో పెట్టింది.

"అల్లేస్తానండి అమ్మగారూ! యిలా యివ్వండి త్వరగానే పూర్తి చేసేస్తానండి."

ఆ కుర్రాడు కుర్చీని తీసుకోబోయాడు.

"వెర్రి నాగన్నా! ఎండగా లేదరా అక్కడ? చూడు, చెమటలు ఎలా పోస్తున్నాయో! ఇలా వచ్చి నీడలో కూర్చుని అల్లుదు గానిలే"

కుర్రాడు మరి మాట్లాడకుండా నీడలోకి వచ్చి కుర్చీ అల్లిక మొదలెట్టాడు.

"ఇప్పుడు చెప్పరా! ఇందాకా ఎందుకలా, భయం భయంగా ఏడ్చినంత పని చేశావు."

"ఊరికేనండి."

"ఊరికే ఎవరైనా ఏడుస్తారరా?"

"మిమ్మల్ని చూస్తే నాకు భయం వేసిందండి, వాత పెడతారేమో నని."

"నేను నీ కళ్ళ కంత భయంకరంగా ఉన్నానా?"

"లేదండి. కాని మిమ్మల్ని చూస్తుంటే మా అమ్మ జ్ఞాపకానికి వచ్చిందండి."

అలాంటి దేదో జరిగే ఉంటుం దనుకుంది కనకదుర్గ. అందుకే రెట్టించింది, "అసలేం జరిగిందో చెప్పు?" అని.

రంగుల చిత్రంగా రూపం అందుకుంటుందికదూ! ఈ చిత్రంలో నాయకుడు భాస్కరరావుగా శోభన్, నాయిక అరుణగా శారద నటిస్తున్న వార్తను పాఠకులకు తెలిపియున్నాను.

ఈ చిత్రంలో డాక్టర్. శ్రీదేవిగా కృష్ణకుమారి, డాక్టర్ రాధాపతిగా సత్యనారాయణ. జగదంబగా హేమలత, సీతమ్మగా నిర్మల, జేమ్స్‌గా రాజబాబు, అమలగా రోజారమణి ఎన్నికయ్యారు.

వై. సునీల్‌చవుదరి నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే సంక్రాంతినాడు ప్రజలను దర్శించడానికి ప్రయత్నిస్తుంది. ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, రామ్‌చవుదరి ఛాయాగ్రహణాన్ని చేపటారు.

విశాఖపట్నం, విజయవాడ రేడియో కేంద్రాల నుండి ఈ చిత్రం తాలూకు రెండు పాటలు ప్రసారమయ్యాయి "కుశలమా" పాట శ్రోతలకు నచ్చినట్టు వార్తలొచ్చాయి

శోభన్‌తో చిత్రాలు!

ప్రతి సంవత్సరం శోభన్‌బాబుతో ఒక రంగుల చిత్రాన్ని నిర్మించడానికి నిశ్చయించినట్టు రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత వై. సునీల్‌చవుదరి చెప్పారు.

"బలిపీఠం" నవలను అనేకసార్లు చదివిన వాళ్లు నాయికా నాయకుల ఎన్నిక సమంజసంగా వున్నట్టు నిర్మాతకు ఉత్తరాలు రాస్తున్నారట.

నృత్య కళ్యాణి

కూచిపూడి నృత్య అభినయంలో నిష్ణాత అని

"నోము"లో... ★ "దీక్ష"లో...





"ఆ వేళ రాత్రి మా అయ్య బాగా తాగి వచ్చాడండి. మా అమ్మని చితకబాదేడు. అందుకని మా అమ్మ అన్నం వండకుండా ఏడుస్తూ కూర్చుంది. నాకేమో భయం వేసింది. అందుకని బయటికి వెళ్లిపోయాను. బాగా ఆకలిగా ఉంటే, ఒక హోటలు ముందు నిలబడ్డాను. అక్కడ, వాళ్లు తిని పారేసిన ఆకులు కనబడ్డాయి. వాటిలోంచి కొంత అన్నాన్ని కూరనూ ఏరుకుని ఇంటికి తెచ్చుకున్నాను. అరుగు మీద కూర్చుని తింటూంటే అమ్మ చూసింది. గబగబా వచ్చి, నా చేతిలోని ఆకును లాగిపారేసింది. 'ఉంటే తినాలి, లేకపోతే మానాలి, కాని, ఎంగిలి కూడు ఏరుకు తెచ్చుకుని తింటావా' అని నన్ను వాలుగు వాయించింది. కోపం పట్టలేక, గరిటె కాలేసి తెచ్చి, నా వంటి మీద వాత పెట్టిందండి. చూడండమ్మగారూ."

పొట్టి నిక్కరు పైకి లాగి, తొడలో వాళ్లమ్మ పెట్టిన వాతను చూపించాడు ఆ కుర్రాడు.

కనకదుర్గ హృదయం ద్రవించింది.

"అమ్మో, ఎంత వాతో!" అంది తనకు తెలియకుండానే.

"మీ అమ్మేం చేస్తుందిరా?"

"పగలంతా రాళ్లు కొడుతుందండి. రాత్రి అయ్యేసరికి మా అయ్య చేతిలో దెబ్బలు తింటుందండి."

"మరి, మీ అయ్య?"

"ఎప్పుడూ తాగుతూంటాడండి. మా అయ్యకి మతిమరుపు ఎక్కువ. పనెవరిస్తారు చెప్పండి? ఒకసారి, సారా సీసా అనుకుని, సీసాడు కిరసనాయిలూ తాగేశాడండి. రుచి బాగా లేదని, ఆ సీసాను కూడా నేలకేసి కొట్టేశాడండి."

"మరి, మీ ఇల్లు గడవడం ఎలాగ?"

"రాళ్లు కొట్టి మా అమ్మ డబ్బులు తెస్తుంది. ఇలాగే, కుర్చీలూ, బుట్టలూ నేసి నేను కొంత తెస్తానండి. దాంతోనే మా అమ్మ ఇల్లు గడుపుతుందండి."

"మరి, మీ అయ్యకు తాగుడుకు డబ్బెక్కడిది?"

"మా అమ్మను తన్ని లాక్కుపోతూంటాడండి. అందుకే మా అమ్మ డబ్బుల్ని ఎప్పుడూ పాతరలో దాస్తూ ఉంటుందండి. మా అయ్య పట్టుకుపోగా మిగిలిన డబ్బులు ఏమైనా ఉంటే వంట వండుతుందండి. లేకపోతే కుళాయి కింద నీళ్లు తాగి పడుకుంటామండి."

"నీకు ఆకలెయ్యదూ?"

"వేస్తుందనుకోండి, కాని అలవాటైపోయిందండి. ఒకోసారి కుళాయిలు లేకపోతే మాకు ఆ నీళ్లు కూడా దొరకవండి. అందరికీ మా మీద కసి. అందుకనే కుళాయిల వాళ్లుకూడా త్వరగా కట్టేస్తారు."

"ఇవ్వాళ పొద్దున్న ఏం తిని వచ్చావు?"

"ఇంట్లో ఏమీ లేదండి. అందుకని అలాగే వచ్చేశాను. మీరు మంచినీళ్లిచ్చారుగా? ఇంక ఆకలేయదండి."

"పోనీ, నేను పెడతాను తింటావా?" రొట్టెల పెనం కుంపటి మీదనుంచి దింపుతూ అడిగింది కనకదుర్గ.

"వద్దండి. మా అమ్మకు తెలిస్తే చంపేస్తుంది."

అవును. అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తిననివ్వదు. కొందరి బతుకులే అంత. రొట్టెలు చేసిందన్న మాటేగాని, తినడానికి మనసు పుట్టలేదు కనకదుర్గకి. చేసిన రొట్టెలన్నీ స్టీలు పళ్లెంలో సగం ఇటు, సగం అటుగాను సర్దింది. మధ్యలో కూర వేసింది.

"తిందాం రా" పిలిచింది ఆ కుర్రాణ్ణి.

నిజానికి ఆ కుర్రాడికి రొట్టెల్ని చూస్తూంటే నోరూరినా, అడుగు ముందుకు వెయ్యలేదు. తనే ఆ కుర్రాణ్ణి భుజం మీద చెయ్యి వేసి తీసుకువచ్చి, దగ్గర కూర్చోపెట్టుకుంది. ఒక రొట్టెను తుంపి, కూర అద్ది, వాడి నోటికి అందించింది. భయపడుతూనే వాడు దాన్ని తిన్నాడు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి పళ్లెంలో ఉన్న రొట్టెల్ని పూర్తి చేసేశారు.

ఆ క్షణంలో దుర్గకు ఆ కుర్రాడు పరాయివాడన్న భావనే రాలేదు. ఇంతకు ముందు స్టీలు గ్లాసుతో నీళ్లివ్వడానికి వెనుకాడిన కనకదుర్గ ఇప్పుడు తన సరసన కూర్చోబెట్టుకుని తన కంచంలోనే తినిపించింది. ఆ కుర్రాడిలో నిజంగా తన కొడుకును చూసుకుంది. కనకదుర్గలోని మాతృత్వం తనకు తెలియకుండానే బయటపడింది.

ఆ కుర్రాడు మాత్రం తన పని పూర్తి చేసుకుని, కూలి తీసుకుని వెళ్లిపోయాడు, తిరిగి ముఖం చూపించకుండా.

సినిమా



"ఆది మానవులు"లో విజయచౌదరి

పేరు గడించిన చిరంజీవి కళ్యాణి తను నేర్చుకొన్న విద్యను పదిమందికి పంచిపెట్టడం కోసం "నృత్య కళ్యాణి" ని స్థాపించింది. ప్రసిద్ధ గాయకుడు బాల మురళీకృష్ణ అంకురార్పణ చెయ్య, కళా వాచస్పతి జగ్గయ్య శ్రీకారం చుట్ట, పేకేటి వుపోద్ఘాతంతో యీ పాఠశాల ఆవిర్భవించింది.

ఈ నృత్యశాల ద్వారా ఏదో పెద్దగా ధనార్జన చెయ్యొచ్చు అనెడి పేరాశ యీామెకు లేదు. తనకు భగవంతు డిచ్చిన విద్యా ధనాన్ని నేర్పగోరు కళా ప్రియులకు సద్వినియోగం చెయ్యడమే తన ధ్యేయంగా పెట్టుకొన్నట్టు, యీామె మంచిని కోరే రామన్ చెప్పగా తెలిసింది.

రాజశ్రీ వేగం !

ఈమధ్య అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైసెస్ వారి "ఊర్వశి" వర్ణ చిత్రం తాలుకు కొన్ని పాటలను చూశాను. నే చూచిన అన్ని పాటలలో చక్రవర్తి చాతుర్యం అగుపించింది.

ఒక పాటను రాజశ్రీ, గిరిబాబుపై చిత్రీకరించారు. రాజశ్రీలో యింకా పరువపు పొంగు చల్లారలేదు అనిపించింది. ఆమెలోని వేగం యువకుల గుండెలలో మధురసం చిలికించగలదు అనిపించింది. వ్యాంప్ పాత్రలకు రాజశ్రీ పనికొస్తుంది అనిపించింది.

"ఊర్వశి"గా రెండుసార్లు పట్టాన్ని పొందిన శారద నటిస్తున్నది. నల్లమ్మాయిగా నటించే సమయాన గిరిబాబు నాధుడయితే, తెల్లమ్మాయిగా నటించే తరుణాన సంజీవకుమార్ భర్త అయ్యాడు. ఇందులో సత్యనారాయణ, రాజబాబు, అల్లురామలింగయ్య, పుష్పలత ముఖ్య తారాగణం.

కథను క్రాంతికుమార్ వ్రాశారు. మాటలను సత్యానంద్, ఛాయను భాస్కరరావు, కళను కుదరవల్లి నిర్వహించారు.

"మేము మనుషులమే" చిత్రాన్ని జనరంజకంగా తీసిన కె. బాపయ్య ఊర్వశిని జనాకర్షణీయంగా రూపొందించారు. ఈ చిత్రానికి పి. రాఘవరావు నిర్మాత.

అక్కకు చెల్లెలు అడ్డమా?

గుమ్మడి ఒక మధ్యతరగతి కుటుంబీకుడు. ఆయనకు ముగ్గురు అమ్మాయిలు. మొదటి అమ్మాయి పేరు వరలక్ష్మి హైందవ సాంప్రదాయానికి ప్రతిరూపం. రెండవ అమ్మాయి పేరు ప్రమీల. నాగరికతా వ్యామోహం గొన్న వనిత. మూడవ అమ్మాయి పేరు రోజారమణి.

వరలక్ష్మిని చూడడానికి వచ్చే ప్రతి వరుడు ప్రమీలను చేసుకొంటాననడం, మొదటమ్మాయి పెండ్లి జరుగకుండాపోవడం ఆ యింట్లో పరిపాటై పోయింది.

ప్రమీల ఒక చిట్ కంపెనీలో చేరి, యజమాని కృష్ణంరాజును ప్రేమించింది. మొదటమ్మాయికి గాకుండా, రెండవదానికి పెండ్లి చెయ్యనంటాడు గుమ్మడి.

తను ధైర్యంచేసి, అవిటి వంటమనిషిని భర్తగా స్వీకరించి యింటికి వచ్చింది. తండ్రి లబో దిబో మని అరిచాడు.

అక్క పెండ్లికి నువ్వే అడ్డం అంటూ చెల్లెల్ని నానా చీవాట్లు పెట్టాడు తండ్రి గుమ్మడి. ఈ వుదంతం మధు పిక్చర్స్ వారి "ఇంటికోడలు" చిత్రంలో అగుపిస్తుంది. పి. మల్లికార్జునరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి పి. లక్ష్మీదీపక్ దర్శకుడు. జమిందారుగా ఎస్వీరంగారావు, అతడి అర్ధాంగిగా ఎస్వరలక్ష్మి, అవిటి వంటమనిషిగా చంద్రమోహన్ నటిస్తున్నారు.

శ్రీ అయ్యప్ప ప్రొడక్షన్స్!

కొత్తగా వెలసిన చిత్ర నిర్మాణ సంస్థ. దీనిని ఎం. ఎ. రెడ్డి నెలకొల్పారు. ఈయన శ్రీ రమణ చిత్రలో చాలాకాలం పని చేశారు. చలం నమ్మకానికి పాత్రమైన వ్యక్తి.

శారద, విజయనిర్మల

ఎం. ఎ. రెడ్డి చాలా తెలివైనవాడు గాబట్టి శివాజీ నటించిన "జ్ఞానవొలి" చిత్రాన్ని తెలుగులోకి అనువాదం చెయ్యడానికి పూనుకొన్నాడు. ఈ చిత్రంలో శారద, విజయనిర్మల ముఖ్య పాత్రలను పోషించారు.

తమిళంలో వందరోజులు ఆడింది. పేరు, డబ్బుతోపాటు అవార్డులుకూడా ఆర్జించింది. ఈ చిత్రానికి రాజశ్రీ రచనను, సత్యం సంగీతాన్ని, కె. ఎస్. ఆర్. దాసు కూర్పును నిర్వహిస్తున్నారు.

ఈ డబ్బింగ్ సినిమా విడుదల కాగానే, ఒక తెలుగు చిత్రాన్ని ఆంధ్రదేశంలో కొత్త నటీనటులతో నిర్మించే ప్లాను రెడ్డికి వున్నట్టు తెలుస్తూంది.

మదరాసులో తెలుగు చిత్రాల థియేటరు

మదరాసు మహా నగరంలో ప్రత్యేకంగా తెలుగు చిత్రాల ప్రదర్శనకు "సుందరం" థియేటరును కేటాయించిన మన వెంకటగిరి రాజాగారిని ప్రతి వ్యక్తి అభినందిస్తున్నారు.

వెయ్యి దీపాల సంధికి దగ్గర్లో వెలసి యున్న "సుందరం" థియేటరులో తెలుగు సినిమాలు మాత్రమే ప్రదర్శింపబడుతూ వున్నాయి. "వీనా, మంచివాడు" చిత్రాలకు వసూళ్ళు కూడా ఆశాజనకంగా వచ్చినట్టు ప్రసన్న లక్ష్మి డిస్ట్రిబ్యూటరు చెప్పారు.

"మంచివాడు" చిత్రం యిక్కడ అర్ధ శత దినోత్సవం జరుపుకోవడం విశేషం కాదా? మదరాసులో ఒక తెలుగు చిత్రం అర్ధ వంద రోజులు ఆడడం ఎంత గొప్ప విషయం.

అందరికీ అందుబాటులో యీ థియేటరు వున్నది. పారిస్, మింటువాసులకు, మైలాపూర్, తిరువల్లిక్కేణి నివాసులకు, మాంబళం, కోడంబాకం ప్రజలకు అందుబాటులో అమరిన సుందరం థియేటరు సుందర ఆకృతిని కలిగియున్నది. ఏర్‌కండిషన్డ్ చెయ్యబడి యున్నది.

తెలుగువాళ్ల కోసం యింత అందమైన థియేటర్‌ను నిర్మించిన రాజావారికి శుభ మగుగాక!

"తిరపతి"లో రాజబాబు



పాము విజయం ముంగిస పలాయనం

చంద్రకళ ఆరాధించే పామును ఆమె భర్త రామకృష్ణ అకారణంగా ద్వేషించేవాడు. ఏ పామునయితే కాల్చి చంపా లనుకునేవాడో, అదే పాము తన భక్తురాలి భర్తను దుర్మార్గుల బారినుండి కాపాడింది.

మేనేజరు శరత్‌బాబు, అతగాడి చెల్లెలు జయసుధ రామకృష్ణను చంపడానికి చేసిన ప్రయత్నం వృధా చేసిన నాగుపామును ముంగిసతో చంపించడానికి రామకృష్ణ అన్నయ్య జంకడాయె.

ముంగిసను పాము ఢీకొనింది. రెండింటి మధ్య యుద్ధం వుధృతంగా జరిగింది. పాము ధాటికి ఆగలేక, ముంగిస పలాయనం చిత్తగించింది.

తన యజమాని ప్రాణం తీయడానికి సాహసించిన శశికుమార్‌ను వెంటాడి కాటేసింది. ఇలాంటి మంచి పనులు చేసే పామును దుష్ట జంతువు అనడం భావ్యమా ?

చంద్రకళ చేసిన శుక్రవార వ్రతం ఎంత మంచిదో చూశారా ? నమ్మిన భక్తులను అనుక్షణం కాపాడే నాగదేవతను అర్చించిన యెడల మాంగల్య భాగ్యం గట్టిగా వుంటుంది.

పాము నోము చేసిన చంద్రకళ జీవిత కథను ఎ. వి. ఎమ్. వారు రంగులలో రమణీయంగా రూపొందించిన చిత్రాన్ని త్వరలో చూస్తారుగా. ఈ చిత్రానికి పట్టు దర్శకుడు. మురుగన్, కుమరన్, శరవణన్ నిర్మాతలు.

మంజుల మంచి నటి

మొన్నీమధ్య జగపతి పిక్చర్స్‌వారి "మంచి మనుషులు" వర్ణ చిత్రం చూశాక, మంజుల మంచి నటి అనేడి అభిప్రాయం నాకు ఏర్పడింది. ఇంత వరకు డ్యూయెట్లు పాడే గ్లామర్ నాయికగానే ఆమెను గుర్తించేవాడ్ని. "మంచి మనుషులు" చూచిన తరువాత మంజుల గొప్పగా నటించగల సామర్థ్యం వున్న నటి అనిపించింది. ఈ చిత్రంలో మంజుల బాగా చేసింది అన్నానంటే, దర్శకుడు వి. బి. రాజేంద్రప్రసాద్ చేయించుకున్నా రన్న మాటేగా. శోభన్‌బాబు, జగ్గయ్య, రాజబాబు, ధూళిపాళ, ముక్కామల, చింటో ముఖ్య పాత్ర ధారులు.

"మంచి మనుషులు" చిత్రంలో ఎస్. వెంకటరత్నం ఫస్టా లేక మహదేవన్ ఫస్టా అన్నంతగా ఛాయాగ్రహణ, సంగీతాలు పోటీ పడ్డాయి. లక్షలు విలువ చేసే సుందర హర్మ్యాలను నిర్మించిన కృష్ణారావు కళా వైభవం గూర్చి ఏమని వర్ణించేది? ఇంతవరకు విజయాన్ని చవిచూచిన జగపతి సంస్థకు "మంచి మనుషులు" మరొక పతకాన్ని తెచ్చిపెడుతుంది.

విదేశంలో షూటింగు

జగపతి అధినేత అక్కినేనితో అమెరికాలో నిర్మించదలచిన "బంగారు బొమ్మలు" చిత్రం షూటింగు ఆగస్టులో ఆరంభం అవుతుందని అనేక సార్లు వ్రాశాను. ప్రభుత్వం దగ్గర్నుండి పర్మిషన్ రావడానికి కొంత టైమ్ పడుతుందట. అంచేత ఆ చిత్రం షూటింగు తరువాత ప్రారంభ మవుతుందని తెలిసింది.

మూడు భాషలలో మంజుల నాయిక

జెమినీ పిక్చర్స్ అధినేత ఎస్. ఎస్. బాలన్ ఒక సముజ్వల సాంఘిక చిత్రాన్ని మూడు భాషలలో రంగుల్లో నిర్మించడానికి నిశ్చయించారు. ఆయనే దర్శకత్వం చెయ్యనున్న ఆ మూడు భాషల చిత్రాలలో నాయికగా మంజుల నటిస్తుంది.

తెలుగులో శోభన్‌బాబు, హిందీలో జితేంద్ర, తమిళంలో ముత్తురామన్ మంజులకు జతగాళ్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం కన్నడంలో బహుళ ప్రజాదరణ పొంది యిప్పటికీ నెంబర్ వన్ చిత్రంగా ప్రశంసలను అందుకుంటూ వుంది. చిత్రం పేరు "భూతయ మగ అయ్యు". ఇందులో అయ్యు



శరద, మంజుభాషిణి, జ్యోతి

పాత్రను లోకేష్ పోషించాడు. ఆ పాత్రను అతడు అద్వితీయంగా చేశాడు గాబట్టి జెమినీవాళ్ళు అతడి చేతనే మిగతా మూడు భాషలలో అదే వేషాన్ని వేయిస్తున్నారు. అయ్యు భార్యగా జయంతి నటిస్తుంది.

కన్నడ చిత్రాన్ని అద్భుతంగా చిత్రీకరించిన సిద్ధ లింగయ్యకు ప్రజలు బ్రహ్మ రథం పట్టినట్టే, మూడు భాషల చిత్రాన్ని చేపట్టిన బాలన్‌కి భారత ప్రజల దీవెనలు లభించుగాక !

స్వార్థపరులకు సింహస్వప్నం

నీతి, నిజాయితీ వున్న మనిషి వున్నాడని తెలిస్తేచాలు, అవినీతిపరులు కొందరు అతన్నెలాగైనా రూపుమాపాలని ఎన్నో పథకాలు వేస్తారు. బలవంతాన లొంగదని తెలిస్తే, కాంతా, కనకాలను చూపి అతని లక్ష్యాన్ని మట్టుపెట్టాలని కుట్రలు పన్నుతారు. కొందరు స్వార్థంతో తమ ఆశయాలను మధ్యలోనే త్రుంచివేసి, డబ్బుకు బానిసైపోతారు. కానీ కొందరు మాత్రం మిన్నువిరిగి మీదపడ్డాసరే, ధర్మాన్ని, న్యాయాన్ని, సత్యాన్ని, నీతిని, నిజాయితీని కొనవూపిరి వున్నంతవరకు పరిత్యజించలేరు. అలాంటి కోవకు చెందిన వ్యక్తే ఇన్‌స్పెక్టర్ విజయ్. అనుక్షణం తన ప్రవర్తన శత్రువుల నుగ్గులను చేసి, ప్రాణం పోయేంత పరిస్థితి ఏర్పడుతున్నా, నిజాన్ని నిరూపించడానికి తెగువతో పోరాడి విజయాన్ని సాధిస్తాడు విజయ్.

విజయ్‌గా నటరత్న ఎన్. టి. రామారావు ఎంతో హుందాగా నటిస్తున్నారు. ఆయనకు జతగా లత నటిస్తున్నది. యస్. వి. రంగారావు ఒక అద్భుతమైన పాత్రను. సత్యనారాయణ షేర్‌ఖాన్ పాత్రను, రాజబాబు ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రం పేరు "నిప్పులాంటి మనిషి." ఈ చిత్రానికి వై. వి. రావు నిర్మాత.


ఎస్. డి. లాల్ దర్శకత్వాన్ని, యస్. యస్. లాల్ ఛాయను, సత్యం సంగీతాన్ని, గొల్లపూడి మాటలను, బాలు కూర్పును, చలం కళను నిర్వహిస్తున్న ఈ చిత్రాన్ని 1974 లో ప్రేక్షకుల ఆశీస్సులు అందుకునేలా రూపొందిస్తున్నారు ఆయా శాఖల నిర్వాహకులు.

ఆనాడు రాజు - పేద; ఈనాడు ?

ఆనాడు "రాజు — పేద" చిత్రం పెద్ద మార్పును తెచ్చింది. ప్రజలను విశేషంగా ఆకర్షించింది. రాజుగా ఎన్టీఆర్, పేదగా ఎన్టీఆర్ పోటీపడి నటించారు. ఆ చిత్రానికి బి. ఏ. సుబ్బారావు దర్శకుడు.

ఈనాడు రాజలక్ష్మి కంబైన్స్ వారి "రామ్ రహీమ్" పెద్ద మార్పును తెస్తుంది. రాముగా బాలకృష్ణ, రహీంగా హరికృష్ణ పోటీపడి నటించారు. ఈ చిత్రానికి బి. ఏ. ఎస్. దర్శకుడు. రుక్మాంగదరావు సమర్పించే చక్కటి సాంఘికం.

"రామ్ రహీమ్" చిత్రం గూర్చి దర్శకుడి అభిప్రాయాన్ని అడిగాను. "నేటి సినిమా ప్రేక్షకుల టేస్టుకు అనుగుణంగా, అన్నిరసాలు నిండిన రమణీయ చిత్రంగా రామ్ రహీమ్ రూపొం అందు



''ఆడంబరాలు—అనుబంధాలు''లో రోజారమణి, రావు గోపాలరావు

కుంది.'' అన్నారు సుబ్బారావు.

యువతరాన్నే గాక, అన్నితరాలవారి మనస్సును ఆకట్టుకునే కథ యిది అన్నారాయన. ఈ కథను ప్రసాద్ వ్రాయ, మాటలను సముద్రాల రచించారు. ఇందులో మహ్మద్‌రఫీ పాడిన రెండు ఉర్దూ పాటలు ప్రత్యేకత కాదా? రాజేశ్వరరావు సంగీత సారధి. ఈ చిత్రానికి కె. ఆర్. వి. ప్రసాదరావు నిర్మాత, రాంబాబు ఎగ్జిక్యూటివ్ నిర్మాత. టైటిల్‌లో యిమిడివున్న రెండు పాత్రలను నటరత్న చిరంజీవులు పోషింప, మిగతా ప్రధాన భూమికలను 'షావుకారు' జానకి, రోజారమణి, నిర్మల, అనురాధ, శ్రీవాణి, విజయలక్ష్మి కన్నారావు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, చంద్రమోహన్, రేలంగి, ధూళిపాళ, సి. హెచ్. కృష్ణమూర్తి, వై. వి. రాజు ధరించారు.

డ్యాన్సరు మంగళ గౌరీ వ్రతం

డ్యాన్సరుగా బ్రతుకుతున్న జయసుధ, గొప్పింటి అబ్బాయి చంద్రమోహన్‌కి అర్ధాంగి అయింది. తన భర్త పెట్రోలు బంకులో వుద్యోగం చెయ్యడానికి తనే కారణం అని వాపోయింది. పట్టుపరుపుపై పవళించవలసిన చంద్రమోహన్‌కటిక నేలపై పడుకోవడానికి సిద్ధపడ్డాడేగాని, తన తండ్రి ఆజ్ఞానుసారంగా ప్రేమించిన డ్యాన్సరును త్యజించలేకపోయాడు.

తన భార్య ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, కృష్ణ కొడుకును, కోడల్ని యింటికి తీసుకొచ్చాడు. ఇంటికి వచ్చిన మరుక్షణం నుండి అత్తమామలను తన సపర్యలతో ఆకర్షించింది. వాళ్ల మనసులో పన్నీరు చల్లింది.

ఆ రోజు మంగళ గౌరీ వ్రతం. జయసుధ ఫల పుష్ప తాంబూల కుంకుమలను తీసుకుని బయల్దేరింది. 'ఎక్కడికమ్మా, గుడికా?' అని అత్తయ్య జమున ప్రశ్నించింది.

సినిమా

''నాకు మీరే దేవతలు. ఈ ఇల్లే దేవాలయం. నన్ను దీవించండి'' అంటూ నమస్కరించింది.

''దీర్ఘ సుమంగళిగా దీవించండి, దేవతలారా, ఈ దివ్వెను నూరేళ్లు వెలిగించండి'' అంటూ అత్తమామల పాదాలకు ప్రణమిల్లింది. ''కట్'' అన్నారు దర్శకుడు హేమాంబరధరరావు. ఈ దృశ్యం కె. గోపాలకృష్ణ నిర్మించిన ''దీర్ఘ సుమంగళి'' లో కనిపిస్తుంది.

''దీర్ఘ సుమంగళి'' చిత్రాన్ని పసిపిల్లల దగ్గర్నుండి పండు వృద్ధుల వరకు చూడొచ్చు. కటిక రాతి గుండెలో కూడా కరుణ రసాన్ని రప్పించగల చక్కటి చిక్కటి కుటుంబ కథ. భార్యా భర్తల అనురాగం, పిల్లల పట్ల తల్లి దండ్రులు ఆచరించవలసిన విధానం, మాతాపితల పట్ల పిల్లలు ప్రవర్తించవలసిన పద్ధతి ఎలా వుండాలో యీ చిత్రం తెలుపుతుంది. ఈ చిత్రంలో కృష్ణ బాగా చేశారా లేక జమున బాగా చేసిందా అంటే యిద్దరూ పాత్రలో జీవించినట్టు నటించారు అనిపిస్తుంది.

అనాటి కథా నాయకుడు సాంఘిక ప్రయోజనాన్ని ఆశించింది. ఈనాటి దీర్ఘ సుమంగళి కుటుంబ సంక్షేమాన్ని ఆశిస్తున్నది.

విశ్వ భారతి ప్రొడక్షన్స్!

త్వరలో ఒక ప్రయోజనాత్మకము, సమస్యాత్మకము, వ్యాపారాత్మకము అయిన శృంగార కథను నిర్మించనున్నట్టు అందిన వార్త నిజమా అని ఆ చిత్ర దర్శకుడు దాసరిని అడిగాను. అవును అన్నారాయన.

విశ్వ భారతి రాధాకృష్ణమూర్తి అంటే పరిశ్రమలో అందరికీ ప్రేమ, వాత్సల్యం. ఆయనకు యీ చిత్రం డబ్బును ఆర్జించి పెట్టాలన్న మంచి మనుషుల కోరికను దేవుడు సఫలీకృతం చెయ్యుగాక!

ఆగష్టు 15 న ''తిరపతి'' ప్రయాణం

కొన్ని కొన్ని సమయాల్లో మనిషిలోని అమాయకత్వమే అతని జీవితంలో అవాంతరాలను, ఆవేదనలను తీసుకొస్తుంది. కొంతమంది ఎంత వయసు పెరిగినా, కల్లాకపటం తెలియని పసిపిల్లల మనస్తత్వంతో జీవిస్తుంటారు. వారిని అర్థం చేసుకున్నవారు వారికి అపకారం తలపెట్టరు. వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆట వస్తువులుగా వారిని ఆడించాలని ప్రయత్నిస్తారు కొందరు. అమాయకత్వాన్ని ముఖ్యాంశంగా తీసుకొని, ఒక అమాయకుని జీవితాన్ని ''తిరపతి'' అనే పేరుతో ప్రసాద్ ఇంటర్‌నేషల్ వారు చిత్రంగా నిర్మిస్తున్నారు.

టైటిల్ పాత్రను అస్తమానం నవ్వించే మన రాజబాబు పోషించడం ఆ పాత్ర కొక అందాన్ని, అంతస్తును తెస్తుందనడంలో సందేహం లేదు. సత్యనారాయణ, అల్లు రామలింగయ్యలు చిత్రంలో

''రామ్ రహీమ్''లో బాలకృష్ణ, షావుకారు జానకి



నటిస్తూ పాడే పాటలను స్వయంగా పాడుకోవటం, చాలా కాలం తర్వాత నటి గిరిజ ఈ చిత్రంలో నటించడం మనకు క్రొత్తగా గోచరించే విషయాలు. సహాయ పాత్రలను మురళిమోహన్, రంగారావు, చిట్టిబాబు, గోకిన రామారావు, శేషగిరి రావు, ప్రేమ్‌కుమార్, జయసుధ, నిర్మల, ప్రమీల పోషించారు.

దర్శకత్వానికి దాసరి, సంగీతానికి చక్రవర్తి, ఛాయకు కె. యస్. మణి, ఎడిటింగ్‌కు అంకిరెడ్డి, కళకు కుదరవల్లి వున్నారు కాబట్టి సాంకేతిక విలువలు చిత్రంలో బాగా వుంటాయనడం సమంజసం.

14 ఏండ్లనాడు చూచిన ఒక చిత్రాన్ని, ఆరు ఏండ్ల తర్వాత చిత్రంగా నిర్మించాలనుకోవడం, ఆ పాత్రకు రాజబాబు ఒక్కరే సరిపోతా రనుకోవడమే "తిరపతి" చిత్ర నిర్మాణం జరగడానికి కారణం అన్నారు చిత్ర నిర్మాత వీరమాచనేని ప్రసాద్. మే లో ఆరంభమైన ఈ చిత్రం ఆగష్టు 15 న ఆంధ్ర ప్రేక్షకుల ముందుంటుంది.

డూండీ ప్రతిభ

త్రిమూర్తి ప్రొడక్షన్స్‌వారి 'ప్రొడక్షన్ నెం 2' చిత్రం తాలూకు రెండు షెడ్యూళ్ళు హైదరాబాద్ సారధీ స్టుడియోస్‌లో నిర్విరామంగా జరిగాయి. ద్విపాత్రాభినయం చేస్తున్న హీరో కృష్ణకు సంబంధించిన పాటను చిత్రీకరించారు దర్శకుడు డూండీ. హీరో కృష్ణ, వాణిశ్రీ, ఎస్. వరలక్ష్మిల పూర్తి సహకారమే సగం చిత్రాన్ని ఇంత తొందరలో పూర్తి చెయ్యటం జరిగిందన్నారు డూండీ. చిత్రంలోని రెండు పాటలను రికార్డు చేసారిప్పటికి. మిగతా రెండూ ఆగస్టులో రికార్డు చేయడం జరుగుతుంది.

మగవానిది పై చేయా లేక మగువది పై చేయా అని నిరంతరం సందేహపడే సందేహ ప్రాణులకు ఈ చిత్రం జవాబు నిస్తుంది. ప్రమీల, ప్రభాకరరెడ్డి, రాజబాబు, శరత్‌బాబు, ముక్కామల, మాడా, సీతారాం, టి. జి. కమలాదేవి ముఖ్య తారాగణమైన ఈ చిత్రానికి జి. సాంబశివరావు, పి. బాబ్జీ నిర్మాతలు. రచనని కె. రామలక్ష్మి, సంగీతాన్ని చక్రవర్తి, కళను సూరన్న, ఎడిటింగును ఎన్. ఎస్. ప్రకాశం, ఛాయను దేవరాజ్, కో డైరెక్షన్ను వై. ఈశ్వరరెడ్డి చేపట్టారు.

రషస్ చూచిన రసజ్ఞులు చిత్రం రసవత్తరంగా వున్నట్టు చెప్పి, డూండీ పనితనాన్ని ప్రశంసించారు. గాడ్ బ్లెస్ హిమ్ !

అంతా నిర్మలమయం

"గాంధీ పుట్టిన దేశం" లో కృష్ణంరాజు అమ్మగా నటించి, అందరి మెప్పును బడసింది ఒక నటి. "దేవుడు చేసిన మనుషులు" చిత్రంలో విజయనిర్మల తల్లిగా కన్పించి, అందరిచేత కన్నీరు కార్పించింది ఒక నటి. ఇంతకు ఆ నటి ఎవరనుకున్నారు ? పేరు నిర్మల. పేరుకు తగ్గట్టే పెదవులపై ఎప్పుడూ చిరునవ్వు నాట్యం చేస్తుంటుంది. ఎప్పుడో ఈ నటిని గుర్తించివుండాల్సింది పరిశ్రమవారు. "మనుషులు మారాలి" చిత్రంలో శోభన్‌కు తల్లిగా, శారదకు అత్తగా నటించి, ప్రేక్షకుల హృదయాల్లో తనకొక స్థానాన్ని ఆక్రమించుకుంది. ఏలాగైతేనేం యిప్పటికి నిర్మల నైపుణ్యాన్ని అర్థంచేసుకున్నారు నిర్మాతలు. వైవిధ్యమున్న పాత్రల నివ్వడం మొదలెట్టారు. ఇటీవల ఆమెను కల్సినపుడు తను నటించే చిత్రాల పట్టీని ఇలా చెప్పింది.

'హారతి', 'భారతి', 'మాంగల్యభాగ్యం', 'సత్యానికి సంకెళ్ళు', 'బాబు', 'ఎవరికివారే యమునాతీరే', 'బలిపీఠం', 'ధనవంతులు — గుణవంతులు', నవత చిత్రవారి చిత్రం, రవి కళా మందిర్ వారి చిత్రం, కౌముదీ పిక్చర్స్‌వారి చిత్రాలలో బరువైన పాత్రలను పోషిస్తుంది.

చిత్ర పరిశ్రమ- ఎంత విచిత్రమైనదో చూశారా! నేర్పు వుండికూడా సరి అయిన అవకాశం రాక, సరి అయిన గుర్తింపును పొందలేక ఎంతమంది మరుగున వున్నారో! అలాంటివారిని మంచి పాత్రల ద్వారా పరిచయంచేసి, మంచి నటీనటుల ముందుకు తెచ్చామన్న ఘనతను పొందడానికి నిర్మాతలు ప్రయత్నిస్తే బాగుంటుంది.

—శ్రీనివాస్

అన్నపూర్ణ

(22వ పేజీ తరువాయి)

అదృష్టాల కేం" అంటూ మురిసిపోయాడు.

సాయంత్రం కావొస్తుండగా రావు, బయటికి వెళ్ళాడు. మధ్యాహ్నం అంతా నిద్రపోయిన భాను, పెరట్లో మొహం కడుక్కోవడానికి వచ్చింది. రాధ వంటింట్లో కాఫీ పెడుతోంది. హఠాత్తుగా ఉలిక్కిపడ్డది భాను. సత్య ఎందుకో గట్టిగా అరిచింది. ఆ తరువాత, కర్కశమైన విశ్వనాథం గొంతులో నుండి వినరాని మాటలతో పాటు, సత్యను బలంగా కొట్టిన శబ్దం వినిపించింది. నిశ్చేష్టగా నిలబడ్డ భాను తేరుకునేసరికి, విశ్వనాథం వెళ్ళిపోయాడు. సత్య గదిలో మంచంలో వాలి వెక్కి వెక్కి ఏడుస్తోంది.

భాను శరీరంలోని అణువణువు, ఉద్రేకంతో ఊగిపోతూ మనసంతా విశ్వనాథం పట్ల అసహ్యంతో నిండిపోయింది.

"అక్కయ్యా!" జాలిగా పిలిచిన భాను పిలుపుకు, సత్య ఉలిక్కి పడిపోతూ, ఎదురుగా వున్న భానుకు కళ్ళలో నిండిన నీళ్ళకు కారణం చెప్పడానికి, పొట్ట పట్టుకుంటూ, "నెప్పిగా వుంది భాను! మరేం కంగారు పడకు" అంది.

"నెప్పిగా వుందా అక్కయ్యా! బాధగా, మంటగా లేదూ ? అవమానంగా లేదూ ? చంపుకున్న ఆత్మాభిమానం జ్ఞాపకానికి వచ్చి ఆవేదనగా లేదూ ? ఓడిపోయిన నిన్ను చూస్తుంటె నీకు... జాలిగా లేదూ ?" అంది.

బిత్తరపోతూ, భాను వంక చూసింది. భాను విశాలమైన కళ్ళనిండా నీళ్ళు. ఆ కళ్ళలోని నీళ్ళు, జాలిగా తనకోసం జాలువారిపోతుంటె, ఒక్క ఉదుటున లేచి భానును గుండెకు హత్తుకుంటూ, బావురుమంది సత్య.

"భానూ ! నాకు చచ్చిపోవాలనుంది చెల్లీ!" అంటూ ఏడుస్తున్న సత్య మాటలకు, ఆవేశంగా చూస్తూ, సత్య మొహాన్ని రెండు చేతుల్లోకి తీసుకొని —

"అలా అనకు అక్కయ్యా ! మరోసారి పిరికితనంతో, జీవితంనుండే పారిపోకు. ఒకనాటి నీ పిరికితనమే ఈనాడు నిన్నీ స్థితికి తీసుకువచ్చింది. మళ్ళీ ఆ పిరికితనం తోడుగా నువ్వీ ప్రపంచంలో నుండి పారిపోవడం ... నేను సహించలేను. నాన్నతో అంతా చెప్పెయ్ అక్కయ్యా ! ఈనాటి నీ స్థితికి నాన్న బాధ్యత వుంది. బాగుచేయడం ఆయన ధర్మం !" అంది.

"వద్దు భానూ ! ఇప్పుడు నాన్నకు చెప్పి లాభంలేదు. అంతా జరిగిపోయిన తరువాత నా జీవితాన్ని యిప్పుడు ఎవ్వరూ సరిదిద్దలేరు. నేను చచ్చిపోవాలి. లేదా యిలా జీవచ్ఛవంలా బ్రతికివుండాలి. అంతే — ఆయనకు ఎలా తెలిసిందో భానూ ! నేను రాఘవను ప్రేమించానన్న సంగతి. ఆనాటిమండి యిదే వరస. ఒకనాడు నేను ప్రేమించిన నిజంతో పాటు, ఇప్పుడు రాఘవ నాకేం కాడని, రాఘవను మరచి, మనసును సరిపెట్టుకొని జీవితంతో రాజీపడి పోయానన్న సత్యం నొక్కిచెప్పినా నమ్మని ఆయనకు ఎలా నచ్చచెప్పాలో తెలీదు." అంది.

అప్పుడుకాని, ఉదయం వచ్చి సాయంత్రం విశ్వనాథం వెళ్ళడానికి కారణం తెలీలేదు భానుకు. విశ్వనాథంలో సత్యపట్ల గల అనుమానం తలచుకుంటూ, బాధపడిపోయింది భాను.

"నాన్నకి విషయం తెలిస్తే రెండు కుటుంబాల మధ్య కలతలు; దానివల్ల నా సంసారం చితికిపోతుంది. ఆ తరువాత ఎన్ని విపరీత పరిస్థితులు మీ ఇద్దరి జీవితాలను బలితీసుకుంటాయి భానూ ! అయినా నా బ్రతుకు బాగుపడదు. ఆ యింటికి నేనెంత ముఖ్యమో, ఆ యింటితో నాకున్న బంధం నాకంత ముఖ్యం. నేను పుట్టింట్లో వుండిపోలేను. భర్తను వొదిలేసిన ఆడదానికి ఈ సంఘం ఎలాంటి విలువ యిస్తుందో నాకు తెలుసు. నాన్న ఆవేశంతో వారితో పోట్లాడినా, పరువు ప్రతిష్ట అంటూ నన్ను పంపిస్తాడు. అంత జరిగాకా నేను వెడితే నాకక్కడ ప్రత్యక్ష నరకం ఎదురవుతుంది. కాలిపోయిన నా బ్రతుక్కితోడు, మీ బ్రతుకులెందుకు కాల్చాలి భానూ! చచ్చిపోవాలని వున్నా, చావలేని పిరికిదాన్ని. నా దౌర్భాగ్యం నన్ను చావనీయదు. నా పిరికితనానికి శిక్షగా, నేను కుళ్లికుళ్లి చావాలేతప్ప... సులువుగా ఎలా చచ్చిపోతానూ ?" సత్య మాటలకు భాను, గుమ్మంలో నిలబడి విన్న రాధ నిశ్చేష్టగా నిలబడ్డారు.

20

రాధకు పెళ్లి సంబంధం చూసాడు రావు. ముహూర్తం కూడా నిర్ణయించాడు. రాధ మౌనంగా తలూపింది. రాధ మౌనం ఎవ్వరికి, చివరికి భానుకు కూడా అనుమానం కలిగించలేదు.

ఆ రోజు సురేష్ ఉత్తరం రాసాడు. ఆ ఉత్తరం చూసాకా రాధ వైఖరి పూర్తిగా మారిపోయింది.

ప్రేమించిన వాణ్ణి పెళ్లి చేసుకోలేక, పెళ్లి చేసుకున్న వాడిచేత ప్రేమించబడక, కనీసం, జాలి, సానుభూతి, ఆప్యాయత, ఆదరణ పొందలేక, అను

మానం ప్రతి క్షణం అవమానంపాలు చేస్తుంటె, అభిమానం చంపుకొని, జీవచ్ఛంలా బ్రతుకుతున్న సత్యజీవితం—ప్రేమించినవాడికిమాట ఇచ్చి, నిలుపుకోలేని తన నిస్సహాయానికి తండ్రి పెళ్లి చేసిన గోపాలంపై కసి, కోపం పెంచుకొని, సంఘం కోసం, తండ్రి కోసం, ఆ యింటి కోడలిగా మిగిలిపోయి, తానెవ్వరికీ ఏమీ కాకుండా, భర్తను ప్రేమించలేక, చివరికి తనకు తానే మిగలకుండా పోతుందనుకుంటున్న రుక్మిణి జీవితం కళ్ళ ముందు కదులుతూ, మనసులో మెదులుతూ వుంటె, దిగులు దిగులుగా, భయం, భయంగా దిండులో తల దాచుకుంది రాధ.

సురేష్‌తో గడిపిన మధుర క్షణాలు కళ్ళలో నీళ్ళు నింపుతుంటె, రాధ ఆ రాత్రి నిద్రపోలేకపోయింది. తెలతెలవారుతుండగా, రాధ ఓ నిర్ణయానికి వచ్చేసింది.

ఆ రోజంతా రాధ ప్రవర్తన భానుకు భయాన్ని కలిగించింది. ఎంతో అల్లరిగా కబుర్లు చెప్పి, అన్నం భానుచేత తిని, ఆ రాత్రి పడుకునేముందు, "భాను పెరట్లో పడుకుందాం! ఎంచక్కా నేను నీకు కథలు చెబుతాను" అంటూ, పెరట్లోకి లాక్కెళ్ళింది.

"అక్కయ్యా! నిన్ను చూస్తుంటె నా కేమిటో భయంగా వుంది. నీలోని ఈ మార్పు నన్ను అమితంగా బాధ పెడుతోంది. మామూలుగా వుండు అక్కయ్యా!" అంది భాను.

రాధ నవ్వేసింది. ఎంతో అందంగా. అద్భుతంగా నవ్వింది.

"భానూ! చుక్క లెంత అందంగా మెరుస్తున్నాయో చూడు. ఎంతో దూరాన వున్న ఎవరి కోసమో, వెతుక్కొంటూ చూస్తున్నట్టు... ఎలా మెరుస్తున్నాయో చూడూ! నేను కూడా ఓ చుక్కనైపోతే బావుండు." అంది. రాధ మాటలకు ఆయోమయంగా చూసింది భాను.

అర్ధరాత్రి దాటింది. కెవ్వున కేకవేసిన రాధ మెలికలు తిరిగిపోతూ, విపరీతంగా బాధపడిపోతూ, మంచంమీది నుండి క్రిందికి పడిపోయింది. పొట్టను గట్టిగా అదిమి పట్టుకుంది.

భాను కంగారుగా లేచి, రాధ తలను ఒళ్లోకి తీసుకుంది.

"భానూ! నేను చుక్కనైపోయి, ప్రతి రాత్రి నీకోసం వెదుక్కుంటూ వుంటాను. నిన్ను చూడాలని ప్రతిరోజూ..." రాధ మాటలు పూర్తి కాకముందే బావురుమంది భాను. రావు నిలువునా కంపించిపోయాడు.

డాక్టర్‌కోసం పరుగుతీస్తున్న తండ్రిని దగ్గరకు పిలిచి, "నాన్నా! దూరంగా వెళ్లిపోకు నాన్నా! నేను ... నీ కూతురినికదూ! నువ్వీ క్షణం నాకు దూరంగా..." రాధ మాట్లాడ్డం మానేసి వెర్రిగా చూస్తూ. అతి ప్రయాసగా భాను మొహాన్ని దగ్గరగా లాక్కొని ... సురేష్ ... సురేష్ ... అంటూ ఏమిటో చెప్పాలనుకుంది. లీలగా కదిలిన ఆమె పెదవుల కదలికను అర్ధంచేసుకున్న భానుకు ఆ క్షణంలో చాలా అర్ధం అయ్యింది.

"రాధక్కా!" అంటూ, గట్టిగా ఏడుస్తున్న భాను కన్నీళ్లను చూసి ... కళ్లతో వారిస్తూ, బరువుగా... కళ్ళు మూసుకుంది రాధ. అంతే వెర్రి కేకవేస్తూ భాను రాధ మీద పడిపోయింది.

భానుకు తెలివి వచ్చేసరికి, ప్రక్కనే తండ్రి కన్పించాడు.

"రాధక్క ఎందుకు చచ్చిపోయింది నాన్నా!" ఏడుస్తూ అడిగిన భాను ప్రశ్నకు రావు కూడా తొలిసారి, తనను తాను మరిచి ఏడ్చాడు.

"అక్కయ్యను చూడాలి నాన్నా!" అంది. మూడురోజుల తరువాత స్పృహలోకి వచ్చి అడిగిన భాను ప్రశ్నకు రావు జవాబివ్వలేదు.

"పెద్దక్కయ్య ఏది?" అంది తండ్రి తప్ప మరెవ్వరు కన్పించకపోవడంతో. రావు జవాబివ్వలేదు.

అతి బలహీనంగా వున్న సత్య, రాధ చావుకు తట్టుకోలేకపోయింది. సరిగ్గా అలాంటి సమయంలో ... సత్యకు పురుడు వచ్చేసింది. సత్యను కాపాడాలని చేసిన డాక్టరు ప్రయత్నం ఫలించి, పుట్టిన పసిపిల్ల మాత్రం చచ్చిపోయింది.

రాధ ఎందుకు చచ్చిపోయిందో కారణం ఊహించలేని రావు మాత్రం, సత్యకు పుట్టిన పాప చచ్చిపోవడానికి కారణం... ఆనాడు అన్నపూర్ణను తాను అలా అన్నందుకే అన్న భావన రావడంతో లోలోపలే కుళ్ళిపోయాడు.

భాను ఆరోగ్యం బాగా చెడిపోయింది. డాక్టర్ ఎంత చెప్పినా, రావు ఎంత బ్రతిమాలినా, ప్రతి రాత్రి పెరట్లో కూర్చొని, ఆకాశం వంక చూస్తూ, తండ్రి రాగానే "చూడు నాన్నా! ఆ మూల ఆ చుక్క ఎంత అందంగా మెరుస్తుందో ఆ చుక్క రాధక్క నాన్నా! తను చుక్కగా మారి ప్రతి రాత్రి నా కోసం వెదుక్కుంటానని రాధక్క చెబితే అబద్ధం అనుకున్నాను. కాని... చూడు నాన్నా... ఆ చుక్క అక్కయ్యలా ఎంత అందంగా వుందో... నా కోసమె ఎంత బాగా మెరుస్తూ నన్ను చూస్తోందో" ఉన్మాదినిలా మాట్లాడే భాను మాటలకు రావు గుండె నీరైపోయేది.

"అలా పిచ్చిదానిలా మాట్లాడకు భాను. రాధ వెళ్ళిపోయాకా చితికిన ఈ గుండెను మరింతగా క్షోభ పెట్టకు భాను... నువ్వు లేకుండా నేను వుండలేను భాను..." అంటూ కళ్ళనీళ్ళు నింపుకునే తండ్రి మీద భానుకు జాలి వేసేది.

21

కాలేజిలు తెరిచేసరికి భాను కాస్త లేచి తిరుగుతోంది. విశ్వనాథం సత్యను తీసికెళ్ళిపోయాడు. తను కూడా బయలుదేరింది భాను.

"ఈ సంవత్సరం చదవకపోతేనేం భానూ! నీ ఆరోగ్యం అంత బాగాలేదంటు" నచ్చ చెప్పాడు రావు. భాను విన్లేదు రాధ మరణం భానును అతి మూగగా, మౌనంగా మార్చేసింది. ప్రతి క్షణం ఆలోచిస్తూ, గడిపే భాను హాస్టల్‌లో ఒంటరిగా ఎలా గడుపుతుందో ఊహించి రావు ఎంతగానో వారించాడు. కాని... భాను, చెవిలో "సురేష్... సురేష్" అన్న రాధ చివరి మాటలు గింగుర్లెత్తిపోతుంటె, రాధ మరణానికి కారణం తెలుసుకోవాలన్న పట్టుదలతోపాటు, అన్నపూర్ణను చూడాలన్న కోరిక మనసును వొత్తిడి చేసాయి. ఫలితంగా భాను హాస్టల్‌కు వచ్చేసింది.

సురేష్‌ను కలుసుకోవాలని భాను వెళ్లేసరికి చాలా ఆలస్యం అయింది. అంతకు రెండురోజుల క్రితమే సురేష్ అమెరికా వెళ్లిపోయాడు. భానును చూస్తూనే సుజాత బిత్తరపోయి గుర్తుపట్టడానికి వీల్లేనంతగా మారిపోయిన భానును కౌగలించుకొని బావురుమని ఏడ్చింది. (ఇంకా వుంది)




"గౌరి"లో ఒక దృశ్యం

—బస్ కదిలింది.

—''జయరామ్, శర్మాజీ !'' అంటూ ఆప్యాయముగా వీడ్కోలు చెపుతూ బస్ వెంట నడువసాగాడు పండిట్ జీ.

—కనుమరుగయ్యే వరకు చెయ్యి ఊపుతూ ఉన్నాను. ఆ విధముగా పండిట్ జీతో నా అధ్యాయము ముగింపుకి వచ్చింది. వేగము అందుకుంది ఢిల్లీ బస్. నా ఆలోచన్లుమటుకు పండిట్ జీతోనే ఉండిపోయాయి.

—పండిట్ జీ అన్నది మేమందరము గౌరవముగా పిలిచే పేరు. అసలు పేరు కైలాష్ జీ. అతను మా ఇన్స్టిట్యూట్ లో పోస్ట్మాన్. నాకు జీవితములో తటస్థపడిన వ్యక్తులలో పండిట్ జీ ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానము కలిగే [illegible]గాడు. నేను ఎమ్. ఎస్సి.లో చేరిన మరు



తిరిగిపోని కథ

ఎన్.ఎల్.ఎన్.శర్మ

నాటి నుంచే 'శర్మాజీ'అంటూ ఆప్యాయముగా పిలిచేవాడు. నాకు పోస్ట్ ఉన్నా లేకపోయినా సరే, ప్రతి రోజు నా రూమ్ కి రాందే పండిట్ జీకి తోచేదికాదు నాకు పెన్స్ ఉన్నా సరే కనీసము పావుగంటైనా పండిట్జీకి కేటాయించాలి. ప్రతి మంగళవారము నాకు స్వీట్స్ పట్టుకొస్తూ ఉండేవాడు. ఇన్స్టిట్యూట్ లో అందరూ పండిట్ జీని గౌరవిస్తారు. అందరిచే గౌరవింపబడే వ్యక్తి నన్ను ప్రత్యేకముగ అభిమానించటము నాకు ఎంతో గర్వ కారణముగా ఉండేది. పండిట్ జీ నాకు స్నేహితుడు, మార్గదర్శి, వేదాంతి. నేను పండిట్ జీచే అంత ప్రభావితుడ్నవ్వటానికి కారణము అతనిలోని ముఖ్యలక్షణం—అది తనకు లభించిన దానితో తృప్తిపొందే గుణము. నేను అక్కడ ఉన్న రెండు సంవత్సరములలో పండిట్ జీ మొహము మీద చిరునవ్వు లేకుండా ఎప్పుడూ చూసేవాడిని కాను. అసలు పండిట్ జీకి జీవితములో చీకటి అనేది తెలియదేమో అన్న భ్రాంతి కలుగుతూ ఉండేది.

—పండిట్ జీ ప్రతి రోజూ ఉదయమే కనపడ్డప్పుడల్లా విష్ చేసేవాడు. నేను పండిట్ జీలో హాస్యము, గంభీరత్వము సమపాళ్ళలో చూసేవాడిని. అతని విష్ నిబట్టి నాకు ఉత్తరాలు ఉండేవి లేనివి తెలిసిపోయేది.

'జయరామ్ ! శర్మాజీ!' అంటే నాకు ఉత్తరాలు ఉండేట్లు 'రామ్ రామ్ !శర్మాజీ!' అన్నాడంటే నాకు లేనట్టే. అన్నట్టు మాయిద్దరిమధ్య ఇంకో కోడ్ కూడ ఉండేది. నేను ఎమ్. ఎస్సి. చదువు తున్నంత కాలము కథలు తెగ(వ్రాసి పంపిస్తూ ఉండేవాడిని. కాని అవి చక్కగా నన్ను వెతుక్కుంటూ తిరిగి వచ్చేవి. పండిట్ జీకి నా ప్రతాపము తెలుసు. కథ తిరిగి వచ్చినప్పుడల్లా దూరంనుంచే చెయ్యి ఊపి ''బేచారే! శర్మాజీ! ఔర్ ఏక్ బార్ ప్రైకరో'' అంటూ నాకు తగు

తిరిగిపోనికథ

మా(త్రము స్టాంపులు అంటించబడిన స్వంత చిరునామాగల కవరు నాచేతిలో పెట్టేవాడు.

'బేచారే! శర్మాజీ!'' అనేసరికే నాకు తెలిసిపోయేది, నాకథ ఒకటి తిరిగి వచ్చేసిందని. పండిట్‌జీలో ఒక సుగుణము ఉంది. నేను స్నేహితులమధ్య ఉంటేమటుకు నన్నెప్పుడు 'బేచారే! శర్మాజీ' అనేవాడు కాదు. తరువాత చల్లగా రూమ్ కొచ్చి ఇచ్చేవాడు కవరుని.

—''క్యా పండిట్‌జీ! క్యాహై ఇస్‌మే'' అనేవాడిని. అప్పటికి నేనేదో తిరిగొస్తున్న కథలని హుందాగా స్వీకరిస్తున్నట్టు.

''నీకు తెలియదు శర్మాజీ! వాళ్లందరు నిన్ను ఆటలు పట్టించటము, నీ మీద జోకు లెయ్యటము నాకు యిష్టము లేదు. దానివల్ల నువ్వు నిరుత్సాహపడతావు. చాలమంది ఆ మాత్రము కూడా వ్రాయలేరు కదా! నీ రోజు నీకు వచ్చితీరుతుంది. అంతవరకు నీ ప్రయత్నము ఆపకూడదు'' అనేవాడు.

— పండిట్‌జీకి నామీదకల నమ్మకానికి ఆశ్చర్యపోయే వాడిని. నిజంగా పండిట్‌జీ ప్రోద్బలము లేకపోతే నేను వి కమార్కుడిని 'జస్ట్ ఫర్‌గెట్' అనుకునే వాడని.

—కథ తిరిగొచ్చినప్పుడల్లా పోష్టంతా పూర్తిచేసుకుని నా రూముకి వచ్చేవాడు. నా కథనంతా హిందీలో అనువాదము చెప్పించుకునేవాడు. తరువాత పండిట్‌జీ కథ నెలా వ్రాస్తే బావుంటుందో చాల సలహాలిచ్చేవాడు. అప్పుడప్పుడు వాటిని చెరిగేసేవాడు. అప్పుడు మటుకు బోలెడు ఉక్రోషము వచ్చేసేది. సలహాలైతే బావుండేవి కాని, నాలో ఓ దుర్గుణము ఉంది. తిరిగొచ్చిన కథల మొహము చూసేవాడిని కాదు. పండిట్‌జీ కూడ అప్పుడప్పుడు జోకు లేస్తుండే వాడు. ''శర్మాజీ! అమ్మాయి పేరు పెట్టి పంపు'' అనో, ''ఎడిటర్ గారి అమ్మాయితో దోస్తీ చెయ్యి'' అనో అంటుండే వాడు. కాని నాకు తెలుసు; పండిట్‌జీ నన్ను మూడ్‌లోకి రప్పించటానికే అలా అంటాడని.

—ఓ రోజు ఇంకొక కథ తిరిగి వచ్చింది. పండిట్‌జీ నా రూమ్ కొచ్చి కుర్చీలో కూర్చున్నాడు

''ఔర్ క్యా బాత్ హై! శర్మాజీ''అన్నాడు.

''నా మొహం.'' తిరిగొచ్చిన కథ పేజీల్లోకి చూస్తు కూర్చున్నాను. ఆ కథ మీద చాల ఆశలు పెట్టుకున్నాను. స్నేహితులందరు ఉండగా నిరుద్యోగసమస్యమీద చర్చలేపి, సహజత్వము(?)కోసము చర్చలంతా మార్పుచెయ్యకుండా వాళ్లమాటలే వ్రాశాను మేలు ప్రతి వ్రాసేముందర మళ్లీ కథమీద చర్చను సాగించాను. అన్ని తగుజాగ్రత్తలు తీసుకున్నా పంపిన తొంభై రెండవ రోజున విజయవంతముగా ''హాయ్! శర్మాజీ!''అంటూ తిరిగివచ్చేసింది.

తిక్క రేగింది. ఎప్పుడూ నేనంత నిరుత్సాహపడలేదు. నా మొహములో భావాలు చూసి పండిట్ జీ(విరు) నవ్వుతున్నాడు 'టట్!' పండిట్జీకూడ నవ్వుతున్నాడే. నా తిక్కంతా ఎదురుగా ఉన్న పండిట్‌జీ మీదకు తిరిగింది.

''సరే పండిట్‌జీ! ఈ సారి నీ మీద కథ వ్రాయబోతున్నాను''అన్నాను కాచుకోఅన్నట్టు.

— బెదిరినట్టు మొహము పెట్టాడు పండిట్‌జీ! ''నా దారిని నన్నొదులు శర్మాజీ! అంతగా కావాలనుకుంటే మీ లెక్చరర్స్ మీద వ్రాయి.''

''ఆఁ...పొరపాటున పడిందంటే ఇక్కడ మా లెక్చరర్స్ నా తోక కత్తిరించేస్తారు. డిగ్రీ 'హరియోమ్' అయిపోతుంది. అసలే సెంట్ పెర్‌సెంట్ ఇంటర్నల్ ఎస్సెస్‌మెంట్. సిగరెట్లు కాలిస్తే ఏడిచేవాడు ఒకడు, మంచి చొక్కాలు వేసుకుని జుట్టు కాస్త ఎక్కువ పెంచుకుంటే బ్యార్‌మనే వాడొకడు, అమ్మాయిలతో నవ్వుతూ మాట్లాడితే ఏడిచే వాడు ఇంకొకడు, మార్కెట్‌లోకాని, సినిమా హాల్లో కాని కనపడితే మనము చదువుకి తిలోదకాలు ఇచ్చేసినట్టు గోలెత్తేవాడు మరొకడు... ఇంక వాళ్లమీద కథవ్రాసినట్లు తెలిస్తే-ఇంక చెప్పక్కర్లేదు.''

కాని నేను పండిట్‌జీని వదలదల్చుకోలేదు. కాగితాలు బాల్‌పెన్ తెచ్చుకుని టేబుల్ ముందరకి లాక్కున్నాను. నా హడావుడి చూసి పండిట్‌జీ నవ్వు ఆపుకోలేకపోయాడు.


''శర్మాజీ'! అపుడే వ్రాయటము మొదలు పెట్టావా''

''అబ్బే! రాత్రికి వ్రాస్తాను. ప్రస్తుతము నేను నిన్ను మినీ ఇంటర్వ్యూ చెయ్యబోతున్నాను. కొన్ని ప్రశ్న లడుగుతాను వాటికి జవాబులు తెలిసీచెప్పక పోయావో...ఛ...ఛ... మా ఫ్రెండ్ విక్రమార్కుడు గారు వచ్చేస్తున్నారు రంగములోనికి. వారినలా ప్రక్కన

[42 వ పేజీ చూడండి]


"బాబు పొడుగ్గా, వెడల్పయిన బుజాలతో,
గట్టి, తెల్లని పళ్ళతో పెరుగుతాడు."
"ఎందువల్లనంటే, నేను
కాల్షియం-శాండోజ్
తీసుకుంటున్నాను గనుక"
మీ పసిపాప పళ్లూ, ఎముకలూ మీరు గర్భిణీతో ఉన్నప్పుడే తయారవటం మొదలెడతాయి. అప్పుడే పాపకు కాల్షియం అత్యవసరం. దానిని మీరే యివ్వగలరు, తేలికైన కాల్షియం-శాండోజ్ పద్ధతిలో.
రోజుకు మూడు సార్లు 3-4 బిళ్ళల చొప్పున కమ్మని, రాస్ప్బెరీ రుచి కలిగి విటమిన్లు సి, డి మరియు బి12తో పుష్టివంతం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్ళలను చప్పరించండి. మీ పాప గట్టి పళ్లూ, ఘటిష్టమైన ఎముకలూ కలిగినదిగా తయారు అవుతుంది. మీకు కాల్షియం లోపంగాని, కాళ్ళు పట్టటంగాని, కండరాల నొప్పిగాని ఉండదు.
శాండోజ్‌ను విశ్వసించండి—వారు ప్రపంచంలో శుద్ధమైన కాల్షియం తయారీ చేయడంలో ముందంజ వేసారు.
గర్భస్థ శిశువు యొక్క కాల్షియం అవసరాలు గర్భిణీ సమయంలో, ముఖ్యంగా చివరి 3 నెలలలో హెచ్చుగా పెరుగుతాయి. అందువలన తల్లులు అవసరమైనంత కాల్షియం శాండోజ్‌ను మొదటి నెల నుంచీ తీసుకోవటం అవసరం.
28.6
16.64
10.44
4.66
1.6
0.045
1. 2. 3. 4. 5. 6. 7. 8. 9. నెలు
SANDOZ
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
dCP/CS/9dTel

డాక్టర్ సలహాలకు ప్రశ్నలు పంపే వారు వారి సందేహం లోగడ సంచికలలో తీరిపోయిందేమో ఒకసారి పాతసంచికలు తిరగవేసి చూసి, మరీ తమ ప్రశ్నలు పంపటం మంచిది. —సం.



(గత సంచిక తరువాయి)

అక్కడంతా గందరగోళంగా వుంది. విహార యాత్రికులంతా కంగారుగా అటూ యిటూ తిరుగుతున్నారు. లాంచీ డ్రైవరు, మిగిలిన పనివారు కూడా కంగారుపడుతున్నారు.

లక్ష్మీపతి వెళ్ళి విషయం కనుక్కున్నాడు. లాంచికి ఏదో రిపేరొచ్చింది. ఇంజను పని చేయటంలేదు. అది బాగుపడితేనే కాని లాంచీ కదలదు. ఎప్పటికి బాగవుతుందో తెలియదు.

ఈ వార్త తెలిసిన అమ్మాయిల గుండెలు గబగబా కొట్టుకున్నాయి. బయలుదేరేటప్పుడు రైట్‌బ్యాంక్‌లో అనుపు దగ్గర, "ఒక్క లాంచీ మాత్రమే నడుస్తోంది. రోజుకు ఒక్క ట్రిప్పే వేస్తున్నాం" అన్నారు అక్కడివాళ్ళు!

ఈ లాంచీ బాగుపడేవరకూ తామీ ద్వీపం మీదే గడపవలసి వస్తుంది! ఒక వేళ సాయంకాలానికి కూడా బాగుపడకపోతేనో!

భయంతో ఆలోచించటం మానేసారు అమ్మాయిలు. వాళ్ళ ముఖాలలో మారే రంగుల్నిబట్టి వాళ్ల భావాలను గ్రహించారు లక్ష్మీపతి, శ్యామసుందరం.

లక్ష్మీపతి చనువుగా మాయ వద్దకు వెళ్ళి "మీరేం భయపడకండి! సాయంకాలానికి తప్పకుండా హిల్‌కాలనీ చేరుకొంటాం! ఒక వేళ చేరుకోలేకపోయినా యీ ద్వీపం మీద మీకేం కష్టం కలగకుండా రాత్రి గడిచేలా చూస్తాం!" అన్నాడు.

ఆ మాటలకు ఆడపిల్లల్లో కాస్త ధైర్యం కలిగింది. కృతజ్ఞతా పూర్వకంగా లక్ష్మీపతి వైపు చూసారు వాళ్ళు.

"అది సరే! మరి యీ పూట భోజనాల సంగతేమిటి? ఈ లాంచీ రిపేరు ఎప్పటికి అవుతుందో తెలియదుకదా?" కల్పన మెల్లిగా అంది.

"అవును! నాకు యిప్పుడే ఆకలి వేస్తోంది!" కాంచన నవ్వుతూ అంది!

"సుమిత్రా మీకు కూడా ఆకలి వేస్తోంది కదూ?" శ్యామసుందరం నవ్వుతూ ప్రశ్నించాడు.

మందహాసంచేసి తలూపింది సుమిత్ర.

"చూశారా! ఇదంతా ఆటో సజెషన్ ప్రభావం! ఇంటికి భోజనం వేళకు చేరలేక పోతామేమోనని ఆలోచన కలగగానే అందరికీ ఆకలి ప్రారంభమైంది!" లక్ష్మీపతి నవ్వాడు.

"ప్రభావాలు, ప్రారంభాలు సరే!

అతకని అనుబంధాలు

సీరియల్

పి. యస్. శాస్త్రి

ఈపూట భోజనం 'సంగతి తేల్చవలసిందే!'' మాయ నిక్కచ్చిగా అంది.

ప్రొద్దుట లాంచీమీద చూసిన హిప్పీ సంపులోని వో వ్యక్తి శ్యామసుందరం దగ్గరకు వచ్చాడు.

''ఎక్స్క్యూజ్ మి! నాపేరు మురళీ! ఉస్మానియా యూనివర్శిటిలో యమ్మే ప్రీవియస్ చదువుతున్నా. వాళ్ళముగ్గురూ నామిత్రులు. వాళ్ళూ యమ్మే చదువుతున్నారు. మీకు యీ నాగార్జునకొండ బాగా పరిచయంలా వుంది. మధ్యాహ్న భోజన సమస్య నేమైనా తీర్చగలరా మీరు?''అని అడిగాడు అతన్ని.

''నాకు యిక్కడి శిధిలాలతో తప్ప మనుష్యుల్తో పరిచయంలేదు!'' శ్యామసుందరం నవ్వాడు.

మురళీ కూడా నవ్వాడు.

''అయినా అసలీ ద్వీపంమీద ఏం దొరుకుతాయో కనుక్కుందాం పదండి!'' అంటూ ముందుకు దారితీశాడు.

మురళీ మిత్రులు మోహన్, కుమార్, ప్రసాద్‌లు కూడా అతనితో బయలుదేరారు.

''లక్ష్మీపతీ నువ్వూ వస్తావా?'' శ్యామసుందరం మాయతో ఏదో మాట్లాడుతున్న లక్ష్మీపతిని ప్రశ్నించాడు.

''బర్నింగ్ ప్రాబ్లెమ్ ఆఫ్ ది డే' భోజన కార్యక్రమం అయినప్పుడు రాకుండా ఉండగలనా? లక్ష్మీపతి నవ్వుతూ వచ్చేశాడు. అతని వాలకం చూస్తూవుంటే ఎలాగో వొకలాగ ఆ ఆడపిల్లలకు భోజనం సమకూర్చాలన్న పట్టుదలతో వున్నట్లనిపిస్తోంది.

వీళ్లంతాకలిసి మ్యూజియం అధికారి ఆఫీసులోకి వెళ్లారు.

ఆయన అప్పుడే యింటినుండి తెచ్చిన కారేజీ భోజనం ముగించి చిన్న కునుకు తీస్తున్నాడు. వీళ్ల పిలుపులకు మెలకువవచ్చి కంగారుగా యివతలకు వచ్చాడు. లాంచీ పాడైపోయిన విషయం తెలిసికొని బాధపడ్డాడు.

''మా ఆర్కియలాజికల్ డిపార్ట్‌మెంటుకు వో లాంచీ వుంది.!కాని అదీ రిపేరులోనేవుంది. కనుక మా సిబ్బందికీ మీరొచ్చిన లాంచీయే ఆధారం! రాత్రికి యింటికి వెళ్లటానిక మీ లాంచీయేగతి నాకు! సరే యింటికి వెళ్లడం తరవాత ఆలోచిద్దాం! ఇప్పుడు భోజనాల సంగతి ఏమిటి?''

ఆ అధికారే తనని ప్రశ్నిస్తూవుంటే శ్యామసుందరానికి నవ్వొచ్చింది. నవ్వును బిగబట్టుకుని ''యీ కొండ మీద నివశించే మీసిబ్బంది ఎవరేనా సాయం చెయ్యగలరేమో కనుక్కుందాం పదండి!'' అన్నాడు.

కొండమీద వుంటున్న మిగిలిన వాళ్లని కూడా కలిసి మాట్లాడారు. ఉన్నవాళ్ళు కొద్దిమంది! పాతిక ముప్ఫై మందికి వొక్కసారిగా భోజనాలు పెట్టగల సమర్థులు కారు! ఎవరికీ ఏమి చెయ్యాలో తోచడంలేదు.

వాళ్లల్లో ఎవరో వొకతను ''యీ కొండ మీద వో కోఆపరేటివ్ స్టోర్స్ వుంది! మా కొండమీద సిబ్బందికి వారం పదిరోజుల కొకసారి ఆ కోఆపరేటివ్ స్టోర్స్‌కు సరుకులు తీసుకువచ్చి సప్లై చేస్తారు. నిన్ననే సరుకు తెచ్చినట్లున్నారు. బియ్యం, కందిపప్పు తెస్తే, అన్నం, సాంబారు చేసి టూరిస్టులకు పెట్టచ్చు!''అన్నాడు.

జరిగినకథ: 2 నవలా చిత్రీకరణ కొరకు స్నేహితుడు లక్ష్మీపతితో నాగార్జునసాగర్‌కు వచ్చిన శ్యామసుందరానికి తోటివిహారయాత్రీకులు సౌమిత్రి, మాయ, కల్పన, కాంచనలతో పరిచయమౌతుంది. శ్యామసుందరం అక్కడి శిధిలాలనూ, వాటి పూర్వ చరిత్రనూ మిగిలినవారికి వివరించి చెప్తూంటాడు. ఒకేరకపు స్వభావాలున్న మాయ, లక్ష్మీపతి; శ్యామసుందరం, సుమిత్రలు పరస్పరం ఆకర్షితులౌతారు.

అన్ని ఆశలూ వదులుకున్న వాళ్లకా మాటలతో ప్రాణం పోసినట్లయ్యింది! ''పదండి పదండి స్టోర్సుకుపోయి చూద్దాం!'' అంటూ అక్కడకు వెళ్లారు.

అదృష్టవశాత్తూ అక్కడ వీళ్లకు సరిపోయే సరుకులున్నాయి.

''పతీ! నువ్వు మొత్తం సరకులకు డబ్బిచ్చేసెయ్యి. ఈ కొండ మీద వుంటున్న వాళ్లదగ్గర బిందెలు, గిన్నెలు అడిగి పట్టుకొస్తాను. వో చెట్టు ప్రక్కన గాడి పొయ్యిలు తవ్విద్దాం. కమాన్ క్విక్!'' శ్యామసుందరం తొందర చేసాడు.

అందరికీ ఆ విషయం చెప్పి సాయం చేయడానికి వచ్చిన వాళ్లను కూడా తీసుకు వచ్చాడు లక్ష్మీపతి. ఆడపిల్లలు, ఇంకా కొంత మంది స్త్రీలూ ముందుకు వచ్చారు. మురళీ, కుమార్, మోహన్, ప్రసాద్‌లు కూడా ఉత్సాహంతో నడుంకట్టి సాయంచేసారు. ఒక పెళ్లికి జరుగుతున్నంత హడావుడిగా వుందక్కడ! వంటలు పూర్తయ్యాయి! కానీ ఆకులు లేవు భోజనం చేయటానికి! ఎలాగా? ఉన్న అరటిచెట్ల ఆకులు గాలికి చిరిగిపోయి వున్నాయి! కొండమీద అటూ యిటూ తిరుగుతున్న కాంచన వో అడవి చెట్టు ఆకుల్ని కోసి వెదురు పుల్లతో వాటిని చేర్చి కుట్టింది.

''ఈ ఆకు బావుందాండీ'' అంటూ లక్ష్మీపతి వద్ద కొచ్చిన ఆ అమ్మాయి చేతిలో ఆకును చూసి అక్కడున్న వాళ్లకి బ్రహ్మానందమైంది. గబగబా తలోకాసిని ఆకులుకోసి తెచ్చుకుని ఆ ఆకుల్ని చేర్చి కుట్టుకున్నారు.

మొదట చిన్నపిల్లలకి వడ్డించారు. వాటర్ బాటిల్స్‌తోనూ, క్యాంటీన్‌లోని గ్లాసుల్తోనూ మంచినీళ్లు సమకూర్చారు. పిల్లలయ్యాక పెద్దవాళ్లంతా భోజనానికి కూర్చున్నారు. అందరూ భోజనాలు చేసేసరికి మూడు గంటలైంది. లాంచీ రిపేరు కానేలేదు.

లాంచీ పనివారు తమ యిళ్ళ నుంచి తెచ్చుకున్న కారేజీ భోజనాలు చేసారు. లేని వాళ్ళు యీ యాత్రికులతోపాటే భోజనం చేసారు. వాళ్ళకీ, లాంచీ పాడైపోవడం బాధగానే వుంది. ఈ సంగతి తెలిసి పై అధికారులు అజాగ్రత్తగా ఉన్నారని కేకలేస్తారేమోనని భయం వాళ్ళకి! భోజనాలు అయిన వెంటనే మళ్ళీ లాంచీ వద్దకు వెళ్ళిపోయారు.

ఈ విహార యాత్రికులంతా, యింత కలిసి కట్టుగా కలిసి పనిచేసి భోజనాలు చేస్తూంటే



శ్యామసుందరానికి ఎంతో ముచ్చటేసింది. తను అనాథాశ్రమంలో పెరిగిన వాడు గనుక తనకిల్లాంటి సమిష్టిపనులు, సమిష్టి భోజనాలు అలవాటే! కాని వీళ్ళు! వీళ్ళకు తమ యిళ్ళలో జరిగిన పెళ్ళిళ్ళలోకూడా యిలాంటి అనుభవం కలిగి వుండదు. ఆ ఆడపిల్లలో! సుకుమారంగా, దంతపు బొమ్మల్లా కనుపించే

అతకని అనుబంధాలు

వాళ్ళు ఎంత ఉత్సాహంగా పనిచేసారో! సుమిత్ర, మాయ, కల్పన, కాంచన వొకరి కొకరు తీసిపోకుండా పోటీపడి పనిచేసారు. ఆ యమ్మె విద్యార్థులూ, వాళ్ళ హిప్పీ వేషధారణ, జులపాల జుట్లు చూసి ముందు తను వాళ్ల సంస్కారాన్ని, అభిరుచుల్ని శంకించాడు. కాని వాళ్ళు అంతా సరదాగా పనిచేసారు. మురళీ చిత్రకారుడట. వాళ్ళంతా ఏదో వొక విషయం మీద చర్చ సాగిస్తూనే వుంటారు.

ఈ వంట వడ్డనల విషయంలో తమకు వండి వడ్డించిన వాళ్ళు ఏ మతంవాళ్ళో, ఏ జాతి వాళ్ళో ఎవరికీ అక్కరలేకపోయింది. క్షుద్బాధ తీరటం ప్రధానం! అంతా వొక ఆపదలో చిక్కుకున్నప్పుడు వారిలో పరస్పర సానుభూతి, సంఘీభావం పెరుగుతాయిలా వుంది. అప్పుడు అంతస్తులు, అహంకారాలు అంత స్పష్టంగా కనుపించక ఏ మూలో దాక్కుంటాయి! ఈ ఆపద గడచి, యీ ద్వీపం నుండి బయటకు వెడితే మళ్ళీ సాంఘిక అంతరాలు, జాతి మత కుల వివక్షతలు గుర్తొస్తాయి వీళ్ళకి!

ఈ యాత్రికులందరిలో నూ తనని ఆకర్షించినది వో ఖద్దరు సూటు వేసుకున్న వ్యక్తి, ఆయన భార్యా పిల్లలూను! ఆయన పేరు భూషణరావుట. ఆయన భార్య పేరు హైమవతి. పిల్లల పేర్లు మధు, సుధలు! ఆమెను చూస్తే తనకెందుకో గౌరవంతో బాటు జాలికూడా కలుగుతోంది. ఆవిడ కళ్లల్లో వొక విధమైన విషాదం వుంది. పిల్లలిద్దరూ చాలా చలాకీగా వున్నారు. తండ్రిని పట్టుకుని వదలకుండా తిరుగుతున్నారు. టీనేజ్‌లో వున్నవాళ్ళు తమతోటి వయసు యువతీ, యువకుల్తో కలవకుండా తల్లిదండ్రుల దగ్గరే ఉండడం వింతే! ఆవిడకు వాళ్లమీద ఆప్యాయత అంతరాంతరాల్లో వుందేమోకాని పైకి కనుపించటం లేదు. ఆవిడ నిర్లిప్త దృష్టికి కారణం ఏమిటో?

ఓ చెట్టు మొదట కూర్చున్న శ్యామసుందరం ఆలోచనలు పరిపరి విధాలుగా సాగుతున్నాయి.

భోజనాలు చేసిన వాళ్ళు ఎవరెంత యిస్తే అంత తీసుకుంటున్నాడు లక్ష్మీపతి. ఇవ్వని వాళ్ళను అడగటం లేదు. ఎంత ఉదారత వుందో లక్ష్మీపతిలో! అవసర మనుకున్నప్పుడు డబ్బుకు వెనకాడడు. తను ఎన్ని సార్లు బలవంతపెట్టినా తన నొక పైసా కూడా ఖర్చు పెట్టనీయడు. స్నేహానికి యింత విలువ నిచ్చే వ్యక్తులు జీవితంలో చాలా అరుదుగా తగులుతారు. ఎదుటి వాడినుండి ఏదోవొకటి ఆఖరికి మెప్పు అయినా ఆశించి సాధారణంగా స్నేహాలు చేస్తూ వుంటారు. అనాథాశ్రమంలో పెరిగి, వో కంపెనీలో చిన్న ఉద్యోగం చేసుకుంటున్న తను తన హృదయంలో వో వున్నత స్థానం తప్ప లక్ష్మీపుత్రుడైన లక్ష్మీపతికి ఏం యివ్వగలడు? "సాయంకాలానికి లాంచీ రిపేరు కాకపోతే సాయంత్రం కూడా వంటలు చెయ్యవలసి వుంటుంది కనుక ఆసామాను అక్కడే వుంచండి" అని పురమాయించిన లక్ష్మీపతి జేబురుమాలుతో చెమట వద్దుకుంటూ శ్యామసుందరం కూర్చున్న చోటకు రాబోయాడు.



అతిశయించినపుడు...
ఫ్యాషన్ తీరులు పరవళ్ళుత్రొక్కినపుడు...
మీ తలపులు రెక్కలు
'అర్విన్' బ్లెండ్స్ కావాలని అడగండి
'అర్విన్'—అరవింద్‌నుంచి ఉన్నతమైన పోలియస్టర్/కాటన్ బ్లెండ్. తేలికగా, జీవకళను చిందించే చీరెలు మరియు సమ్మోహితులను జేసే డ్రెస్ మెటీరియల్స్—ప్రియురాలి కోసం. ఆమె ప్రియునికై ప్రత్యేకంగా తయారు చేసిన షర్టింగులు మరియు సూటింగులు. రంగు మాయని ముచ్చటైన బట్టలు. మీ ఉల్లాసాన్ని ఉయ్యాలలూగిస్తాయి.
అరవింద్ మిల్స్
లాల్‌బాయ్ గ్రూప్ యొక్క బట్టలు
Interpub/AM/24/74 tel
అందాలు విరబూసిన క్షణాలలో అందాలు విరజిమ్మే బట్టలు అరవింద్ బట్టలు

తమకు ఎదురు వచ్చిన ఓ చిన్న కుర్రాడి చేతికి ఓ అర్ధరూపాయి బిళ్ళనిచ్చి "ఒరేయ్! మేం ఈ కొండమీద ఎక్కడ తిరుగుతున్నా లాంచీ బాగుపడితే మాకువచ్చి చెప్పు. అలా చెబితే ఇంకో అర్ధరూపాయినిస్తా! తెలిసిందా" అన్నాడు.

"తప్పకుండా సార్!" అంటూ గెంతు కుంటూ వెళ్ళాడు వాడు.

"సుందరం! మనంమళ్ళీ వెళ్ళిమ్యూజియం చూద్దామా? నీప్రక్కన వున్నందున అక్కడి శిల్పాలంటే నాకూ మోజు పెరుగుతోంది సుమా!" అని నవ్వాడు శ్యామసుందరం.

"శిల్పాలు ఆకర్షిస్తే ఫరవాలేదు! ప్రాణంలేని బొమ్మలవి! అందమైన శిల్పాల వంటి ఆడపిల్లలాకర్షిస్తే కష్టంసుమా!" శ్యామసుందరం చిలిపిగా నవ్వాడు.

"అక్కడికి నువ్వు ఋష్యశృంగుడి తమ్ముడి వైనట్టు మాట్లాడతావేం? సుమిత్రా మైత్రికోసం నువ్వెంత ఆత్రుత పడుతున్నావో నే కనిపెట్ట లేదనుకున్నావా?" లక్ష్మీపతి హుషారుగా నవ్వాడు.

ఇద్దరూ నవ్వుకుంటూ మ్యూజియంలో మళ్ళీ ప్రవేశించారు.


మ్యూజియంలోనే కొంత దూరం నడిచాక ఓ గది వస్తుంది. కృష్ణానది లోయలో త్రవ్వి తీసిన స్థలాలను శిథిలాలను కొన్నింటిని నాగార్జున కొండమీద పునర్నిర్మించలేదు. అందులో కొన్ని ముఖ్యమైన వాటిని ఆ గదిలో ప్లాస్టర్ మోడల్సుగా నిర్మించి

అతకని అనుబంధాలు

వుంచారు. ఎంత అందంగా వున్నాయో ఆ మోడల్సు. నిజంగా ఆ స్థలాన్ని చూస్తున్నట్టే అనిపిస్తుంది.

శ్యామసుందరం తన వద్ద నున్న పుస్తకాలలోని మాప్‌లు, అక్కడున్న మోడల్స్ సహాయంతో కృష్ణానదీ లోయ ప్రాంతాన్ని ఇక్ష్వాకుల కాలంలో ఎలావుండేదో వూహల్లో పునర్నిర్మించు కుంటున్నాడు.

ఒకవైపు రాజులు వైదిక మతాన్ని ఆదరించి యజ్ఞ యాగాదులు చేస్తూ, సర్వదేవ స్వామి, అష్టభుజస్వామి, కార్తికేయులకు దేవాలయాలు నిర్మిస్తూంటే, మహారాణులు, రాజభాగినులు బౌద్ధమతాన్ని ఆదరించి విహార, చైత్య, స్థూపాలు, నిర్మించిన ఆ కాలం ఎంత చిత్రమైనది! నిర్మాణ కాలాన్ని స్పష్టంగా నిర్ణయించ గలిగిన మహాచైత్యం నిర్మింపచేసినది ఏహువల చాంతమూలుని సోదరి చాంతిసిరి (శాంతి శ్రీ). ఎంత విశాల హృదయమానాటి రాజులది? శాతవాహన మహాంధ్ర సామ్రాజ్యం తన ప్రాభవం కోల్పోయి, ప్రతిష్ఠాన పురం నుండి తన రాజధానిని ధన్నకడ (ధాన్యకటకం — నేటి అమరావతి)కు మార్చుకుని అక్కడ కూడా అంతరించాక వారి సామంతులైన ఇక్ష్వాకులు విజయపురిని తమ రాజధానిగా చేసుకుని దాదాపు నూటముప్ఫైయేళ్లు స్వతంత్రంగా పరిపాలించారు. వాశిష్టీపుత్ర ఏహువల చాంతమూలుని కాలంలో యిక్ష్వాక రాజ్యం మహా వైభవంగా వెలిగింది.



ఈ ఇక్ష్వాక రాజులకు జాతి పట్టింపులు ఉన్నట్టు లేదు. వాశిష్టీపుత్ర ఏహువల చాంత మూలుని పత్ని మహారాణీవమ్మ భట్టాదేవి శకరాజు ఉజ్జయినీ మహాక్షత్రపుని కుమార్తె! మాఠరీపుత్ర వీరపురుష దత్తుడు ఉజ్జయినీ శకరాజు కుమార్తె రుద్రధర భట్టారికా దేవిని వివాహమాడటమే కాక తన కుమార్తెను కర్ణాటక ప్రాంతంలోని వనవాస రాజకుమారునికిచ్చి వివాహం చేసాడు.

దాదాపు రెండు వేలేండ్ల క్రిందటి ప్రజలకున్న విశాలదృష్టి యీనాడు సంకుచితమైపోయి వివాహాలకు ఎన్ని ప్రతిబంధకాలో! ఒకే జాతిలో, ఒకే కులంలో, ఎన్నో శాఖలు. ఆ శాఖలలో మళ్లీ ఉపశాఖలు!

ఒక్క రాజుల వైవాహిక సంబంధాలను బట్టి ఆనాటి జాతి మొత్తం అలా వున్నారని చెప్పటం కష్టమేకాని సాధారణంగా పూర్వ కాలపు ప్రజలు 'యధారాజా తధాప్రజా' అన్న సూత్రాన్ని పాటించేవారు.

ఇక్ష్వాక రాజులు అగ్నిష్టోమ, అశ్వమేధాది యజ్ఞాలు నిర్వహించిన వైదిక నిష్టాపరతంతులు. అటువంటి రాజుల్ని ప్రజలు అనుసరించి ఉండటంలో ఆశ్చర్యంలేదు. పైగా ఆనాడు బహుళ ప్రచారంలోఉన్న బౌద్ధం బోధించినది "జాతి మత కుల వివక్షత లేని సర్వమానవ సమానత్వం!" బౌద్ధ బోధనల ప్రభావం అనాటి సంఘంపై చాలా బలంగా పడివుంటుంది. ఆ సర్వమానవ సమాన భావన నశించటమే భారతీయుల దౌర్భాగ్యం! ఈ సుదీర్ఘ కాల చక్ర పరిభ్రమణంలో మళ్లీ అటువంటి బంగారు కాలం రాకపోతుందా?— శ్యామసుందరం ఆలోచనలు ప్రవాహంగా సాగిపోతున్నాయి.

"నాయనా శ్యామసుందరం కవీ! మ్యూజియం బయట ఏ చెట్టు క్రిందో కూర్చున్నప్పుడు తీరిగ్గా ఆలోచించుకోవచ్చు. నాకు కాళ్లు పీక్కుపోతున్నాయి. నేను బయటకు పోతున్నా!" లక్ష్మీపతి తెచ్చి పెట్టుకున్న విసుగుతో బయటకు నడిచాడు. శ్యామసుందరంకూడా అతన్ని అనుసరించాడు.

బయటకు వచ్చేస్తూంటే మ్యూజియంలోని ఓక దృశ్యం వాళ్లకి ఆశ్చర్యాన్నీ నవ్వునూ కలిగించింది. మ్యూజియంలో వున్న ఒకేఒక పెద్ద బుద్ధప్రతిమవద్ద నిలబడి ఓ సర్దార్జీ

తరచుగా ఇంట్లో 'డాక్టరు'గా పని చెయ్యాల్సి వస్తుందా?

బలీయమైన మరియు విశ్వసనీయమైన అనాసిన్ మీ మందుల పెట్టెలో ఉంచుకోవటం చాలా మంచిది.

ఆ రోజు ప్రతిదీ సక్రమంగా జరుగని రోజులలో ఒకటి. మీరు ఆలస్యంగా లేచారు, ఇంట్లో వంట సామాన్లు అయిపోయాయి. మీ అబ్బాయికి జలుబు చేసింది. ఫ్లూ వస్తున్నట్లు అనిపిస్తుంది.

అతన్ని వేడి పానీయంతో అనాసిన్ ఇచ్చి పడుకో పెట్టండి. సత్వరంగా పని చేసే అనాసిన్ జలుబులు మరియు ఫ్లూల వలన కలుగు నొప్పులను, బాధలను నివారిస్తుంది. డాక్టరు ఇచ్చే విశ్వసనీయమైన మందు లాగా అది ఒక మందుల సమ్మేళనం.




మీ అమ్మాయి ఒంట్లో బాగుండక, బాగా నొప్పి మరియు నడుం నొప్పితో స్కూలు నుంచి త్వరగా తిరిగి వచ్చింది.

ఆమెకు వేడి నీళ్ల కాపు పెట్టి అనాసిన్ ఇచ్చి హాయి కల్పించండి. ఆమె త్వరలోనే సంతోషంగా, కులాసాగా ఉండగలదు. అనాసిన్ కొన్ని రోజులలో కలుగు వ్యథను తగ్గిస్తుంది. ఎందువలనంటే అది బాధను తగ్గించుటయే గాక బాధ వలన కలుగు మానసిక చికాకును సత్వరంగా తొలగిస్తుంది.




మీ భర్త తనపై అధికారితో పేచీ పడి, వ్యాకులత వలన విపరీతమైన తలనొప్పితో బాధ పడుతున్నారు.

ఆయనకు చల్లగా సేద తీర్చే పానీయం అనాసిన్ ఇచ్చి కులాసా చేకూర్చండి. ఎందువల్లనంటే అనాసిన్‌లో ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు బాగా ఉన్నాయి



మీరు పార్టీకి ఎన్నో ఏర్పాట్లు చేయవలసియున్నాయి కాని వ్యవధి చాలా తక్కువ ఉంది. మీరు అలసిపోయారు. తలనొప్పితో బాధ పడుతున్నారు. ఏ క్షణంలోనైనా అతిథులు రాగలరు.


మీ సాయంత్రపు కార్యక్రమం తలనొప్పి వలన పాడు కావచ్చును. సత్వర నివారణ పొందండి. అనాసిన్ తీసుకోండి. మీరు మళ్లీ సంతోషంతో ఉండగలరు. గుర్తుంచుకోండి, మీ కుటుంబపు డాక్టరును పిలువనవసరం లేని స్వల్ప సందర్భాలలో, బలీయమైన మరియు సత్వరమైన అనాసిన్ వాడండి. అదే మీ ఉత్తమ మిత్రము.



బలీయమైన మరియు విశ్వసనీయమైన

అనాసిన్

భారతదేశపు
ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి



Regd User of TM Geoffrey Manners & Co Ltd

A-58

ధర్మపథం: ఇన్ని మతాలెందుకు? బులుసు వేంకటరమణయ్య

మనుష్యు లందరూ ఒక్క విధమైన రూపంతో ఉన్నా మతాలు మాత్రం చాలా ఉన్నవి. మన దేశంలోనే ప్రాచీనకాలంనుంచీ శైవ, వైష్ణవాది సంప్రదాయాలు, అద్వైతాది మతాలు ఎన్నో ఉన్నవి. స్థూలంగా చూస్తే ఇన్ని మతాలు అనవసరమనీ, మతభేదాలవల్ల పరస్పర ద్వేషం పెరుగుతుందనీ తోచవచ్చును.

కాని, మత బాహుళ్యానికీ, పరస్పర ద్వేషానికీ సంబంధం లేదు. వేర్వేరు మతాలవారు పరస్పరం స్నేహంతో ఉండవచ్చు. ఒక్క మతానికి చెందినవారు ఒకరితో ఒకరు కలహించవచ్చు, ద్వేషంతో. మైత్రీ ద్వేషాలు వ్యక్తులకు సంబంధించినవే!


ఒక పెద్ద చెరువు ఉంటే, దానికి నాలుగు వైపులా చాలా రేవు లుంటాయి. స్నానాలకూ, నీళ్లకూ వచ్చినవారు వేర్వేరు రేవులలో దిగి, తమ స్నానాదులు ముగించుకొని, ప్రశాంతంగా ఇళ్లకు పోతారు.

అ విధంగా కాక, దానికి ఒకే ఒక్క రేవు మాత్రం ఉన్నదని అనుకుందాం. అందరూ అక్కడికే రావాలి. జనసమ్మర్దం ఎక్కువవుతుంది. త్రోపులాటలు, పోట్లాటలు ప్రారంభమౌతాయి. స్నానాదులకుగాని, నీరు తీసుకొనివెళ్లడానికి కాని తగిన సౌకర్యం వుండదు. జనసమ్మర్దంవల్ల నీరు కలగిపోతుంది.

మతాల పద్ధతిన్నీ అటువంటిదే!

బ్రహ్మపదార్థమే పెద్ద తటాకం వంటిది. వివిధములైన మతాలు దాని రేవుల వంటివి. ప్రజలు వేర్వేరు రేవులలో దిగి, తమ కృత్యాలు నెరవేర్చుకొని ప్రశాంతంగా గమ్యస్థానాలు చేరుకున్నట్లు మతాలపేరిట వేర్వేరు మార్గములద్వారా ఆ బ్రహ్మపదార్థాన్ని పొందడం సులభం!

అన్ని మతాలకూ లక్ష్యం ఒక్కటే అయినప్పుడు మతబాహుళ్యం సమర్థించదగినదే! ద్వేషాలకు మానవుల మనోదౌర్బల్యానే కారణం. మతం ఎంతమాత్రమూ ద్వేషాన్ని ప్రోత్సహించదు.



అతకని అనుబంధాలు

గారి భార్యామణి ఫోటో తీయించుకుంటోంది. నిరాడంబరంగా గంభీరమైన అభయ ముద్రతో నిలబడిన బుద్ధుని ప్రక్కన వోళ్లంలా కనబడే నైలక్సు చీరను బొడ్డు క్రిందకు ధరించి స్లీవ్ లెస్ జాకెట్‌తో, చక్రాలంత పెద్ద కళ్లజోడు పెట్టుకుని, నిలబడి చిరునవ్వు చిందిస్తోంది.

ఆ బుద్ధ ప్రతిమ దరిదాపుల్లో మనం నిలబడటానికి అర్హత వుందా అనికూడా ఆలోచించుకోరీ అహంభావులు! దేనికీయవలసిన గౌరవాన్ని దానికిచ్చే సంస్కారం యీ భరతీయుల కబ్బినప్పుడే యీ దేశానికి మోక్షం అని నిట్టూర్చాడు శ్యామసుందరం.

బయటకువచ్చిన శ్యామసుందరం, లక్ష్మీపతి వో పెద్ద అడివిచెట్టుక్రింద కూలబడ్డారు.

పచ్చగడ్డిని చేతో కదుపుతూ లక్ష్మీపతి "సుందరం ఎన్నాళ్ళుగానో నిన్నొకటి అడగాలనుకుంటున్నాను. అడగనా?" అన్నాడు.

బద్ధకంగా నేలపై వ్రాలిన శ్యామసుందరం లక్ష్మీపతి వైపుకు తిరిగి "అడుగు! అభ్యంతరం ఏముంది?" అన్నాడు

సుందరం ఎన్నో కష్టాలు అడుగుదామను కుంటూ నీ వ్యక్తిగత విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకోవటమవుతుందన్న ఉద్దేశంతో ఊరుకొన్నాను. నీ కథ ఏమిటి? నీ పుస్తకాలలో నిన్నుగురించిన పరిచయంలో 'అనాధాశ్రమంలో పెరిగి పైకొచ్చారు' అని వ్రాసి వుంది తప్ప వివరాలు లేవుకదా! నీ చిన్నతనం వివరాలు, నీ తల్లిదండ్రులు ఏమీ తెలియవా నీకు? అసలు అనాధాశ్రమంలోకి ఎలా వచ్చావ్?" కుతూహలం కంటే ఆర్ద్రత ధ్వనిస్తోంది లక్ష్మీపతి గొంతులో.

చుట్టూ పున్న నేలని ఎండ యింకా వేడిగా కాలుస్తూనే వుంది. అక్కడో పిట్టా, ఇక్కడోపిట్ట ఎగురుతున్నాయి. భోజనాలు ముగించిన యాత్రికులు కొందరు నిద్రల్లో మునిగారు. మరికొందరు ఆతృతగా లాంచీ ఎప్పుడు బాగవుతుందా అని ఎదురు చూస్తూ కూర్చున్నారు.

ఎండమీదపడుతూంటే ప్రక్కకు దొర్లి, పచ్చగడ్డిని త్రుంచి నోట్లో పెట్టుకు కొరుకుతూ ఏదో ఆలోచిస్తున్నాడు శ్యామసుందరం. అతని కళ్లు గత కాలంలోకి చొచ్చుకు పోతున్నట్టున్నాయి.

లక్ష్మీపతి యిబ్బందిగా అటూ ఇటూ కదిలాడు. శ్యామ సుందరాన్ని తనిటువంటి వ్యక్తిగత విషయాలు ప్రశ్నించకుండా ఉండవలసిందేమో! ఈ ప్రశ్న అతనిలో అణగిన ఏ అగ్నిపర్వతాలను ప్రజ్వలింప చేస్తుందో, అనుకున్నాడు.

"పతీ! నిజం చెప్పాలంటే నా తల్లిదండ్రుల్ని గురించి నాకేమీ తెలియదు! నేను అక్రమ సంతానాన్నో, సక్రమ సంతానాన్నో కూడా తెలీదు నాకు వూహ వచ్చినప్పుడు తెలిసిన విషయాల్లో మొట్టమొదటిది నేను అనాధను అని మాత్రమే! ఎక్కడో దొరికితే మా అనాధాశ్రమ నిర్వాహకులు కరుణానంద స్వామి నన్ను జాగ్రత్తగా పెంచారు! ఆయన ఎందుకనో నామీద ప్రత్యేక వాత్సల్యం కురిపించేవారు. ఆయన ఆశీర్వాద బలం వల్లనే బియ్యే స్కాలర్ షిప్పుతో పూర్తి చేసి, వో కంపెనీలో పుద్యోగం సంపాదించుకోగలిగాను.

(ఇంకా వుంది)

16-8-1974 శుక్రవారం మొదలు
22-8-1974 గురువారం వరకు

వారఫలం

మహేష్

మేషం :— స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం :— వృత్తిలో పోటీవారిపోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. ఆర్థిక వ్యవహారాల్లో మోసగాటాలు తగవు. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మిథునం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగించగలదు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనుకూలమైన వార్తలనువింటారు.

కర్కాటకం:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభించగలదు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం :— కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారంమధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులనుకల్సుకుంటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

కన్య :— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల :— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు.

వృశ్చికం :— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు — శ్రమపడినా, ఫలితం దక్కదు. వ్యాపారంలో చికాకులు ఏర్పడతాయి. వారం మధ్యలో అనుకూల వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలుబాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం :— భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులకు గురికాగలరు. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కుంభం :— వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. మీ కార్యక్రమాలకు మార్పులువస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. మీప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం :— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతిలభిస్తుంది.

తిరిగిపోని కథ

(32వ పేజీ తరువాయి)

ఉందా మందాము కాని ఇంక మొదలు పెడుతున్నాను పండిట్ జీ!''

— అంతవరకు వేళాకోళ మాడుతున్న పండిట్ జీ నాకు ఎటన్షన్ ఇచ్చాడు.

—''శర్మాజీ! నువ్వు నామీద కథ వ్రాసిన నాకు సంతోషమే. అందులో నేను నీకథకు వస్తువుగా ఉండటము నాకభ్యంతరము లేని విషయము ఈ దెబ్బతోనైనా నీకథ పడితే అదే చాలు''

—పండిట్ జీ గంభీరత్వము చూసి మూడ్ లోకి వచ్చాను. సిగరెట్ వెలిగించి మొదలు పెట్టాను ఇంటర్వ్యూ.

''నీ కెంతమంది పిల్లలు''

''ముగ్గురు. ఇద్దరు అబ్బాయిలు. ఒక అమ్మాయి.''

''నువ్వెంత వరకు చదువుకున్నావు''

''స్కూలు ఫైనల్ దాకా''

— అబ్బే లాభంలేదు. నా ఇంటర్వ్యూ నాకే నచ్చలేదు. మొదలు పెట్టిన విధానము మరీ పాతచింతకాయ పచ్చడిలా ఉంది. అసలు మా స్నేహిత బృందము అంటూనే ఉంటారు. నా కథలకి ప్రారంభము, ముగింపు బావుండవని. (అలా అని మధ్య భాగము బావుంటుంధని వాళ్ల ఉద్దేశ్యము కాదుట) అయినా నా కథలికి నేనేంటే వల్లమాలిన అభిమానము. నన్ను విడిచి ఉండలేక బెంగతో పరిగెత్తుకుని వచ్చేస్తాయి. పాపము ప్రారంభము. ముగింపుల్ని ఎందుకుఅనటం. సరే ఇంటర్వ్యూ ఫక్కీ మారుద్దాము.

''సరే పండిట్ జీ! నువ్వు పోస్టుమాన్‌గా ఎందుకు చేరాలనుకున్నావు. మా కొచ్చే ప్రొఫెసర్ నీకు హైస్కూలులో క్లాస్‌మేట్‌నని చెప్పేవాడు, ఏమైన ఆర్థిక పరిస్థితుల వల్ల పోస్టుమాన్‌గా చేరావా ?''

—''అదేంలేదు శర్మాజీ! మా నాన్నగారికి నన్ను కాలేజికి పంపే సత్తాకూడ ఉంది. కాని నాకు పోస్టుమాన్ ఉద్యోగం అంటే చాల యిష్టము. నేను చిన్నపిల్లవాడిగా ఉండేటప్పుడే నాకీ ఉద్యోగము చెయ్యాలనిపించేది. మాది పల్లెటూరు. రాజస్థాన్ పల్లెల గూర్చి నీకు చెప్పనక్కరలేదు. ఆరోజుల్లో సైకిలు కూడ గొప్ప వాహనమే. మావూరి పోస్టుమాన్ ఒంటెమీద వచ్చేవాడు. అతను ఒంటె దిగగానే మొత్తము ఊరు అతనిని చుట్టేవారు. అతను అందరికీ గొప్పవాడిగా కనపడేవాడు. నాకు అప్పటినుంచి పోస్టుమాన్ అంటే హీరోవర్షిప్ ప్రారంభమయింది. పెద్దవుతే పోస్టుమాన్ ఉద్యోగమే చెయ్యాలనుకునేవాడిని. అందుకనే స్కూలు చదువు పూర్తి అవ్వగానే పోస్టుమాన్‌గా చేరిపోయాను.''

''హేట్సాఫ్ పండిట్ జీ! నువ్వు చిన్నతనమునుంచి మనస్ఫూర్తిగా కోరుకున్న ఉద్యోగములోనే చేరావు. సరే ...నీ కిప్పుడెంత వయస్సుంది. ఇంత సర్వీస్ ఉండి కూడా ఇంకా

తిరిగిపోని కథ

పోస్ట్‌మాన్ గానే ఉండిపోయావే! ప్రమోషన్స్ రాలేదా!' 'చెప్పాను కదా శర్మాజీ! నా కిప్పటికి ఇంకా మోజు వదల్లేదు. ప్రమోషన్స్ వచ్చాయి. కాని నేను తిరస్కరించాను. నాకీ పోస్ట్‌మాన్ ఉద్యోగమే నచ్చింది. చూడు ... మీ ఇన్‌స్టిట్యూట్‌లో పని చేస్తున్నాను కదా. ఇంత స్టూడెంట్ కమ్యూనిటీ ప్రొద్దున్నే నా రాక కోసము ఎదురు చూడటము, అందులోను నీలాంటి కథలు వ్రాసేవాళ్లు తెగ ఎదురు చూస్తారనుకో. ఇవన్నీ నాకు ఒక ఉన్నతస్థానము యిచ్చినట్టు భావిస్తాను. పైగా ఇంకాడొమెస్టిక్‌గా పోవాలంటే నాకు ఇక్కడ సొంత యిల్లు ఉంది. పాడి వుంది. "ఊరు తెలిసిన ఊరు. ఎందుకు శర్మాజీ! నాకు ప్రమోషన్లు. అవి వస్తే యీ ఊరు వదలి పోవాలి. మీతో నాకు ఉన్న అనుబంధము తెంచుకోవటము నాకు యిష్టములేదు".

"రాజకీయాలికి వద్దాము. దేశములోఉన్న రాజకీయపార్టీలపట్ల నీఅభిప్రాయముఏమిటి?"

"శర్మాజీ! నేను గవర్నమెంట్ ఉద్యోగిని. ఈ విషయములో నన్ను ఏమి అడక్కు. నేను కమిట్ అవ్వటము యిష్టములేదు. కాని భారతదేశము కొరకు, భారత ప్రజల సౌఖ్యము కొరకు చిత్తశుద్ధితో పాటుపడే ఏ పార్టీ అయినా నాకు పరవాలేదు. కాని ఇంకొక దేశ సార్వభౌమాధికారానికి, మన దేశాన్ని ఉపగ్రహ రాజ్యముగా తయారుచేసే పార్టీ మటుకు అధికారములోకి రాకూడదు. రానీయ కూడదు."

"సరే పండిట్‌జీ! ఈ విషయములో నిన్ను యిబ్బంది పెట్టను. సరే యిప్పుడు తిరిగొచ్చిన నా కథా వస్తువే తీసుకో. రేపు మా డిగ్రీలు పూర్తిచేసుకొని బయట ప్రపంచముతో తలపడతాము. కాని మాకు ఉద్యోగావకాశాలు లేవు. ఉద్యోగము సంపాదించటానికి 'కత్ యా పైసా' చూపాలి. ప్రస్తుతము దేశములో విద్యార్థుల అశాంతికి ఇది ముఖ్య కారణము కదా. మాకు భవిష్యత్తు అంధకారముగా ఉంది. ఈ ఉద్యోగ సమస్యను మూడేళ్లు వాయిదా వెయ్యటానికి రిసెర్చికి వెళ్లితే, ఒక వేళ ఆసక్తితో చేరినా అది చికాకుగా తయారవ్వటము. కెమికల్స్ సప్లై సమముగా ఉండదు. సరియైన ఎక్విప్‌మెంట్ ఉండదు. అక్కడ నుంచి గైడ్సు బాసిజము చూపించటము...ధ...నరకము పండిట్‌జీ. ఈ లంచ గొండుల్నే తీసుకో, రాజకీయ నాయకుల్నే తీసుకో, స్వలాభ పరులే కాని, ప్రాంతీయ వాదులే కాని, కల్తీదారులే కాని... వీళ్లందరు మాకు సమాధి కట్టడానికి, రాళ్లు మోస్తున్నారు పండిట్‌జీ."

—"ఆ కట్టబడుతున్న సమాధుల ను పునాదుల దగ్గర్నుంచి ధ్వంసం చేయగల శక్తి మీలోనే ఉంది. ఇందులో నిరుత్సాహపడ చేయగలిగిందేమీలేదు. పిల్లిని గదిలో పెట్టి కొడితే అది తప్పక తిరుగబడుతుంది. మీరు తిరుగబడే రోజు వస్తుంది. ప్రత్యేకించి మీ యువతరము. మీ విద్యార్థులు, మీ కున్న శక్తి ఎవరికి ఉంది. కల్తీ దారుల్నేమిటి, పార్టీలు మార్చి ప్రభుత్వాలు పడగొడుతూ శీలము లేని ఈ రాజకీయ నాయకుల్నేమిటి... కొంత మందిని పట్టుకొని బహిరంగముగా బడితపూజ జరిపితే మిగతా వాళ్ళు వారే దారిలోకి వస్తారు"

"పండిట్‌జీ! నీలోమరి ఇంత తీవ్ర భావాలున్నాయని తెలియదుసుమీ! అంటే నువ్వు సాయుధ విప్లవము రావాలని ఆశిస్తున్నావా?"

"ఇదిగో శర్మాజీ! మళ్ళీ గందరగోళము తీసుకు వస్తున్నావు. నేను వీధి పోరాటాలు వచ్చి రక్తపాతము జరుగాలని భావించటము లేదు. కాని విద్యార్థులు తలచుకున్ననాడు, వారు స్వయముగా కలుగజేసుకుని మరమ్మత్తులు చేసిననాడు పరిస్థితులింత అధ్వాన్నముగా ఉండవు సరే ఇవాల్టికి చాలిద్దాము" అంటూ లేచాడు పండిట్‌జీ! పండిట్‌జీని సాగనంపేను. కాని ఇంటర్వ్యూతో పండిట్ జీ అంటే గౌరవము మరికాస్త పెరిగింది. ఈవాళ అతన్ని క్రొత్తకోణములో చూశాను. ఓవిధముగా పండిట్‌జీ సాధు స్వభావము కలవాడు. అలాంటివాడే దగ్గరదగ్గర దండోపాయము ఒక్కటే మార్గమని అభిప్రాయ పడుతున్నాడు.

తరువాత చాలకాలమువరకు ఇంటర్వ్యూని పునరుద్ధరించ లేక పోయాను.

రెండవ తపాలో పండిట్‌జీని అడిగాను.

"నన్ను ఎక్కువగా ఆశ్చర్యపరిచేది, నీమొహంలో ఎన్నడూ చెరగని చిరునవ్వు పండిట్‌జీ!"

"శర్మాజీ! మనము జీవితములో సుఖపడటము; కష్టపడట మనేది మన చేతిలోనే ఉంది. మనకి దొరికిన దానితో తృప్తిపడగల శక్తివుంటే అంతకు మించిన వరము యింకొకటిలేదు. కాని ఉన్నదానితో సంతృప్తి పడక, అందని వాటికి అర్రులు చాచటము

కు తరగని నిరాశను నిస్సంతృప్తిని యిస్తుందే తప్పితే, నీకు లాభించేది ఉండదు.

సరే నిన్నొక ప్రశ్న అడుగుతాను శర్మాజీ! సూటిగా జవాబు చెప్పు. నువ్వు ఎమ్. ఎస్‌సి పూర్తిచేస్తావు. తరువాత వెంటనే ఉద్యోగమే చెయ్యాలని నిర్ణయించుకొన్నావనుకో. నీకు పెద్ద క్వాలిఫికేషన్ ఉండొచ్చు. కాని నీకు చాల చిన్న ఉద్యోగము దొరుకుతుంది. నీకు నెలకు 250 రూపాయలు వచ్చే ఉద్యోగము. కాని నీ క్వాలిఫికేషన్‌కి 800 రూపాయలు ఉద్యోగము కూడ రావొచ్చు. ఆ 'చిన్న ఉద్యోగములో తృప్తి పడగలవా!''

—ఒక నిముషము బిత్తరపోయి ఆలోచనలో పడ్డాను. కాసేపుచూసి మొదలు పెట్టాడు పండిట్‌జీ.

''క్యా శర్మాజీ! చాల పెద్ద ఆలోచనలో పడ్డావు. నువ్వుదానికి అంగీకరించలేవు దానికి నీలో ఉన్న అహం. నువ్వు ఆ ఉద్యోగము అంగీకరించాల్సివస్తే ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధ పడతావు. కాని నేననేది అది కూడదనే. నీకాత్మ విశ్వాసము. సంతృప్తి ఉన్నప్పుడు నీకా చిన్న ఉద్యోగమే ఏ పెద్ద ఉద్యోగము యివ్వలేని సుఖాన్నిస్తుంది. కాని అవిలేనప్పుడు ఆ పెద్ద ఉద్యోగము నీ కేదో సుఖాన్ని ఒరగ పెడుతుందని నేననుకోను. ఇంకాపై ఉద్యోగము కావాలనుకుంటావు. అప్పుడు నీకున్న పెద్ద ఉద్యోగమే చిన్నదిగా కనపడుతుంది. దాని గురించి బాధనీకు జీవితములో లోటు కన్పింపజేస్తుంది. అలా అని గొర్రెతోకలా ఎదుగు బొదుగు లేకుండా అక్కడేపడిఉండమని నాఅభిప్రాయము కాదు. జీవితములో పైకి రావటానికి ప్రయత్నించు. దానికి ప్రారంభము అతి తక్కువదైనా అసంతృప్తి రానీయకు. ఎంత త్వరితముగా నిచ్చెన ఎక్కగలవో అంత త్వరగా ఎక్కు. కాని ఎక్కడికక్కడ సంతృప్తిపడటము మరిచిపోకు. నేను నీకు ఏదైనా చెప్పదల్చుకుంటే ఇదే శర్మాజీ! ఆ సంతృప్తిని పొందిన నాడు నీ జీవితము ఆనందమయ మవుతుంది. నువ్వు మనస్ఫూర్తిగా నవ్వుతూ ఉండగలవు!''

—పండిట్‌జీ ఎప్పుడు మాట్లాడినా, అతను వెళ్ళిపోయాక కూడ చాల సేపటి వరకు నాలో ఆలోచనలు రేకెత్తిస్తూనే ఉంటాయి.

—నా ఎమ్. ఎస్‌సి పూర్తయింది. ఈరోజు వెళ్ళిపోతున్నానని నిన్న సాయంకాలము చెప్పాను పండిట్‌జీతో. బస్ స్టాండుకి వచ్చాడు. పక్కా రాజస్థానీ వేషము పండిట్‌జీని నేనెప్పుడూ యూనీఫారమ్‌లోనే చూసే వాడిని.

''కైసాహు హై...శర్మాజీ'' అంటూ పలకరించాడు.

—''బహుత్ అచ్ఛాహై పండిట్‌జీ'' అన్నాను.

—బస్ కదిలే టైమయింది. పండిట్‌జీ బస్ ఎక్కేముందర అన్నాడు.

''శర్మాజీ! నీ కథలు ఇంక తిరిగి రాకుండా ఉండాలంటే ఓ సొల్యూషన్''

—ఏమిటన్నట్టు పండిట్‌జీ మొహంలోకి చూశాను. అతని చిరునవ్వులో హాస్యధోరణి తొంగి చూస్తోంది.

''నువ్వు సొంత అడ్రస్ కల కవర్లని కథతో పాటు జతపరచటము మానేయి''

నవ్వొచ్చింది నాకు.

''ఏముంది చిత్తుబుట్టలో పడేస్తారు''

''పడేయనీ! నీకా సంగతి తెలియదు కదా'' దానికి ఇంకా ప్రచురింపబడే యోగ్యత ఉందనుకుంటూ ఉంటావు. ఈలోపల ఇంకా వ్రాస్తూనే వుంటావు. కథలు నీ దగ్గరకు తిరిగొచ్చి నిన్ను నిరుత్సాహ పరచవు.''

''క్యా పండిట్‌జీ'' అంటూ వీడ్కోలు చెప్పటానికి వచ్చిన మిగతా స్నేహితు లందరి దగ్గర శలవు తీసుకుని బస్ ఎక్కాను.

—బస్ నెమ్మదిగా కదిలింది.

''నీ షాదీకి నాకు కార్డు పంపు శర్మాజీ! అచ్ఛా... జయరామ్ శర్మాజీ!''

పండిట్‌జీ కళ్ళలో నీళ్ళు. నేనెప్పుడూ చూడని కన్నీళ్ళు. కాని వాటిని తుడుపుతూ చిరునవ్వు వెలిసింది పండిట్‌జీ మొహంమీద.

''అవును జయరామ్ పండిట్‌జీ'' నీకు నాకు మధ్యవున్న అనుబంధం ఎప్పుడూ 'రామ్‌రామ్' అవ్వదు.




ఆదరము మరియు అభిమానము చూపే కళకళలాడే ముఖములు.

మీరు ఎన్నో చోట్లకు విమాన ప్రయాణము చేస్తారు. కాని విమాన ప్రయాణములో ఎన్నో హంగులు ఉండాలి. దర్జాగా సౌఖ్యముగా మరియు కళకళలాడే ముఖములు గల వారితో ప్రయాణము ఎంత బాగుంటుంది!

మీరు ఎదురుచూసే ఆ ఆదర అభిమానములు చూపె కళకళలాడే ముఖము మీకు ఎయిర్-ఇండియాలో కనపడుతుంది మీ భాషను మాట్లాడే, మీకు అలవాటైన ఆహారము పెట్టే ఒవలె మీ సంస్కృతిని ప్రతిబింబించే ముఖము. మిమ్మల్ని పూర్తిగా అర్థము చేసుకొనే ముఖము. అదే మా ఎయిర్ హోస్టెస్ ముఖము.

ఆమెను గురించి యిలా అని వివరించి చెప్పలేము. అవును, మీకు అర్థము అవదు కాని మీరు అనుభవిస్తారు; మీరు ముఖాముఖి పొగడలేరు కాని మీ మనస్సులో కృతజ్ఞత తెలుపుతారు; ఉదాహరణకు, ఆమె మీకు నచ్చిన భోజనము పెట్టినపుడు, లేక మీ అవసరమును గ్రహించి యింకో తలగడా యిచ్చినపుడు, లేక మీ మనస్సును కనిపెట్టి యింకో కప్పు టీ యిచ్చినపుడు, సువాసనవేసే తువ్వాలును యిచ్చినపుడు, లేక పిల్లలను ఆడించినపుడు, యింతెందుకు, మీ సిగరెట్టును వెలిగించినపుడు మీలో కలిగే అనుభవము! మా ఎయిర్ హోస్టెస్ మిమ్మల్ని ఏ యితర ఎయిర్‌లైను చూడలేనంత ఆదరాభిమానములతో చూస్తుంది.

మీరు వచ్చేసారి విమాన ప్రయాణము చేస్తే, ఎయిర్ ఇండియాలో ప్రయాణము చేయండి—మీ దేశపు ఎయిర్‌లైను ఎయిర్-ఇండియాకు భారతీయుల గొప్పదనము తెలియును భారతీయుల పద్ధతులు, వారు కోరే సౌకర్యముల తీరు తెన్నులు బాగా తెలియును. ముఖములు ఎల్లప్పుడూ చిరునవ్వులతో ఉండుటకు ఏమేమి చేయాలో ఎయిర్-ఇండియాకు తెలియును



AI-6129

Printed and Published by S NageswaraRao at the Andhra Patrika press MallikarjunaRao Street, Gandhinagar Vijayawada 3 Editor S Radhakrishna

ఆంధ్రసచిత్రవారపత్రిక

1974 దీపావళి కథల పోటీ - బ్యాలట్ !

నాలుగు కదలు మొత్తం రూ 5000 ల బహుమతులు!

ఎటా నిర్వహిస్తున్నట్లే యీ ఎడాది కూడా ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి సంచిక ప్రత్యేక ఆకర్షణగా కథల పోటీ నిర్వహిస్తున్నాము

ముగింపు తేదీ 20-9-1974

ఐతే యీసారి కథల" సంఖ్య తగ్గించి బహుమతుల మొత్తాన్ని పెంచాము పోటీకివచ్చిన కథలలో సంపాదకుని ఎన్నికలో అత్యుత్తమంగా తేలిన నాలుగు కథలకు ఒక్కొక్క కథక రు 750 చొప్పున పారితోషికం అందజేస్తాము ఇదిగాక యీ నాలుగు కథలను ప్రచురించి వాటిపై పాఠకుల అభిప్రాయాన్ని బ్యాలట్ పత్రరూపంలో తీసుకోదలిచాము

బ్యాలట్‌లో ప్రథమ స్థానాన్ని పొందిన కథకు అదనపు బహుమతి రు 650 యిస్తాము ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన కథలకు ఆ క్రమంలో రు 550 రు 450లను అదనపు బహుమతలుగా పంపుతాము చివరి కథకు రు 350లు అదనపు బహుమతిగా పంపుతాము అంటే దీపావళి కథలు నాలుగింటికి రు 1400లు రు 1300లు రు 1200లు రు 1100లు ఆ వరుసలో బహుమతులు అందుతాయన్నమాట

* నిబంధనలు *

- ★ సంపాదకుని ఎన్నికలో నెగ్గిన నాలుగు కథలను దీపావళి సంచిక ఆ తరువాతి సంచికలలో అప్పటి వీలును బట్టి ప్రచురిస్తాము ఈసారి విజేతల పేర్లు వివరాలుకూడా బ్యాలట్ ఫలితాలతో పాటే ప్రకటించాలని నిర్ణయించాము ముందుగా కథలతో పాటు ప్రకటించము కథ ఎన్నికలో పాఠకుల సౌలభ్యంకోసం యీ మార్పు చేస్తున్నాము
- ★ రచన తెనుగువారి సామాజిక జీవితానికి సంబంధించినది అయి వుండాలి తేటతెనుగు వ్యావహార భాషలో వ్రాయడం అవసరం
- ★ రచన 12 అరఠావు కు మించరాదు లోగడ అచ్చులయినా ప్రసారమైనా కథలను పంపరాదు అనువాదం అనుకరణ కారాదు ఈ మేరకు రచయిత హామీ పత్రం కథతోపాటే జతపరచి మరీ పంపితీరాలి రచనపై పేచీలు వస్తే బాధ్యత రచయితలదేనన్న మాట గుర్తుంచుకోవాలి
- ★ 1974 దీపావళి కథలపోటీ సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక గాంధీనగరం విజయవాడ-3 అన్న చిరునామా కవరుపై స్పష్టంగా వ్రాయాలి
- ★ పోటీలో నెగ్గిన కథల రచయితలు తమ ఫొటో జీవిత విశేషాలు మొదలైన వాటి ప్రచురణకు అంగీకరించాలి తమ ఫొటో వివరాలు పత్రికలో పడటం యిష్టంలేని రచయితలు పోటీకి కథలు పంపకపోవటం మంచిది
- ★ దీపావళి పోటీకి వచ్చిన రచనల త్రిప్పి పంపలేము కనుక స్టాంపులు స్వంత కవర్లు మొదలైనవి కథలతోపాటు పెట్టకూడదు.
- ★ పోటీకి వచ్చిన కొన్ని కథలను వాటి స్థాయిని బట్టి మా మాలు ప్రచురణకు స్వీకరించే అవకాశముంది ఆ విధంగా ఎన్నికయిన కథకులకు ఆ విషయం దీపావళి తరువాత నాలుగు వారాలలోగా తెలియ జేయటానికి ప్రయత్నిస్తాము.

—సం

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

